www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం 08 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 251 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH



## ఘనంగా మాజీ పీసీసీ అధ్యక్షుడు అనంతరములు వర్ధంతి

- కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య మంత్రి , ఉప ముఖ్యమంత్రి , ఇంచార్జ్ మున్షీ ఇతరులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7:** లోక్‌సభ మాజీ సభ్యులు, పీసీసీ మాజీ అధ్యక్షుడు సోదరుడు స్వర్గీయ మల్లు అనంతరాములు వర్ధంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తో కలిసి వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి దీపదాస్ మున్షి ,ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణ అంతా అధిష్టానం అభీష్టమే

### పార్టీ ఎప్పడు ఏది చేయాలో అధిష్టానం నిర్ణయిస్తుంది

### ఇక్కడ తన ప్రమేయం ఏదీ ఉండదన్న సిఎం రేవంత్



మాట్లాడుతున్నారని వివరించారాయన. పని చేసుకుంటూ పోవటమే నాకు తెలుసు అని..

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7( వెలుతురు):** రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు ఉండాలి.. కొత్త మంత్రులుగా ఎవరు ప్రమాణం చేస్తారు అనేది హైకమాండ్ డిసైడ్ చేస్తుందని.. ఇందులో నా జోక్యం ఏమీ లేదని స్పష్టం చేశారాయన. ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే విషయంలోనూ స్పందించారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని వెల్లడించారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నానని.. పార్టీలో జరిగే ప్రతి విషయం అధిష్టానానికి తెలుసు అన్నారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోరలేదని వివరణ ఇచ్చారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం ఏంటో తెలియని వాళ్లే.. ఏదేదో ప్రతి విషయానికి వివరణ ఇచ్చుకుంటూ వెళ్లను అంటూ స్పందించారాయన. తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాహుల్ ఇంటర్వ్యూ కోరలేదని కూడా అన్నారు. అయితే పిసిసి కూర్పు ఓ కొలిక్కి వచ్చినట్లేనని అన్నారు. 'మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానానిదే తుది నిర్ణయం. నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత

2 లో..

## మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారు

- 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో పర్యటన
- 12, 13 తేదీల్లో అమెరికాలో టూర్



2 లో..

## పిసిసి కార్యవర్గం కూర్పుపై కెసి వేణుగోపాల్ చర్చలు

- విడివిడిగా తెలంగాణ నేతలతో సుదీర్ఘంగా సమాలోచన
- చివరగా సిఎం రేవంత్ రెడ్డితో పలు అంశాలపై చర్చ



2 లో..

## కూర గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామీ ఆలయ బ్రహ్మోత్సవాలు, స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



**జైనథ్ వెలుతురు ఫిబ్రవరి 07:** జైనథ్ మండలం కూర గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామీ ఆలయ బ్రహ్మోత్సవాలు భాగంగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ శుక్రవారం ఆలయాన్ని సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ మేరకు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. గ్రామస్తులంతా ఐక్యంగా ఉంటూ ఆధ్యాత్మిక వేడుకలను ఘనంగా జరపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జైనథ్ మండల అధ్యక్షులు కరుణాకర్ నాయకులు రాందాస్ విజయ్ అశోక్ రెడ్డి రాకేష్ విశాల్ తదితరులున్నారు

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

- పక్కాగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- ఆప్ నేత కేజ్రీవాల్ ఆరోపణలపై రంగంలోకి ఎసిబి
- ఎసిబి రాకను అడ్డుకున్న ఆప్ నేతలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7( వెలుతురు):** దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ముందు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు భాజపా ఎరవేస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశించారు. దీంతో తక్షణమే రంగంలోకి దిగిన ఏసీబీ బృందం ఆప్ అధినేతకు లీగల్ నోటీసు పంపించింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని అందులో పేర్కొంది. ఎన్నికల ఫలితాలకు ముందు




2 లో..

# బొగ్గు ఉత్పత్తిలో భారత్ రెండో స్థానం

- బొగ్గు శాఖ పురోగతికి సంబంధించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు న్యూఢిల్లీ బ్యూరో, ఫిబ్రవరి 07:**

2047 వికసిత భారత లక్ష్యాల్లో బొగ్గు రంగం చాలా కీలకం.ప్రపంచ బొగ్గు ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో ఉందని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి తెలిపారు, బొగ్గు నిల్వల్లో ప్రపంచంలో 5వ స్థానంలో ఉంది. ప్రపంచంలో రెండో అతిపెద్ద బొగ్గు వినియోగదారుగా భారతదేశం ఉందన్నారు, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బొగ్గు గని గెవరా మన దేశంలో ఉంది. కోలిండియా బొగ్గు మంత్రిత్వ శాఖ కీలకమైన విభాగం. ఈ ఏడాది కోలిండియా స్వర్ణజయంత్యుత్సవాలు జరుపుకుంటోంది, కోలిండియా ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ.పవర్, స్టీల్, సిమెంట్, అల్యూమినియం, ఫెర్టిలైజర్, హెవీ ఇండస్ట్రీస్ రంగాల్లో బొగ్గు కీలకమైన




అంశం. భారతదేశంలో బొగ్గు ద్వారానే 74% విద్యుదుత్పత్తి జరుగుతోందని కిషన్ రెడ్డి చెప్పారు, రానున్న దశాబ్దాల్లోనూ బొగ్గు ఒక కీలకమైన ఇంధనంగా ప్రత్యేకతను సంతరించుకుంది.

2 లో..

## ఆర్టీసీ కార్మికుల సమ్మె నోటీస్‌పై 10న చర్చలు

- చర్చలకు కార్మిక సంఘాలను ఆహ్వానించిన ఆర్టీసీ

2 లో..

## డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు అవకాశాలు

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్,ఫిబ్రవరి7( వెలుతురు):** తెలంగాణలో డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు పలు సంస్థలు ముందు కొచ్చాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 500 ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సెంటిలియాన్, హెచ్‌పీ రోబోటిక్స్ సంస్థల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపన, పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని

2 లో..



## నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్




2 లో..

- దేశానికి వెన్నెముకలాంటి రైతుకే భరోసా కరువు
- పార్టీ ఫిరాయింపులపై సుప్రీం మెట్లెక్కాము
- తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్

## కీలక వడ్డీరేట్లపై ఆర్‌బిఐ సంచలన నిర్ణయం

- చాలాకాలం తరవాత రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు
- ద్రవ్య పరపతి విధాన కమిటీ కీలక నిర్ణయం
- వివరాలు వెల్లడించన ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా



8 లో..

## జగన్‌కు పిచ్చి మరింత ముదిరింది

- తీరుమారకుంటే ఉన్న 11 సీట్లు కూడా రావు
- ప్రజలు తరిమికొట్టే పరిస్థితి తెచ్చుకోవద్దు
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఘాటు హెచ్చరిక

2 లో..



## మిణుగురు 2025 క్యాలెండర్ ఆవిష్కరణ




**వెలుతురు హైదరాబాద్ ఫిబ్రవరి 07:** మిణుగురు తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ శుక్రవారం నాడు హైదరాబాద్ లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో గత నాలుగేళ్లుగా విజయవంతంగా నడుస్తున్న మిణుగురు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన వ్యక్తుల సూక్తులతో కూడిన ప్రత్యేక క్యాలెండర్ అందరినీ ఆకర్షిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మిణుగురు ఎడిటర్ ఇన్ చీఫ్ కలుకూరి రాజు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సాయిదత్త ఫర్నిచర్ అధినేత ఎన్ కుమార్, సిపిఎం రాష్ట్ర నేతలు ఎండీ అబ్బాస్, దశరథ్, అరుణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి..)

## మంత్రివర్గ విస్తరణ అంతా అధిష్ఠానం అభీష్టమే

పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు. రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవు అని అన్నారు.. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం. పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు. బీసీలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సీఎం వివరించారు.

## మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7( వెలుతురు):**

ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో; 12, 13 తేదీల్లో అమెరికాలో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. పారిస్‌లో జరిగే కృత్రిమ మేధ సదస్సులో పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన మోదీ ఫ్రాన్స్‌కు బయల్దేరి వెళ్తున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించ నున్నారని మిస్రీ తెలిపారు. అనంతరం 12వ తేదీ సాయంత్రానికి వాషింగ్టన్ డీసీకి చేరుకోనున్నారు మోదీ.. 13వ తేదీన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భేటీ అవుతారని సమాచారం. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భేటీ కాబోతున్న ప్రధాని మోదీ.. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## పిసిసి కార్యవర్గం కూర్పుపై కెసి వేణుగోపాల్ చర్చలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7( వెలుతురు):**

పీసీసీ కార్యవర్గం కూర్పుపై తెలంగాణ అగ్రనేతలతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సుదీర్ఘ చర్చలు జరిపారు. అందులోభాగంగా రాష్ట్రానికి చెందిన ముఖ్య నేతలతో కేసీ వేణుగోపాల్ విడివిడిగా చర్చలు జరిపారు. ఆ క్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డితో కేసీ వేణుగోపాల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. పీసీసీ కార్యవర్గాన్ని ఒకటి లేదా రెండో రోజుల్లో ప్రకటించే అవకాశమున్నట్లు సమాచారం. మరోవైపు పీసీసీలో నలుగురు కార్యనిర్వాహక అధ్యక్షులు ఉండ వచ్చన్న కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయి. వీరి నియామకాల్లో సామాజిక సమతుల్యం పాటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నలుగురిలో ఒకరు మాదిగ, ఒకరు ముస్లిం, ఒకరు లంబాడి, ఒకరు రెడ్డి వర్గాలకు కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం. అలాగే 15 నుంచి 20 మందిని పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించే అవకాశముంది. అదే విధంగా పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులపై కూడా నేతలు ఈ సందర్భంగా కసరత్తు చేస్తున్నారు. అయితే ఈ సమావేశంలో కేబినెట్‌లో మార్పులపై ఎలాంటి సమాలోచనలు జరుపలేదని తెలుస్తోంది. ప్రస్తుతానికి మంత్రి వర్గ విస్తరణ లేదని ఆ పార్టీ ముఖ్య నేతలు సైతం పేర్కొంటున్నారు. మరోవైపు మంత్రివర్గం కూర్పుపై తెలంగాణ నేతల అభిప్రాయాలను సైతం పార్టీ అధిష్ఠాన నేతలు సేకరిస్తున్నట్లు ఓ చర్చ అయితే జరుగుతోంది. సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు దీపాదాస్ మున్షిలతో ఆ పార్టీ అధిష్ఠానం ఒక్కొక్కరితో చర్చించి.. అభిప్రాయాలను సైతం సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం అభిప్రాయాన్ని మాత్రమే తీసుకుంటుంది.. కానీ ఇప్పుడే విస్తరణకు అవకాశం మాత్రం లేదంటూ నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. గురువారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు దీపాదాస్ మున్షీ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధిష్ఠానంతో వారు సమావేశమయ్యారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే నివేదికను సైతం ఆ పార్టీ అధిష్ఠానానికి అందజేసినట్లు సమాచారం. ఈ నివేదికను శాస్త్రీయంగా, సమగ్రం రూపొందించామని వివరించారు. అలాగే ఎస్సీ వర్గీకరణ అంశంపై సబ్ కమిటీ, జ్యూడిషియల్ కమిటీ ఆమోదించిన తర్వాతే.. కేబినెట్ లో ఆమోద ముద్ర వేసినట్లు పార్టీ అధిష్టానానికి వీరు సోదాహరణగా వివరించారు. ఇంకోవైపు ఎస్సీ వర్గీకరణ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలు నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. అందుకోసం లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన ఈ సభలు జరిగేలా ఆ పార్టీ నేతలు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారు.

## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

రోజే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఈ నెల 5న ఢిల్లీ ఎన్నికలు జరగగా 8న శనివారం ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఇందుకు ఇసి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 70 స్థానాలు ఉన్న అసెంబ్లీలో బిజెపి, ఆప్ మధ్య పోటాపోటీ జరిగింది. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ బిజెపికి అనుకూలంగా ఉన్నాయని వెల్లడించాయి ఈ క్రమంలో పార్టీ మారేందుకు 16 మంది ఆప్ అభ్యర్థులకు భాజపా లంచాలు ఇవ్వజూపిందంటూ కేజ్రీవాల్ ఎక్స్‌లో చేసిన పోస్టును ప్రస్తావిస్తూ.. ఆ ట్వీట్ చేసింది మీరేనా? అని నిర్ధరించాలని ఏసీబీ పేర్కొంది. ఆ ఆరోపణలకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని కోరింది. ఫోన్ కాల్ అందుకున్న ఆ 16మంది అభ్యర్థులు ఎవరు? వారికి వచ్చిన నంబర్లు, సంబంధిత సమాచారాన్ని అందించాలని తెలిపింది. దీంతోపాటు దిల్లీ ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరించాలని హెచ్చరించింది. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎరవేసి, తమ పార్టీని అస్థిరపరచేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల ఆరోపించారు. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా.. ఏసీబీ విచారణకు ఆదేశించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన అవినీతి నిరోధక శాఖ అధికారుల బృందం.. ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న కేజ్రీవాల్ నివాసానికి వెళ్లింది. ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించిన ఆప్ నేతలు.. ఏసీబీ అధికారులను లోపలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఎటువంటి లీగల్ నోటీసులు లేకుండా అధికారులు వచ్చారని, గంటన్నర తర్వాత నోటీసులు అందించారని ఆప్ లీగల్ సెల్ అధ్యక్షుడు సంజీవ్ నాసియార్ పేర్కొన్నారు. భాజపాతో కలిసి ఎల్జీ ఈ డ్రామా నడిపిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, కేజ్రీవాల్ ఆరోపణలు సరైనవేనని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ స్పష్టం చేశారు. 16మంది కంటే ఎక్కువ మందిని ఆప్ నుంచి దూరం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

## డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు అవకాశాలు

అన్నారు. పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి నమ్మకం కలిగించే విధంగా పారిశ్రామిక విధానాలు రూపొందిస్తు న్నామన్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకూ పరిశ్రమలు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.



# బొగ్గు ఉత్పత్తిలో భారత్ రెండో స్థానం

(మొదటి పేజీ తరువాయి..)

బొగ్గును నల్ల బంగారమని, కోకింగ్ కోల్ ను నల్లని వజ్రమని అంటారు. దేశంలో వివిధ రంగాలకు బొగ్గు అత్యంత కీలకమైన ఇంధనం.2014లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.వివిధ రంగాల్లో సంస్కరణలు వచ్చాయి. అలాగే బొగ్గు రంగంలోనూ మౌలికమార్పులు, విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారు. పారదర్శకంగా కోల్ బ్లాక్స్ వేలం వేయడం, కమర్షియల్ కోల్ మైనింగ్, పాలసీ రిఫార్మ్స్, కోల్ గ్యాసిఫికేషన్, టెక్నాలజీ వంటి వినియోగం పెరిగింది. దీని కారణంగా. మన బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెరిగింది. నిర్ణయాలు తీసుకుని. పారదర్శకంగా వాటిని అమలు చేయడం వల్లే ఉత్పత్తి పెరిగింది. 2023-24లో 998 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగింది.2014లో ఇది కేవలం 609 కోట్ల బొగ్గు ఉత్పత్తి మాత్రమే జరిగేది. బొగ్గు రంగంలో ప్రైవేట్ రంగం భాగస్వామ్యం పెరిగిన తర్వాత మరింత పోటీ పెరిగింది. దీని ద్వారా చాలా సానుకూల మార్పులు వచ్చాయి.ఇప్పటివరకు 10 విడతల పాటు పారదర్శక వేలంపూర్తయింది. 184 బ్లాక్స్ వేలం జరిగింది. పదకొండోవేలం ఇటీవలే పూర్తయింది. త్వరలోనే 12వ వేలం జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామనీ కిషన్ రెడ్డి వెల్లడించారు, గనుల తవ్వకంలోని అడ్డంకులను తొలగించేందుకు అన్నిరకాలుగా పనిచేస్తున్నాం. పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖతో నిరంతరం సమన్వయంతో పనిచేస్తున్నాం.2014లో విద్యుదుత్పత్తి సంస్థల వద్ద కేవలం 4 రోజుల బొగ్గు స్టాక్ మాత్రమే ఉండేది. కానీ మా సర్కారు తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా. ఇవాళ 21 రోజుల స్టాక్స్ అందుబాటులో ఉన్నాయి. స్పాంజ్ ఐరన్, స్టీల్, ఫెర్టిలైజర్ వంటి నాన్ రెగ్యులేటెడ్ రంగాలకు కూడా బొగ్గును నిరంతరం సరఫరా చేస్తున్నామని తెలిపారు, ఫస్ట్ మైల్ కనెక్టివిటీ ద్వారా బొగ్గు రవాణా విషయంలోనూ సంస్కరణలు తీసుకొచ్చామని కిషన్ రెడ్డి వివరించారు,బొగ్గు మంత్రిత్వ శాఖ సహాయంతో రైల్-సీ-రైల్ విధానంలోనూ బొగ్గు రవాణా వేగవంతం చేశాం.2014తో పోలిస్తే రైల్వేల ద్వారా బొగ్గు రవాణా కూడా దాదాపు 50% పెరిగింది. విద్యుత్ రంగానికి బొగ్గు కేటాయింపులు విషయంలోనూ.ఎలాంటి అడ్డంకులు రాకుండా సమగ్రమైనవిధానంతో ముందుకెళ్లేందుకు 'శక్తి' పాలసీని తీసుకొచ్చాం.ప్రైవేటు రంగంలోనూ విద్యుదుత్పత్తి కేంద్రాలు, పీఎస్ యూలకు, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద విద్యుదుత్పత్తి కేంద్రాలున్నాయి. వీరెవ్వరికీ బొగ్గు కొరత లేకుండా పనిచేస్తున్నాం.విద్యుదుత్పత్తి కంపెనీలకు బొగ్గు రవాణా ధరలను తగ్గించేందుకు కోల్ రేషనలైజేషన్ పథకాన్ని తీసుకొచ్చామని కిషన్ రెడ్డి వెల్లడించారు, దీని వల్ల దాదాపు రూ.7వేల కోట్ల ఆదా జరిగింది. ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా బొగ్గు దిగుమతులు కూడా గణనీయంగా తగ్గుతున్నాయి. గతేడాది ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు 8 నెలల్లో.. బొగ్గు దిగుమతులు చాలా తగ్గాయి. దీని వల్ల దాదాపు 30వేల కోట్ల విదేశీ మారకం ఆదా అయింది. స్టీల్ రంగానికి అవసరమైన కోకింగ్ కోల్ విషయంలోనూ దాదాపు 1.7 శాతం దిగుమతులు తగ్గాయి. 'మిషన్ కోకింగ్ కోల్' లో భాగంగా.. ఈ విషయంపై ప్రత్యేక విధానంతో ముందుకెళు తున్నాం. దేశీయంగా ఉత్పత్తిని పెంచడం ద్వారా దిగుమతులు తగ్గించేలా పనిచేస్తున్నాం. మన దేశంలో దొరికే కోకింగ్ కోల్ లో బూడిద శాతం ఎక్కువగా ఉంటుంది. అందుకే వాషరీలను అభివృద్ధి చేశాం. వీటితోపాటుగా కార్మికులు, ఉద్యోగుల భద్రతపైనా ప్రత్యేక విధానంతో పనిచేస్తున్నాం. మైనింగ్ సర్వే, టోపోగ్రఫీ అనాలసిస్ కోసం డ్రోన్స్ వినియోగం పెంచాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లర్నింగ్ ఆధారిత డ్రిల్స్, బ్లాస్ట్స్ ను డిజైన్ చేస్తున్నాం. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IOT) బేస్డ్ ఫ్లీట్ మానిటరింగ్, ఫ్యుయల్ మానిటరింగ్ జరుగుతోంది. CMPDI (సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇనిస్టిట్యూట్) ద్వారా C-DAC (సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్) సహాయతతో.. పైలట్ ప్రాజెక్ట్ 5G నెట్ వర్క్ ఏర్పాటుచేసుకున్నాం. దీంతోపాటుగా 5G సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ టెస్ట్ ల్యాబ్ కూడా తీసుకొస్తున్నాం. కోల్ మైన్స్ కీ యాక్టివిటీస్ ను 5G డ్రోన్ ఆధారిత రిమోట్ మానిటరింగ్ ద్వారా సర్వేలెన్స్ సిస్టమ్ ను ప్రారంభించాం. దీని ద్వారా.. నిరంతర నిఘా, సెక్యూరిటీ పెరిగింది. అక్రమ మైనింగ్ పై నిఘా పెరిగింది. కోల్ ప్రొడక్షన్ పెంచడం, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఉపయోగం, పర్యావరణ పరిరక్షణతోపాటుగా ఉద్యోగుల సంరక్షణ కూడా మా ప్రాధాన్యత. ఈ పదేళ్లలో మా మంత్రిత్వ శాఖ ద్వారా తీసుకొచ్చిన మార్పులు, నిఘా, మానిటరింగ్, భద్రతా ప్రమాణాలను నిక్కచ్చిగా అమలుచేయడం కారణంగా.. ప్రమాదాలు గణనీయంగా తగ్గాయి. 2013 తో పోలిస్తే. 2023 ప్రమాదకర ఘటను 50శాతానికి పైగా తగ్గాయి. సీరియస్ యాక్సిడెంట్స్ కూడా దాదాపుగా 80% వరకు తగ్గాయి. దేశ ఇంధన భద్రత, సుస్థిరతను పెంచే దిశగా కోల్ గ్యాసిఫికేషన్ ఓ పెద్ద ముందడుగు. 2030 వరకు 100 మిలియన్ టన్నుల కోల్ గ్యాసిఫికేషన్ లక్ష్యంగా ముందుకెళు తున్నాం. దీని ద్వారా కార్బన్ ఎమిషన్ తగ్గడంతోపాటుగా.. క్లీనర్ కోల్ టెక్నాలజీని ప్రోత్సహిస్తున్నాం. ఇందుకోసం రూ.8,500 కోట్ల ఆర్థిక ప్రోత్సాహక నిధికి కేబినెట్ కమిటీ ఆన్ ఎకనమిక్ అఫైర్స్ (CCEA) ఆమోదముద్ర వేసింది.బొగ్గు మంత్రిత్వ శాఖ కు సంబంధించిన పీఎస్‌యూలు భిన్నమైన రంగాల్లోనూ ముందడగు వేస్తున్నాయి. ఈ కంపెనీల ద్వారా పిట్ హెడ్ థర్మల్ పవర్ ప్లాంట్స్, సోలార్ పవర్ ప్లాంట్స్, ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్స్, క్రిటికల ఎక్స్ ప్లొరేషన్ వంటి వివిధ కార్యక్రమాలను కూడా పెద్దపీట వేస్తున్నాయి. నైవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్.. భారతదేశంలోనే 1 గిగావాట్ రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తి చేసిన మొదటి పీఎస్ యూ కా రికార్డు నెలకొల్పింది. దేశంలో సోలార్ పవర్ ప్రొడక్షన్ చేసే పిఎస్ యూ ల్లో నైవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ముందువరసలో ఉంది. ఈ పీఎస్ యూ ద్వారా.. 2030 వరకు 10 గిగావాట్లు, 2047 30 గిగావాట్ల రెన్యూవబుల్ ఎనర్జీ ప్రొడక్షన్ లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. కోలిండియా, మరో పీఎస్ యూ కాబిల్ ద్వారా.విదేశాల్లో క్రిటికల్ మినలర్స్ బ్లాక్స్ ను చేజిక్కించుకుని వాటిలో తవ్వకాలు కూడా ప్రారంభమయ్యాయి. బొగ్గు మంత్రిత్వ శాఖ పర్యావవరణ పరిరక్షణ విషయంలోనూ ప్రత్యేక వ్యూహంతో ముందుకెళ్తున్నాం. 2024 జనవరి నుంచి నవంబర్ వరకు మా PSUలు 2,372 హెక్టార్లలో 54 లక్షలకు పైగా మొక్కలు నాటారు. 2019-20 నుంచి 2024 వరకు.. 13,233 హెక్టార్లలో 2.9 కోట్ల మొక్కుల నాటామ ప్రధానమంత్రి మోదీ 'ఏక్ పేడ్ మాకే నామ్'లో భాగంగా.. ఒక్క 25 జులై, 2024 నాడే.. 11 కోల్ మైనింగ్ యాక్టివిటీ ఉన్న రాష్ట్రాల్లో 332 ప్రాంతాల్లో 10 లక్షల మొక్కలు నాటాము. దాదాపు 4,700 హెక్టార్ల డీ-కోల్డ్ అటవియేతర భూమును గుర్తించి అక్కడ పెద్దమొత్తంలో మొక్కలు నాటుతున్నాం.ఇకో పార్క్స్, రిక్రియేషనల్ పార్క్స్, మైన్ టూరిజం వటి విషయాలకు మంత్రిత్వ శాఖ పెద్దపీట వేస్తోంది. గత ఐదేళ్లలోఇలాంటి 16 ప్రాంతాలను ఏర్పాటుచేసాం. ఇందులో ఏడు ప్రాంతాలను లోకల్ టూరిజం సైట్స్ తో అనుసంధానం చేశాం.గనుల్లోని నీటిని స్థానికంగా ఉండే ప్రజల అవసరాల కోసం ఇస్తున్నాం. 2024లో ఇలా 4,300 కిలో లీటర్ల ట్రీటెడ్ మైన్ వాటర్ ను సమీప గ్రామాల్లో నీటిపారుదల, ఇంట్లో అవసరాలకోసం అందించాం. 2029 వరకు 500కు పైగా సంప్రదాయ జలవనరులను పునరుజ్జీవింప చేసే లక్ష్యంతో పనిచేస్తున్నాం.సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించేందుకు 4 ఓవర్ బర్డెన్ ప్రాసెసింగ్ ప్లాంట్స్, ఐదు ఓవర్ బర్డెన్ టు మ్యానుఫాక్చర్డ్ శాండ్ (OB-to-M-sand) లను ఏర్పాటుచేసి వినియోగంలోకి తీసుకొచ్చాం. బొగ్గు మంత్రిత్వ శాఖ PSU ల ద్వారా సామాజిక పురోగతి కోసం చాలా క్రియాశీలకంగా పనిచేస్తున్నాం.

విద్య, వైద్యం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, తాగునీరు, మహిళాసాధికారత, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపైవిశేషంగాకృషిచేస్తున్నామన్నారు .2024-25 లో రూ.772.72 కోట్ల CSR పనులు చేపట్టాం. ఇది అంతకు ముందున్న ఏడాదితో పోలిస్తే సీఎస్ఆర్ వినియోగం 65% ఎక్కువగా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోద ఆదేశాల మేరకు సుస్థిర, బాధ్యతాయుతమైన మైనింగ్ కోసం 'మైన్ క్లోజర్ పోర్టల్'ను ప్రారంభించాం. దీని ద్వారా బొగ్గు వెలికితీత పూర్తయిన గనుల మూసివేత విషయంలో.. పారదర్శకత, సామర్థ్యం, జవాబుదారీతనం, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాం. దేశ చరిత్రలో తొలిసారిగా.. నిబంధనలకు అనుగుణంగా గనులను మూసివేసిన మూడు కంపెనీలకు 'ఫైనల్ మైన్ క్లోజర్ సర్టిఫికెట్స్' గత నెలలో అందించాం. ప్రస్తుతానికి 147 గనులు నిబంధనలకు అనుగుణంగా గనుల మూసివేత జరుగుతోందన్నారు, ఇలాంటి చాలా విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చాం. ఈ రంగంలో ఆత్మనిర్భరత సాధించి వివిధ రంగాలకు సరైన రీతిలో బొగ్గును అందుబాటులో ఉంచేలా మరింత వ్యూహాత్మకంగా ముందుకెళ్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

## ఆర్టీసీ కార్మికులక సమ్మె నోటీస్‌పై 10న చర్చలు

**హైదరాబాద్,ఫిబ్రవరి7( వెలుతురు):**

ఫిబ్రవరి 9లేదా ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగడానికి టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సిద్ధమవుతోంది. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆపరేషన్స్ ఈడీ మునిశేఖర్‌కు జనవరి 27న సమ్మె నోటీసుతోపాటు 21 డిమాండ్ల పత్రాన్ని కార్మిక సంఘాల నేతలు అందించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించింది. ఈనెల 10న సాయంత్రం 4గంటలకు చర్చలకు రావాలని ఆర్టీసీ యాజమాన్యం, ఆర్టీసీ జేఏసీకి కార్మికశాఖ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు ఆహ్వానించినట్టు కార్మికశాఖ పేర్కొంది. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం. రెండు పీఆర్‌సీల అమలు. 2021 వేతన సవరణ అమలుచేస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు. కండక్టర్లు, డ్రైవర్ల ఉద్యోగభద్రతపై మార్గదర్శకత్వం. పీఎఫ్, సీసీఎస్ బకాయిల చెల్లింపు. ఆర్టీసీ ఉద్యోగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే ఆర్టీసీకి కొనుగోలు చేసి ఇవ్వాలి. ఈ-బస్సుల పేరుతో అద్దె వాహనాలను తీసుకొస్తున్నారు. వీటిపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ప్రైవేటు వ్యక్తులకే చెందుతుంది. వీటిని ఆర్టీసీయే తీసుకుని నడపడం వల్ల సబ్సిడీ కూడా ఆర్టీసీకి వస్తుంది. ఆర్టీసీ అభివృద్ధికి బడ్జెట్‌లో 3శాతం నిధుల కేటాయించాలి. సంస్థ అప్పులను టేకోవర్ చేయాలి. మహాలక్ష్మి పథకంలో జీరో టికెట్‌కు బదులు మహిళలకు స్మార్ట్ కార్డుల పంపిణీ. రద్దీకనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలి. ఆర్టీసీలో ఖాళీలను భర్తీచేయాలి. పదేళ్లుగా ఆర్టీసీలో నియామకాలు లేకపోవడంలో ఉద్యోగులపై పనిభారం పెరిగింది. సుమారు 16వేల మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయగా.. వారి పనిని సర్వీసులో ఉన్న ఉద్యోగులే చేయాల్సి వస్తోంది. పొరుగుసేవల కింద పనిచేస్తున్న విశ్రాంత అధికారులు, సూపర్‌వైజర్లను తొలగించి పదోన్నతుల ద్వారా ఆయా పోస్టులు భర్తీ చేయాలి. కార్మికులకు 8 గంటల పనిదినాల అమలు, మహిళా కండక్టర్లకు రాత్రి 8 గంటల్లోపు విధులు ముగిసేలా చూడాలి. పీఎఫ్‌కు సంబంధించి ఉద్యోగుల నుంచి రికవరీ చేసిన సుమారు రూ.12 వేల కోట్లను యాజమాన్యం ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్‌కు పంపించలేదు. వెంటనే ఈ అంశాన్ని పరిష్కరించాలని కోరుతున్నారు.

# నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్


**హైదరాబాద్,ఫిబ్రవరి7( వెలుతురు):**

నమ్మినందుకు ప్రజలను, రైతులను తెలంగాణ ప్రభుత్వం నట్టేట ముంచిందని, ఇప్పటి వరకు 420 మంది రైతన్నల బలవన్మరణం చేసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశానికే వెన్నుముకైన రైతులకు... కుటిల కాంగ్రెస్ పాలనలో వరుస వెన్నుపోట్లు పొడుస్తున్నారని, ఓట్లనాడిచ్చిన హామీలకు లెక్కలేనన్ని తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పంజాబ్‌నే తలదన్నే స్థాయికి తెలంగాణను తీసుకువస్తే.. ఇప్పుడు పెట్టుబడికి పత్తాలేదు.. దిగుబడికి దిక్కులేదంటూ ఆయన విమర్శించారు. రుణమాఫీని ఆగంచేసి.. పెట్టుబడి సాయానికి పాతరేసి.. ముంచేరోజులు తేవడంవల్లే ఈ అనర్థాలని కేటీఆర్ అన్నారు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే.. మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోందన్నారు. మళ్లీ మరణమృదంగం మోగుతోందని.. ఈ ప్రభుత్వానికి చేతనైతే.. ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చాలని.. అన్నదాతల ఆత్మహత్యల పరంపరను ఆపాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడేలా సుప్రీంకోర్టులో కొట్లాడతామన్నారు. అంతకుముందు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. సిరిసిల్ల వరకు నిర్మాణమవుతున్న జాతీయ రహదారి 365-బీని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని దానితో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్లకు అప్పగించడం సరికాదన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిబంధనలు తెస్తే సహించేది లేదన్నారు. యూజీసీ నిబంధనల్లో మార్పులపై బీఆర్ఎస్ నేతృత్వంలోని ఆరు పేజీలతో కూడిన విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ అందజేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి హక్కులకు భంగం వాటిల్లకుండా యూజీసీ నూతన నిబంధనలు రూపొందించాలని కేటీఆర్ కోరారు. కేంద్రమంత్రులను కలిసిన బీఆర్ఎస్ బృందంలో ఎంపీలు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సంజయ్ కుమార్ తదితరులున్నారు. రాష్ట్ర సచివాలయంలోనే కాక గ్రామ సచివాలయాల్లో కూడా పాలన పడకేసిందని, ప్రజల కష్టాలు తీరేదెలాగంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన పల్లె ప్రజలకు కష్టాలు తెచ్చిందన్నారు. సీఎం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని, గ్రామాల్లో సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.

## జగన్‌కు పిచ్చి మరింత ముదిరింది

**అమరావతి,ఫిబ్రవరి7( వెలుతురు):**

పిచ్చి జగన్మోహన్ రెడ్డి సైకో జగన్మోహన్‌గా మారటమే జగన్ 2.0 అని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తీవ్రంగా మండిపడ్డారు. శవం లెగిస్తే కానీ బయటకు రాని దుర్మార్గుడు జగన్.. విజయమ్మ, షర్మిలా ఆయుష్షు గట్టిది కాబట్టే అతడికి దూరంగా ఉంటున్నారు.. జగన్ తీరు మారకుంటే.. గతసారి 11 సీట్లు ఇచ్చిన ప్రజలు.. ఈసారి చొక్కా పట్టుకుని రాష్ట్రం బయటకు గెంటుతారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజలు తాడేపల్లి ప్యాలెస్ ముట్టడించటం ఒక్కటే ఇక మిగిలి ఉంది.. ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని జగన్ ను హెచ్చరిస్తున్నాను అని మంత్రి సంధ్యారాణి తెలిపారు. ఇక, ఆత్మలతో మాట్లాడే జగన్ మానసిక పరిస్థితి అందరికీ తెలిసిందేనని మంత్రి సంధ్యారాణి చెప్పుకొచ్చారు. లండన్ లో తెచ్చుకున్న మందులు పని చేయట్లేదు.. అతడి మానసిక పరిస్థితి చూస్తే అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. జగన్ మానసిక పరిస్థితిని చూసి జాలిపడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి నేను సిఫార్సు చేస్తాను అని ఆమె సెటైర్లు వేసింది. సీఎం రిలీఫ్ ఫండ్ సాయంతోనైనా జగన్ ఓ మంచి డాక్టర్ కు చూపించుకోవాలి అని సలహా ఇచ్చారు. . అబద్దాల్లో ఆస్కార్ పొందే సైకో జగన్మోహన్ రెడ్డి.. అసెంబ్లీకి వెళ్లి మాట్లాడమని ప్రజలు ఎన్నుకుంటే.. స్పీకర్ చెప్పాలి అలంటున్న జగన్ కు పిచ్చి ఏ స్థాయిలో ముదిరిందో అర్థమవుతోంది.. ఐదేళ్ళు బూతులు మాట్లాడిన జగన్ నోట నీతులు విని ప్రజలు అసహ్యించుకుంటున్నారు.. జగన్ కు విశ్వసనీయత అనే పదం తెలుగులో రాయటం రాదు, ఇంగ్లీషులో అర్థం తెలీదని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. పెద్దవాళ్లంటే వైకాపా అధ్యక్షుడు జగన్‌కు



ఏమాత్రం గౌరవం లేదని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విమర్శించారు. తల్లికి,చెల్లికే గౌరవం ఇవ్వలేని వ్యక్తి అని మండిపడ్డారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'జగన్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థమవుతోందా? ఆయనకు మతి భ్రమించినట్లుగా ఉంది. రూ.20 వేల కోట్లు అప్పు చేసిన పెద్ద మనిషి ఆ డబ్బులతో ఏం చేశారో చెప్పాలని నిలదీసారు. ఏప్రిల్, మేలో రూ.20 వేల కోట్లు అప్పు చేశారు.. వెంటనే ఎన్నికలు వచ్చాయి. ఆ డబ్బుతో ఏం చేశారో చెప్పాలి. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ కంచె వేసుకునేందుకు ఖర్చు పెట్టారా? వైకాపా నేతలు.. నిధులన్నీ దారి మళ్లించి వాడేసుకున్న తిమింగలాలు. ఆఖరికి సర్పంచుల నిధులు కూడా దారి మళ్లించిన ఘనత జగన్‌దని సంధ్యారాణి మండిపడ్డారు.

# నామినేషన్ వేసిన సర్వోత్తం రెడ్డి



వెలుతురు, నల్గొండ, ఫిబ్రవరి 7:
ఉమ్మడి నల్గొండ - ఖమ్మం - వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్ , గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ,నూకల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి కార్యవర్గంపై అధిష్టానం కసరత్తు

- నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు ఉండే ఛాన్స్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి7( వెలుతురు):
పీసీసీ కార్యవర్గ విస్తరణపై ఢిల్లీలో ముమ్మర కసరత్తు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఈ సారి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించనున్నారు. సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకొని ఈ నియామకాలు పూర్తి చేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు సమాచారం. పీసీసీ చీఫ్ గా బీసీ వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్ కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీ వర్గాలకు కేటాయించనున్నారు. ఆయా వర్గాలకు చెందిన నలుగురు నేతలను వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమిస్తారని సమాచారం అందుతోంది. ఉపాధ్యక్షులపైనా చర్చ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల బీసీ కులగణన లెక్కలను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పీసీసీ కార్యవర్గంలో బీసీలకు 50 నుంచి 60 శాతం పదవులు కేటాయించనున్నట్టు ప్రకటించారు. దీంతో సారి బీసీలకు పీసీసీలో ఎక్కువగా పదవులు వచ్చే అవకాశం ఉందని సమాచారం. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు పలువురు రేసులో ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గం కోటాలో మాదిగ కులానికి అడ్లూరి లక్ష్మణ్‌కు ఈ పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే విధంగా ఓసీ కోటాలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. మైనార్టీ వర్గం నుంచి భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజారుద్దీన్, నాంపల్లి నుంచి పోటీ చేసిన ఫిరోజ్ ఖాన్ పేర్లు పరిశీలో ఉన్నాయని సమాచారం. ఎస్టీలకు సంబంధించిన వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు ఈసారి లంబాడా కమ్యూనిటీకి కేటాయించే చాన్స్ ఉంది. బెల్లయ్య నాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

# వెనక్కి పంపించే జాబితాలో మరో 487మంది

- విదేశాంగశాఖకు అమెరికా సమాచారం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి7( వెలుతురు):
అక్రమ వలసదారులను తరలింపు పక్రియను జోరుగా కొనసాగిస్తున్న అమెరికా ఇప్పటికే 104 మంది భారతీయులను వెనక్కి పంపించింది. ఈ క్రమంలో అమెరికా బహిష్కరణ తుది జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వం భారత్‌కు తెలియజేసినట్లు పేర్కొంది. వలసదారులను సంకెళ్లు వేసి తరలిస్తున్నారని వస్తోన్న ఆరోపణలపై స్పందిస్తూ.. వీటికి సంబంధించి అమెరికా వద్ద తమ ఆందోళన తెలియజేశామని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా అమెరికాతో సంప్రదింపులు జరుపుతామన్నారు. అక్రమంగా అమెరికా వెళ్లినట్లు గుర్తించిన భారతీయులను సురక్షితంగా తీసుకువస్తామన్నారు. సైనిక విమానాల్లో తరలిస్తోన్న పక్రియపై మిస్రీ స్పందిస్తూ.. తాజా బహిష్కరణ పక్రియ మునుపటి విమానాలతో పోలిస్తే భిన్నంగా ఉందన్నారు. అయినప్పటికీ.. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అమెరికా ప్రభుత్వ విధానంలోనే పేర్కొన్న ఈ సందర్భంగా విషయాన్ని గుర్తుచేశారు.అక్రమ వలసదారులను తిరిగి స్వదేశాలకు పంపించే పక్రియ (ఆ ÷ఔనీసబిజీబితినీని) కొత్తదేమీ కాదని భారత ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. గడిచిన 15 ఏళ్లలో 15,756 మంది భారతీయులను వెనక్కి పంపించినట్లు విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ తెలిపారు. 2009లో ఈ సంఖ్య 734గా ఉండగా.. 2019లో గరిష్ఠంగా 2042 మందిని తిరిగి పంపించిందన్నారు.

# కిషన్ అగ్రి షో- మూడు రోజుల వర్క్ షాప్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7:**
రాష్ట్ర ఉద్యాన శాఖ సహకారం తో తెలంగాణ హార్టికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ మరియు కిసాన్ టీమ్ సంయుక్తంగా నిర్వహించిన "కిసాన్ అగ్రి షో మరియు మూడు రోజుల "ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ ఇన్ హార్టికల్చర్ క్రాప్స్ ప్రొడక్షన్ అండ్ వాల్యూ అడిషన్" వర్క్‌షాప్ ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, "ఈ రకమైన అగ్రి షోలు రైతులకు నూతన సాంకేతికతలను అందుబాటులోకి తేవడంలో కీలక పాత్ర వహిస్తాయి. తెలంగాణ రాష్ట్రం లో వివిధ రకాల ఉద్యాన పంటలు సాగు విస్తీర్ణం పెంచడమే కాకుండా వివిధ రకాల






ఉద్యాన పంటల ఉత్పత్తి లో స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి రైతాంగం ఒక శక్తి సామర్థ్యం పెంచడానికి ప్రభుత్వం వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతుంది.వివిధ రకాల ఉద్యాన పంటల సాగులో నూతన ఒరవడిని, టెక్నాలజీలు, పంట ఉత్పత్తులను వాల్యూ అడ్డిషన్ కొరకు గ్రామ స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ చేయడానికి రైతులను రాబోయే రోజులలో ప్రోత్సహిస్తాం.ఉద్యాన శాఖ మరియు వ్యవసాయ శాఖ వివిధ స్థాయిలోని అధికారులు సమన్వయం తో పని చేసి రాష్ట్ర రైతాంగాన్ని అభివృద్ధి పథం లో నడిపించి ఆర్థిక స్వయం సమృద్ధి చెందేలా కృషి చేయాలి.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యాన అధికారుల సంఘాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డిఆర్ .దండ రాజీ రెడ్డి, వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి, ఉద్యాన శాఖ అడిషనల్ డైరెక్టర్ సరోజినీ, జాయింట్ డైరెక్టర్ బాబు, తెలంగాణ ఉద్యాన అధికారుల సంఘం అధ్యక్షుడు చక్రపాణి, ఉపాధ్యక్షులు సాయిబాబా, కార్యదర్శి నర్సయ్య,రంగా రెడ్డి జిల్లా ఉద్యాన అధికారి సురేష్, కమల ఉద్యాన అధికారి పాల్గొన్నారు.

# కేంద్రమంత్రులతో డోలా భేటీ

- రాష్టానికి రావాల్సిన నిధులు విడుదలకు వినతి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 7( వెలుతురు):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు విడుదల చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి కేంద్ర మంత్రులను కోరారు. శుక్రవారం నాడు ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయ మరియు సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్, సహాయ మంత్రి రామ్ దాస్ అథవాలేతో మంత్రి డోలాసమావేశమయ్యారు. ఈ సందర్భంగా... ఆదర్శ గ్రామ్ స్కీం కింద రాష్ట్రంలో ఎంపిక చేసిన 526 గ్రామాలకు రూ.110 కోట్లు విడుదల చేయాలని డోలా కోరారు. 75 సాంఘిక సంక్షేమ నూతన వసతి గృహాల నిర్మాణానికి రూ. 245 కోట్లు,డా.బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.193 కోట్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పరిహారం నిధులు రూ.95.84 కోట్లు విడుదల చేయాలని కోరారు. దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో మూడు హాస్టల్స్ నిర్మించాలని, 23 ఏళ్ళ దాటిన దివ్యాంగులకు వసతి గృహాల్లో ఉండేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి కేంద్ర మంత్రులను కోరారు. వీటన్నింటికి వారు సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ కు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలిపారు.

# ఐలాపూర్‌లో రంగనాథ్ పర్యటన

**పటాన్‌చెరు,ఫిబ్రవరి7( వెలుతురు):**
సంగారెడ్డి జిల్లా ఐలాపూర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శుక్రవారం పర్యటించారు. స్థానికంగా ఉన్న ఓ ఎ÷-లాట్ అసోసియేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగనాథ్ అక్కడికి వెళ్లారు. తమ ప్లాట్లు కబ్జా చేస్తున్నారంటూ బాధితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఐలాపూర్‌లో పర్యటించిన హైడ్రా కమిషనర్.. బాధితుల సమస్యలు విన్నారు. ఈ క్రమంలో హైకోర్టు న్యాయవాది ముఖీం జోక్యం చేసుకోవడంతో వారిద్దరి మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. అనంతరం రంగనాథ్ స్పందిస్తూ.. 'భయభ్రాంతులకు గురి చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు ఉంది. రెండు వారాల్లో లోతుగా పరిశీలించి ఇరువర్గాలు చెప్పింది వింటాం. కోర్టు పరిధిలో ఉన్న అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటాం. అన్ని అంశాలను పరిశీలించి 2 నెలల్లో సమస్యను పరిష్కరిస్తాం' అని తెలిపారు.

# ఇంకా ఇంకా పని చెయ్యి ! జీతాలు పెంచమని అడగకు !

- పెట్టుబడిదారుల అంతులేని దురాశ

**వెలుతురు, హైదరాబాద్ , ఫిబ్రవరి 7:**
ఉద్యోగులు, కార్మికులు వారానికి 70 గంటలు పని చెయ్యాలని గత ఏడాది ఇన్ఫోసిస్ అధిపతి నారాయణ మూర్తి ఒక ప్రతిపాదన చేశారు. తాడిని తన్నే వాడుంటే వాడి తలను తన్నేవాడుంటాడు అంటారు కదా. అలానే ఇప్పుడు ఉద్యోగులు, కార్మికులు వారానికి 90 గంటలు పని చెయ్యాలని ఎల్ అండ్ టి కంపెనీ చైర్మన్ పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధి సాధించి ప్రపంచంలోనే మన దేశం అగ్రగామిగా నిలవాలంటే ఆదివారాలు కూడా పనిచెయ్యాలని మరీ సెలవిచ్చారు. ప్రపంచంలోనే ఆర్థిక అసమానతలు అతి తీవ్రంగా ఉన్న దేశాల సరసన మనమూ ఉన్నాం. అయినా పెట్టుబడిదారులు మాత్రం కార్మికులు, ఉద్యోగులు ఎక్కువెక్కువ గంటలు పని చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారే తప్ప జీతాల పెంపుదల గురించి మాత్రం మౌనం వహిస్తున్నారు. అదనపు విలువలో కార్మికుల వాటా గత మూడు దశాబ్దాలుగా వేగంగా పడిపోతూ వస్తున్నది. కార్మికుల నిజ వేతనాలు స్థంభించిపోయాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో సరిచూస్తే కొన్ని సందర్భాలలో ఈ నిజ వేతనాలు తగ్గు ముఖం పట్టాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2022-23 సంవత్సరంలో ఈ తరుగుదల పెరిగింది. ఇదే కాలంలో పెట్టుబడిదారులు ఆర్జించిన లాభాలు స్థూల జాతీయోత్పత్తితో పోలిస్తే ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. శత కోటీశ్వరుల సంఖ్య పెరిగింది. వీరి జీవనశైలి అగ్రగామి ధనిక దేశాల శత కోటీశ్వరుల జీవనశైలి స్థాయికి చేరుకున్నది. అంటే పెట్టుబడిదారులు ఈ స్థాయిలో సంపద పోగేసుకోవడానికి ప్రజలు, ముఖ్యంగా కార్మికులు, కష్టజీవులు త్యాగాలు చేసి పేదరికంలోకి దిగజారిపోవాలన్నమాట. ఏ సమాజంలో అయినా అదనపు విలువ సృష్టించేది శ్రామికులే. కానీ ఉత్పత్తి క్రమంలో కార్మికులు పడే కష్టంలో వెయ్యవ వంతు శ్రమ కూడా చెయ్యని వాళ్లు ఈ అదనపు విలువలో సింహ భాగాన్ని మింగేస్తున్నారు. ఈ అవకాశాన్ని దక్కించుకోవడానికి వాళ్లకి ఏవో అపారమైన తెలివితేటలు ఉన్నాయనుకోవడానికి లేదు. పోనీ ఏమన్నా 'రిస్క్' తీసుకుంటున్నారా అనుకోవడానికి.. అలాంటి రిస్క్ పర్యవసానాలను సామాజికం చేసే ఆర్థిక వ్యవస్థ ఉండనే ఉన్నది. మరయితే వాళ్లకి ఆ శక్తి ఎక్కడ నుండి వచ్చింది అంటే ఉత్పత్తి సాధనాల మీద వాళ్లకి ఉన్న హక్కుతోనే ఇది సాధ్యపడుతున్నది.

ఉత్పత్తి సాధనాల నుండి కార్మికులు పరాయీకరించ బడుతున్నారు. కష్టం అంతా వాళ్లే చెయ్యాలి. కానీ ఫలితం మాత్రం వాళ్లకి దక్కదు. అయినాగానీ పెట్టుబడిదారులు మరిన్ని లాభాలు ఆర్జించడానికి కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకుని మరీ మరింత కష్టం చెయ్యాలని కోరుకుంటున్నారు. నిజంగానే ఎక్కువ శ్రమించాల్సిన అవసరం, పని ఉంటే మన దేశంలో నిరుద్యోగులకు కొదవా? వాళ్లలో కొంత మందికైనా ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించవచ్చుగా. కానీ యజమానులు, పెట్టుబడిదారులు ఆ పని మాత్రం చెయ్యరు. ఎక్కువమందిని పనిలో పెట్టుకుంటే జీతాల వ్యయం పెరిగి వాళ్ల లాభాలు తగ్గుతాయి. పైపెచ్చు కార్మికుల సంఖ్య పెరిగిన కొద్దీ వాళ్లు సంఘటితపడి యూనియన్‌లు పెట్టుకుని తమ బేరసారాల శక్తిని పెంచుకునే ప్రమాదం ఉంటుంది. అందుకే వాళ్లు ఉన్న ఉద్యోగులు,కార్మికులనుండే మరింతగా శ్రమపిండుకోవాలని చూస్తారు. దాని కోసం పనిగంటలు ఎక్కువ చెయ్యాలనిచూస్తారుతప్ప దేశాభివృ ద్ధి, ఆర్థిక ప్రగతి,ప్రపంచంలో అగ్రగామిగానిలబెట్టడంవంటి మాటలు అన్నీ మెరమెచ్చుల కోసమే. నిజంగానే వాళ్లు మన దేశం ప్రగతి సాధించాలని కోరుకునే వాళ్ళయితే మరింత మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించి తమ నిజాయితీ నిరూపించుకోవాలి.



కార్మికులపై అధిక పని గంటల భారం: కార్పొరేట్ అధినేతలు కాస్త కళ్ళు తెరచి వాస్తవాలు ఏమిటో గ్రహించాలి. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ.యల్.ఓ) వెలువరించిన 2024 గణాంక నివేదికలను బట్టి చూస్తే మన దేశంలో కార్మికులు వారానికి సగటున 46.74 గంటలు పని చేస్తూ మొత్తం 170 దేశాలలో అత్యధిక గంటలు శ్రమ చేసే కార్మికులుగా 17వ స్థానంలో ఉన్నారు. మన తర్వాత స్థానంలో ఉన్న దేశాలు బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లు. అత్యధిక పని గంటలు ఉన్నది భూటాన్ దేశంలో (వారానికి 54.44 గంటలు). ఆ తర్వాతి స్థానంలో ఉన్నది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (వారానికి 50.93 గంటలు). చైనా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, మలేషియా, వియత్నాం, శ్రీలంక, క్యూబా, థారులాండ్, కొరియా వంటి అభివృద్ధి చెంతున్న దేశాలలో కార్మికులు భారతీయ కార్మికుల కన్నా తక్కువ గంటలు పనిచేస్తూ ఉన్నారు. అదే కెనడాలలో 32.24 గంటలు, నెదర్లాండ్స్‌లో 31.55 గంటలు, జర్మనీలో 34.24 గంటలు, బ్రిటన్ లో 35.85 గంటలు ఫ్రాన్స్‌లో 35.9 గంటలు, అమెరికాలో 37.96 గంటలు పని చేస్తున్నారు. వారానికి 49 గంటలు అంతకు మించి పని చేస్తున్న కార్మికుల శాతం మొత్తం కార్మిక వర్గ సంఖ్య తేల్చి చూస్తే అత్యధికంగా ఉన్న మొత్తం 170 దేశాలలో మన దేశం రెండవ స్థానంలో ఉన్నది. 49 గంటలు అంతకు మించి పని చేస్తున్న కార్మికుల శాతం భూటాన్‌లో 61.3 శాతంగా ఉంది. రెండవ స్థానంలో ఉన్న మన దేశంలో ఇది 51.4 శాతంగా ఉన్నది. కాబట్టి ప్రపంచంలోనే 49 గంటలకు మించి శ్రమ చేసే కార్మికులు అత్యధికంగా మన దేశంలో ఉన్నందుకు.. అదుపు లేకుండా వారి శ్రమను ఈ రకంగా దోచుకునేందుకు అవకాశం దక్కినందుకు కార్పొరేట్ యజమానులు, పెట్టుబడిదారులు పండుగ చేస్కోవాలి.

కార్మికులు, ఉద్యోగులతో ఎక్కువ పని చేయించుకుని తక్కువ వేతనాలు ఇవ్వడంలో భారతీయ పెట్టుబడిదారులు అంతర్జాతీయంగా పోటీ ఇచ్చే స్థాయిలో ఉన్నారు. ఉత్పత్తి ఖర్చులు తగ్గించుకోవడానికి అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడానికి బదులు కార్మికుల మీద చేసే వ్యయాన్ని తెగ్గోసే దగ్గరి మార్గాన్ని ఎంచుకున్నారు. పెట్టుబడిదారీ విధానం తొలి దశలో పెట్టుబడిదారీ వర్గం ఎంచుకున్న మార్గం ఇది. అదనపు విలువ పోగేసుకోవడానికి కార్మికులతో ఎక్కువ గంటలు పని చేయించుకునేవారు. ఈ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పంతొమ్మిదవ శతాబ్దం అంతా యూరప్, అమెరికా దేశాల్లో కార్మికవర్గం సమరశీల ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించింది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా రోజుకి 8 గంటల పని దినం అమలులోకి వచ్చింది. దీనితో పెట్టుబడిదారులు నికర అదనపు విలువకు బదులు సాపేక్ష అదనపు విలువ గడించడం మీద దృష్టి పెట్టారు. అంటే కార్మికుల జీతభత్యాలు పెంచకుండా వారి ఉత్పాదక శక్తిని పెంచే మార్గాన్ని ఎంచుకున్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కార్మికుల ఉత్పాదకత రెట్టింపు అయ్యేలా చూశారు. జీతాలు, పని గంటలు పెంచకుండా కార్మికుల నుండి అదనపు ఉత్పత్తిని దోచుకోవడం మొదలు పెట్టారు.

సాంకేతిక పరిజ్ఞానం-అదనపు పని గంటలు: అభివృద్ధి చెందిన దేశాల్లో కార్మికులతో ఎక్కువ గంటలు పని చేయించే పరిస్థితి లేకపోవడంతో పెట్టుబడిదారీ వర్గం నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆశ్రయించింది. భారత్ సహా వర్ధమాన దేశాలన్నింటా కార్మిక హక్కులను పరిరక్షించేందుకు ఉద్దేశించిన సంస్థాగత రక్షణలు బలహీనంగా ఉండడం, అవి కూడా మెజారిటీ కార్మిక వర్గానికి వర్తించే పరిస్థితి లేకపోవడంతో ఉమ్మడి బేరసారాల శక్తి బలహీనంగా ఉండడం మూలంగా కార్మిక వర్గానికి తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ గంటలు పని చేయించుకునే వెసులుబాటు పెట్టుబడిదారులకు దక్కింది. ఈ కారణంతోనే భారత పెట్టుబడిదారీ వర్గం కార్మిక వర్గం వారానికి 70 గంటలు, 90 గంటలు పని చెయ్యాలని పిలుపునిస్తూ దానికి దేశ ప్రయోజనాలు అన్న పైపై మెరుగులు అద్దుతూ ఉన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉత్పాదకత పెంచుకునే మార్గానికి అయ్యే వ్యయం కన్నా ఈ రకంగా కార్మికులకు తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ గంటలు పని చేయించుకోవడం లాభసాటి వ్యవహారం. వర్ధమాన దేశాల్లో ఉత్పత్తి క్రమంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తక్కువగా ఉండడానికి ఇదే మూల కారణం. మిగిలిన వర్ధమాన దేశాలతో పోలిస్తే భారతీయ పెట్టుబడిదారులు శాస్త్ర పరిశోధన, అభివృద్ధి రంగాల మీద పెట్టే ఖర్చు చాలా తక్కువ. గత ఒకటిన్నర దశాబ్ద కాలంలో కార్పొరేట్ రంగం పెట్టిన ఉత్పాదక పెట్టుబడులు తగ్గు ముఖం పట్టాయి.

## సంపాదకీయం..

# ఇంకెన్నాళ్లీ తిరోగమన చర్యలు

ఏటా స్వాతంత్ర్య సాధించి దాదాపు 78 ఏళ్లు కావస్తున్నా సామాన్యుల జీవితాల్లో మార్పు గురించి మాత్రం ఆలోచించడం లేదు. ఉచిత పథకాలు, తాయిలాలు, ఉచిత బియ్యం, రూపాయికే కిలో బియ్యం, పెన్షన్లు ఇవే అభివృద్ధి, ఇవే పాలన అన్న తీరుగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయి. పేదవారి పేరు చెప్పి పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. తమ అధికారం నిలుపుకోవడమెలా అన్న కోణంలోనే పథకాలు, పందేరాలు సాగిస్తూ పాలన చేస్తున్నారు. అందుకే దేశం అధిక జనాభాకు తోడు అనేకానేక సమస్యలను మోయాల్సి వస్తోంది. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులతో నేతలు జల్సాలు చేస్తున్నారు. ఇంతకుమించిన అభివృద్ధి జరగడం లేదు. పేదలు ఇంకా పేదలుగానే మగ్గుతున్నారు. పేదల పేరు చెప్పి ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారన్నది ప్రజలు ప్రశ్నించడం నేర్చుకోవాలి. మనకు విదిలిస్తున్న డబ్బులతో అధికా పన్నులు ఏదో ఒక రూపంలో వసూలు చేయక తప్పదని కూడా గుర్తించాలి. ప్రజలు గుడ్డిగా నమ్మిన కారణంగా అభివృద్ధి అన్నది అడుగంటి పోఓతంది. అప్పులు చేసి దివాళా తీయిస్తున్నా..పరిష్కారం చూడడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పాలకులు కెసిఆర్, జగన్‌లు రాష్ట్రాలను దివాళా తీయించారు. ఆ అప్పులకు వడ్డీలు కట్టలేక ఇప్పుడు ప్రజలు క్షోభ పడుతున్నారు. అబివృద్ధి ఆగిపోతోంది. ఇలాంటి సందర్భంగా అప్పులుపై చర్చ చేసి, అప్పులు చేయకుండా కట్టడి చేయాలి. అదేపనిగా అప్పులు చేస్తూ పోతే రాష్ట్రాలు దివాళా తీస్తాయి. జీతాలు కూఆ ఇవ్వలేని దుస్థితి వస్తుంది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడితే ప్రజలు బాగుపడతారని అనుకున్నారు. ఉద్యోగ ఉపాధి లభిస్తుందని అన్నారు. అయితే ఓ కుటుంబం రాజభోగాలు అనుభవించింది. వారి అనుయాయులు పదవులు దక్కించుకున్నారు. భూములు మాయం అయ్యాయి. 7లక్షల కోట్ల అప్పులు చూపారు. ఎపిలో జగన్ కుటుంబం రాజకీయ భోగాలు అనుభవించింది. రాష్ట్ర విభజన పాపం కారణంగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుని పోయి ఒకటి రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. పదేళ్లుగా కేంద్రంలో మోడీ, అతని అనుయాయులు రాజ్యాధికారం అనుభవిస్తున్నారు. కరోనా తరవాత ప్రజల ఆర్థిక స్థితిగతులు అధ్వాన్నంగా మారినా పట్టింపు లేకుండా పోయింది. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. ధరలు దాడి చేస్తున్నాయి. తిండిగింజలు కొనడం గగనంగా మారింది. పప్పులు, ఉప్పుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చమురు ధరలు కారణంగా మరింతగా ధరలు దాడిఇ చేస్తున్నాయి. వివిధ రూపాల్లో పన్నులు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. సామాన్యులు ఇల్లు కట్టుకునే భాగ్యం లేని పరిస్థితులు వచ్చాయి. ఇన్సూరెన్స్ చేసుకుందామనుకున్నా జిఎస్టీ కొరడాలు ఝులిపిస్తున్నారు. ఇవన్నీ చర్చించడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చర్చించగలిగేలా ఇవన్నీ ఉన్నాయి. కానీ తొలిరోజే రాష్ట్రపతి ప్రసంగాన్ని కాంగ్రెస్ బహిష్కరించింది. అమెరికా నుంచి అక్రమ వలసదారులను పంపితే యాగీ చేస్తున్నారు. ఏ దేశంలో అయినా ఇది సాధారణమే. మనం మాత్రమే మిన్నకున్నాం. ఉపాధి కోసం విదేశాలకు వెళుతున్నారంటేనే దేశంలో అవకాశాలు లేవని అర్థం. జిఎస్టీపై పార్లమెంటులో ప్రస్తావన వస్తే చర్చించలేని పెద్దలు పేదల గురించి, దేశం పురోగతి గురించి ఆలోచిస్తారంటే ఎలా నమ్మడం. వీరి చేతుల్లో ఉన్న పనులనే చేయడం లేదు. జిఎస్టీ ట్యాక్సులను తగ్గించలేని వారు, ఉపాధి కల్పనకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోలేని వారు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన లేని వారు, నదీ జలాలలను సద్వినియోగం చేయాలనే పట్టుదల లేని వారు..దేశాన్ని అబివృద్ధి చేస్తామంటే నమ్మగలమా? దేశం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులను ఉపయోగించుకోవాలి. వ్యవసాయిక దేశంగా ఉన్న మన దేశంలోని భూములను వినియోగంలోకి తీసుకుని రావాలి. నీరు సముద్రం పాలు కాకుండా వాడుకోగలగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు తొలుత తగ్గించాలి. పెట్టుబడులు పెరగాలి. తయారీ, సేవలు, ఎగుమతుల తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం కోసం పరిశోధనలు చేయాలి. దేశ యువతకు ఉపాధి చూపించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ దిశగా మన ఆర్థిక విధానాలు వుండాలి. అప్పుడే తయారీ రంగంతో పాటు, మౌళిక రంగాలు అంటే రైల్వే, రోడ్లు, గృహ వసతి, నీటి పారుదల, విద్యుత్, విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడులుగా పెరుగుతాయి. విపక్షాలుప్రజల సమస్యల కన్నా సొంత ఎజెండాతో పనిచేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తయ్యే 2047 నాటికి మన దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుస్తామని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల్లో డొల్లతనం తప్ప మరోటి కాదు. గత పదేళ్లుగా చేసిన, చేస్తున్న నిర్వాకంతో ప్రజలు బతికి బట్ట కట్టడమే భారంగా మారుతోంది. వికసిత భారత్ పేరుతో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశం అంటే ప్రజలు తమంత తాముగా బతకగలగాలి. అందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి. స్వయం ఉపాధి రంగాలు బలపడాలి. వ్యవసాయం బలోపేతం కావాలి. రైతులు ధీమాగా బతకగలగాలి. కానీ అలా జరగడం లేదు. దేశంలోని ప్రజల సగటు తలసరి ఆదాయాన్ని బట్టి అభివృద్ధి చెందిన, చెందుతున్న లేదా వెనుకబడిన దేశాలుగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు లెక్కగడుతాయి. ప్రజలు సొంతంగా ఇళ్లు కొనుక్కోలేక పోతున్నారంటేనే దేశం అభివృద్ధి చెందడం లేదని అర్థం. మూడు కోట్ల ఇళ్లు కట్టిస్తామని మోడీ చేసిన ప్రకటన దేశ దౌర్భాగ్య పరిస్తితులను సూచిస్తోంది. ఈ రంగాల్లో పెట్టుబడి ఖర్చులు ఎక్కువ,ఆదాయం తక్కువ. కావున, ప్రైవేట్ పెట్టుబడులు రావు. ప్రభుత్వ మే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. కానీ 1991 తర్వాత అమలవుతున్న ప్రపంచీకరణ విధానాలు సరిగ్గా ఇందుకు విరుద్ధంగా వున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, రైల్వే, రోడ్లు, విమానాశ్ర యాలు, ఓడరేవులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, టెలికం, విద్య, వైద్య రంగాలతో పాటు కీలకమైన వ్యవసయాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధానాలను గత 25 సంవత్సరాలుగా పాలకులు అమలు చేస్తున్నారు. దీని ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. ఈ విధానాలు పోతేనే దేశం బాగుపడుతుందని గుర్తించాలి.

# వ్యవసాయరంగం బలోపేతంతోనే ఆర్థికాభివృద్ధి

- దిగుమతులను తగ్గించి..స్వయం సమృద్ధి సాధించాలి
- వ్యవసాయాధారిత పరిశ్రమలకు ఊతమివ్వాలి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7( వెలుతురు):**



వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయలేనంత కాలం దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశంలో సమజవనరులు ఉన్నా, ఇంకా దిగుబడులపై ఆధారపడుతున్నాం. వంటనూనెలు, పప్పుల దిగుమతులపై పునరాలోచన చేయాలి. సొంతంగా ఆహారధాన్యాలను ఉత్పతత్ఇ చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలి. కార్పోరేట్లకు ఇస్తున్న రాయితీలను రైతులకు కూడా వర్తింపచేసి పంటలను పండించుకునే దిశగా అడుగులు వేయాలి. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. నదుల అనుసంధానం జరగడం లేదు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింత లు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధించాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు.

# వైసిపిలో నివురుగప్పిన అసమ్మతి నిప్పు

- జగన్ 30 ఏళ్ల అధికార వ్యాఖ్యలు పైపై పూతలే
- ప్రజలు ఇప్పడే నమ్మడం కొంచె కష్టమే

**అమరావతి,ఫిబ్రవరి7( వెలుతురు):**




వైసిసి నుంచి విజయసాయి నిష్క్రమణ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. రాజకీయాల్లో నిబద్ధత ఉండాలంటూ జగన్ వ్యాఖ్యలు చేశారు. మరో 30 ఏల్లు ఇక తమదే అధికారం అని నమ్మిస్తున్నారు. జగన్‌ను ప్రజలు నమ్ముతున్నారనడానికి మరో నాలుగేళ్లు పడుతుంది. అప్పటికి పరిస్థితితులు ఎలా ఉంటాయన్నది చూడాలి. ఈ లోగా అవినీతి కేసులు వెంటాడుతాయి. కాకినాడ పోర్టు విషయంలో జరిగిన అక్రమాల కేసులో విజయసాయిరెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కేసుల వల నుంచి తప్పించుకోవడానికే రాజీనామా చేసినట్లుగా క్షేత్రస్థాయిలో ప్రచారం జరుగుతోంది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి, కష్టకాలంలో విడిచిపోతున్నారని, 'పదవులూ ఆస్తులూ మీకూ, కేసులు మాకా?' అని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అయినా సరే, విజయసాయి రెడ్డి విషయంలో నాయకులనుంచి కార్యకర్తలవరకూ ఎవరూ సానుభూతి ప్రకటించడం లేదు. వైసిపిలో విజయసాయికన్నా ముందే రాజ్యసభ సభ్యులుగా ఉన్న మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఆళ్ల నానీల తర్వాత ఇప్పుడు విజయసాయి రెడ్డి కూడా రాజీనామా చేశారు. ముందు ముగ్గురు రాజీనామాల్లో అంత ప్రత్యేకత ఏమీ లేకపోయినా స్వయం ప్రకటిత జగన్ ఆత్మఅయిన విజయసాయిరెడ్డి రాజీనామా ప్రత్యేకమైనది. జగన్‌కి మంచి జరగాలని కోరుకుంటున్నట్టు ట్వీట్ చేసిన ఆయన, జగన్ కష్టకాలంలో ఉన్నప్పుడు, అది కూడా జగన్ లండన్‌లో ఉన్న సమయంలో హ్యాండ్ ఇచ్చారు. ఇలా ముఖ్యనాయకులు బయటకు వెళ్లిపోవడం వల్ల వైఎస్ఆర్‌సిపి బలహీనపడుతుందా? ఎవరూ రాజీనామా చేసినా? పోతే పోనీ అన్నట్లుగానే వ్యవహారం ఉంది. వైఎస్ఆర్‌సిపి ఏర్పడి దాదాపు 12 ఏళ్లు కావొస్తున్నా.. ఆ పార్టీకి ఓటర్లు ఉన్నారు కానీ, సంస్థాగత నిర్మాణం సరిగా లేదు. 2024 ఎన్నికల్లో ఘోర పరాభవం తర్వాత కూడా అధినేత ఏకపక్ష నిర్ణయాలను మానుకోవడం లేదు. నాయకులు రాజీనామా చేసినప్పుడు సయోధ్య చేసే ప్రయత్నాలు కూడా చేయకపోవడం దీనికి నిదర్శనం. వైఎస్ షర్మిల మొదలుకొని, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, విజయసాయి రెడ్డి లాంటి జగన్ ఆప్తులు బయటకెళ్లడం వల్ల వైఎస్ఆర్‌సిపి పనైపోయిందనుకోవడం అపోహ మాత్రమే. ఆప్తులు బయటకు వెళ్లడం వల్ల జగన్ నైతిక స్థైర్యం దెబ్బతింటుందేమోగానీ, పార్టీ దెబ్బతినే అవకాశం లేదు. ప్రాంతీయ పార్టీలు కష్టకాలంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న నాయకులే ముసలం సృష్టించే ప్రయత్నం చేస్తారు.2019లో టిడిపి ఓడగానే ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు సిఎం రమేశ్, సుజనా చౌదరి, టిజి వెంకటేశ్, గరికపాటి మోహన్ రావు రాజీనామా చేసి, బిజెపిలో చేరారు. వీరు కూడా చంద్రబాబు నాయుడికి అత్యంత సన్నిహితులుగా పేరుపొందినవారే. వీళ్లు పార్టీనుంచి వేరుపడటంవల్ల టిడిపికి కలిగిన నష్టం సున్నా. అ అటు టిడిపి, ఇటు వైఎస్ఆర్‌సిపి కేసుల్లో చిక్కుకోవడంవల్ల బిజెపి ప్రాంతీయ పార్టీల భుజం మీద తుపాకీపెట్టి కాలుస్తోంది. 2019 నుంచి 2024 మధ్య వైసిపి భుజం మీద తుపాకీ పెట్టి టిడిపిని కూల్చాలని ప్రయత్నించిన బిజెపి, ఇప్పుడు టిడిపి భుజం మీద తుపాకీ పెట్టి వైఎస్ఆర్‌సిపిని కూల్చే ప్రయత్నం చేస్తోందని చర్చించుకుంటున్నారు.కానీ, బిజెపి, టిడిపి కలిసి వైఎస్ఆర్‌సిపిని అంతం చేయడం కల్లగానే భావించాలి. మాయల ఫకీర్ ప్రాణం పక్షిలో ఉన్నట్టు? వైఎస్ఆర్‌సిపి భవిష్యత్తు కాంగ్రెస్ మీదే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపి ఓటర్లంతా కాంగ్రెస్ ఓటర్లే. కాంగ్రెస్ పార్టీకి గతంలో బలంగా మద్దతిచ్చిన ఎస్‌సి మాల, ముస్లింలు, రెడ్లు, కాపులు, క్రిస్టియన్లు, బ్రాహ్మణులే? ఇప్పుడు వైఎస్ఆర్‌సిపి ప్రధాన ఓటర్లుగా ఉన్నారు. వీళ్లు ఎప్పుడూ టిడిపికి, దానితో కూటమికట్టే పార్టీలకు వ్యతిరేకంగానే ఉంటారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి అకాల మరణం, తెలంగాణ ఉద్యమం కలిసి ఆంధ్రాలో కాంగ్రెస్‌ని పాతాళంలోకి తొక్కాయి. 2014 నాటికి నోటాతో పోటీపడే స్థాయికి పరిస్థితి దిగజారింది. 2014లో నందిగామ ఎన్నికలో వైఎస్ఆర్‌సిపికి 46.9 శాతం ఓట్లు రాగా, కాంగ్రెస్‌కి 1.3 శాతం ఓట్లు వచ్చాయి. అక్కడి నుంచి గెలిచిన టిడిపి అభ్యర్థి తంగిరాల ప్రభాకర్ రావు మరణించడంతో వెంటనే ఉప ఎన్నిక వచ్చింది. ఆ ఉప ఎన్నికలో వైఎస్ఆర్‌సిపి పోటీనుంచి తప్పుకోవడంతో వైఎస్ఆర్‌సిపి ఓట్లు బదిలీ అయ్యి 19.5? ఓట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. 2015లో తిరుపతిలో జరిగిన ఉప ఎన్నికలో కూడా వైఎస్ఆర్‌సిపి పోటీనుంచి తప్పుకోవడంతో ఆ ఓట్లన్ని కాంగ్రెస్‌కి బదిలీ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ పెరిగినప్పుడు మాత్రమే జగన్ ఆందోళన చెందాలి గానీ, విజయసాయిరెడ్డి లాంటి నాయకులు వెళ్లిపోయినప్పుడు కాదు. ఆర్థిక వనరులు సమకూర్చేవారు, లాబీయింగ్ చేసేవారు ఏ పార్టీకయినా అవసరమే. కానీ వాళ్లను తెర వెనుకకే పరిమితం చేయాలి తప్ప బడా లీడర్లుగా ప్రమోట్ చేయొద్దు. అధ్యక్షుడు అందర్నీ సంప్రదించి నిర్ణయాలు తీసుకుంటున్నారు అనే భావన కలిగించడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతుంది.ఏనాడు ప్రత్యేక్ష ఎన్నికల్లో గెలవని సాయి రెడ్డి వల్ల ఒక్క ఓటు కూడా రాదు. ఆయన ఒక అవినీతిపరుడు అనేది మిడిల్ క్లాస్ ప్రజల్లో ఒక అభిప్రాయంగా ఉంది. ప్రజల్లో సానుకూల ఇమేజ్ తెచ్చుకోవాలని సాయిరెడ్డి ఏనాడూ ప్రయత్నించలేదు. సాయిరెడ్డితో పాటు కొడలి నాని, అంబటి రాంబాబు, రోజా, జోగి రమేశ్ వంటి నాయకుల దిగజారుడు భాషతో పార్టీకి నష్టం జరిగింది.

## అమెరికాలోనూ ఉద్యోగుల కోత

- ట్రంప్ చర్యలతో స్వదేశంలోనూ వ్యతిరేకత

**వాషింగ్టన్,ఫిబ్రవరి7( వెలుతురు):**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటికే ఇతర దేశాలపై టారిఫ్‌లు, ఆంక్షలతో విరుచుకుపడుతున్న ఆయన స్వదేశంలోనూ కొన్ని సంస్థల్లో సమూల ప్రక్షాళన చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ'లో ఏకంగా 9,700లకు పైగా ఉద్యోగాలు తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రణాళికలు రచిస్తోంది. ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 10వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని చూస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా బ్యూరో, ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండనున్నారట..! మిగతా 9700 మందికి త్వరలోనే ఉద్వాసన పలకనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. అయితే, దీనిపై అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఎయిడ్ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇటీవల ఈ సంస్థలో వందలాది మంది ఉద్యోగులను సెలవుపై పంపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్ఎయిడ్‌ను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది. సీసీపైనా ఆంక్షలు.. మరోవైపు, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపైనా ట్రంప్ ఆంక్షలు విధించారు. ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై తాజాగా ఆయన సంతకం చేశారు. అమెరికా, దాని మిత్రదేశం ఇజ్రాయెల్ లక్ష్యంగా నిరాధార దర్యాప్తులు చేపడుతోందని ఈ సందర్భంగా అధ్యక్షుడు దుయ్యబట్టారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూపై అరెస్టు వారెంట్ జారీ చేసి అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు తన అధికారాలను దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. ఆంక్షల నేపథ్యంలో ఐసీసీ అధికారులు అమెరికాలో ప్రవేశించకుండా వారిపై నిషేధాజ్ఞలు అమలవుతాయి.

## "మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా" సెమినార్ లయోలా అకాడమీలో నిర్వహణ



**హైదరాబాద్, వెలుతురు ఆల్వాల్ ఫిబ్రవరి 07:**
వింగ్స్ మీడియా మరియు జి5 మీడియా గ్రూప్, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో "మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా" అనే అంశంపై లయోలా అకాడమీలో శుక్రవారం ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ, సమాజ సేవ కోసం అధికారాలను వినియోగించుకునే సివిల్ సర్వెంట్ పాత్రను వివరించారు. సివిల్ సర్వీసెస్ లక్ష్యాన్ని చేరుకోవడంలో నిబద్ధత, పట్టుదల, సేవా దృక్పథం ఎంతో కీలకమని నొక్కి చెప్పారు. రోడ్డు రవాణా సదుపాయం లేని గ్రామానికి వంతెన నిర్మించిన ఐఏఎస్ అధికారి రేవు ముత్యాల రాజు సేవా భావానికి ఉదాహరణగా పేర్కొన్నారు. 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ మరియు చీఫ్ మెంటర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ, యూపీఎస్సీ పరీక్ష విధానం గురించి వివరిస్తూ, సివిల్స్ విజయం ఐఐటీల్లో చదివిన విద్యార్థులకే పరిమితం కాకుండా, అన్ని విద్యా నేపథ్యాల నుండి వచ్చిన వారికి సాధ్యమే అని పేర్కొన్నారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, మౌలిక కాన్సెప్ట్‌లపై పట్టు ఉంటే ఏ విద్యార్థి అయినా సివిల్స్‌లో రాణించగలరని చెప్పారు. ఈ సందర్భంగా, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ బృందం రచించిన సివిల్ సర్వీసెస్ పుస్తకాలను లయోలా అకాడమీ ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ ఎన్ బి. బాబు ఎస్ జె ఆవిష్కరించారు. సదస్సులో విద్యార్థి వ్యవహారాల డీన్ శ్రీ సరశ్చంద్ర, డాక్టర్ పి. సాయి మమత (విద్యార్థి వ్యవహారాల సమన్వయకర్త), శ్రీమతి భారతి (అసిస్టెంట్ ప్రొఫెసర్, మాస్ మీడియా) తో పాటు అధ్యాపకులు డాక్టర్ భవానీ, డాక్టర్ షఫీక్ అహ్మద్ పాల్గొన్నారు. వింగ్స్ మీడియా మరియు జి5 మీడియా తరఫున శ్రీ గిరి ప్రకాష్, శ్రీ గణేష్ హాజరయ్యారు.

## మధు యాష్కీ గౌడ్ ను కలిసిన తిరుపతి రవీందర్ , శ్రీకాంత్ గౌడ్

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేసిన సందర్భంగా , సాహసోపేత మైన నిర్ణయం కోసం కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ ను శుక్ర వారం నాడు ఆయన స్వగృహంలో టిపిసిసి ఓబిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రవీందర్ మరియు నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తొర్పునురి శ్రీకాంత్ గౌడ్ కలిసి సన్మానించారు, ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు, అలాగే పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని వారికి సూచించారు.

## అర్హాత మించిన వైద్యం చేయరాదు - ఉక్కుల అశోక్



**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 07:**
శుక్రవారం రోజున తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్టంలో ఉన్న అన్ని జిల్లాల మండలాలలో ఉన్నటువంటి అధ్యక్షులు నకిలి వైద్యులను గుర్తించి వచ్చి రాని వైద్యం చేస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ఎంపీ, పీఎంపీ ల పేరుతో నకిలీలను గుర్తించి ఆర్ఎంపీ, పీఎంపీ సంఘ నాయకులకు గాని ప్రభుత్వ అధికారులకు తెలియచేసి వారిని అరికట్టాలి అన్ని మీతి మీరి వైద్యం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఉక్కుల అశోక్ అధికారులను కోరున్నారు ఆర్ఎంపీ, పీఎంపీ లు ప్రథమ చికిత్స మాత్రమే చేసుకొని జీవనోపాధి గడపాలని కోరుచున్నాను.

## రాష్ట్రంలో అర్ఎంపి మరియు పిఎంపి సమస్యలను పరిష్కరించాలని ఎం ఎల్ సి కోదండరాం గారిని కలసిన అర్ఎంపి, పిఎంపి ఉమ్మడి సంఘాల వేదిక



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**
శుక్రవారం రోజున తెలంగాణ అర్.ఎం.పి మరియు పి.ఎం.పి ఉమ్మడి సంఘాల వేదిక అద్వర్యంలో ఎం.ఎల్.సి కోదండరాం గారిని కలిసి రాష్ట్రంలో అర్ఎంపి మరియు పిఎంపి సమస్యలను వివరించి సమస్యలు పరిశ్కరించాలని విన్నవించుకోవడం జరిగింది ఈ కారిక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘాల అద్యక్షులు ఉక్కుల అశోక్ భాలబ్రం హ్మాచారి వెంకట్ రెడి మోహన్ బాస్కర్ రవిందర్ బాలక్రిష్ణ మహెందర్ తదితరులు పాల్గొన్నరు.

# ఇబ్రహీం పట్నం లయోలా స్కూల్ ముందు ఆందోళన







- **స్కూల్ ప్రిన్సిపాల్ ను అరెస్ట్ చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్**

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 7:**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం లోని లయోలా స్కూల్ లో చదువుతున్న ఓ విద్యార్థిని పై స్కూల్ ప్రిన్సిపాల్ అత్యాచారానికి ప్రయత్నం చేశాడని విద్యార్థిని ఫిర్యాదు చేయడంతో స్కూల్ ముందు విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. దీంతో విద్యార్థులకు పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది, దీంతో పోలీసులు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు, విద్యార్థిని పై లైంగిక వేధింపులు చేసిన స్కూల్ ప్రిన్సిపాల్ ను అరెస్ట్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థినికి మద్దతుగా న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. విద్యార్థిని మద్దతుగా స్కూల్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు దిగడంతో పోలీసులు వారిపై లాఠీచార్జి చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది, దీంతో ఉద్రిక్తత పరిస్థితి ని అదుపు చేసేందుకు పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను అదుపులోకి తీసుకున్నారు,



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే

- **బీసీ నాయకురాలు చీకూరి లీల గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**
గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి. ఇటీవల ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కుల గణన లో బీసీ లు 56 శాతం పైగా గతంలో మాట ఇచ్చిన ప్రకారం 42శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు జరపాలి . తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులగణన సర్వేలో పారదర్శకత లేదు బీసీ జనాభాను దాదాపు 40లక్షలు జనాభాను తక్కువ చేసి చూపించారు బీసీ విద్యార్థులకు అన్యాయం జరిగే సర్వే రిపోర్ట్ ను తక్షణమే పక్కన పెట్టాలని డిమాండ్ చేస్తున్నాము. అదే విధంగా బీసీ లు 52 శాతం నుండి 46 శాతం తగ్గినట్టుగా చూపటం దారుణమని, తక్షణమే వాస్తవాలతో కూడిన సర్వేను చేసి రాహుల్ గాంధీ మాట ప్రకారం బీసీ కులాలకు న్యాయము చేయాలి. బీసీ నాయకురాలు విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి గౌడ్ పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.

## తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ : డాక్టర్ వెంకటి




**వెలుతురు, హైదరాబాద్ ఫిబ్రవరి 7:**
తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ & మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్, హైదరాబాద్ బ్రాంచ్ యొక్క డైరీ మరియు క్యాలెండర్ ను డాక్టర్ వేంకటి, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా శు క్రవారం వారి కార్యాలయంలో ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ హెూ మాట్లాడుతూ హెల్త్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వల్ల కార్యక్రమాలు, సేవల లో ఎంతో పురోగతి, సత్ఫలితాలు పొందవచ్చు అన్నారు. ఈ డైరీ ఆరోగ్య సిబ్బందికి, చాలా ఉపయు క్తంగా ఉందని ఈ డైరీలో ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమాచారాన్ని పొందుపరిచారని ఈ డైరీ ని ప్రతిఒక్కరూ ఉపయోగిం చాలని కోరారు, ఈ డైరీలో వైద్య ఆరోగ్యశాఖ సంబంధించి గవర్నమెంట్ ఆర్డర్స్, క్లినికల్ ఎస్టాబ్లిష్ యాక్ట్ గురించి మరియు పిసి & పీఎండీటీ యాక్టు గురించి సమాచారాన్ని పొందుపరిచారు, హైదరాబాద్ జిల్లాలో ప్రతి ఆరోగ్య కార్యక్రమాలపై ఆరోగ్య ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి ముఖ్యంగా స్లం ఏరియాలో ఉన్న జనానికి ఆరోగ్య కార్యక్రమాలపై, సేవల లభ్యతపై అవగాహన కల్పించడం జరుగుతుంది అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణలో డాక్టర్.జయమాలిని అడిల్ డీఎం & హెూ ,శ్రీధర్ ,డియో ,జక్కుల రాములు, జిల్లా మాస్ మీడియా అధికారి, సునీల్ కుమార్ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అంజయ్య గౌడ్ , డెమో, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా భూ వివాదాల కేసుల పోర్టల్ ను ప్రారంభించిన కలెక్టర్





(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7:**
పట్టణ భూ గరిష్ట పరిమితి చట్టము, రంగారెడ్డి జిల్లా కార్యాలయము యొక్క కోర్టు కేసుల వివరములకు సంబంధించిన ఆన్లైన్ పోర్టల్ సమాచారాన్ని జిల్లా కలెక్టర్ సి ,నారాయణ రెడ్డి ,రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నాడు ప్రారంభించినారు. ఈ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా రంగారెడ్డి పట్టణ భూ పరిమితి చట్టం కు సంబందించిన అన్ని కోర్టు వివాదాల వివరాలను ఆన్ లైన్ లో అందుబాటులోకి తెచ్చారు. దీనివలన కోర్టు వివాదములకు చెందిన సమగ్ర సమాచారం అనగా కోర్టు కేసు వారీగా కక్షిదారుల సమాచారం, సర్వే నంబర్, గ్రామం, కేసు పూర్వాపరాలు, కేసు ప్రస్తుత స్థితి, కేసు వాయిదాల సమాచారం కలెక్టర్ కి పూర్తిగా అందుబాటులో ఉంటాయి.దీనివలన, కలెక్టర్ కి కోర్టు కేసులు వివాదములలో పూర్తి స్థాయిలో పర్యవేక్షణకు, తన క్రింది అధికారులకు తక్షణ ఆదేశాలు, సూచనలు జారీ చేయడానికి పూర్తి ఆస్కారం ఉంటుంది. ఈ పోర్టల్ ద్వారా మరుసటి రోజు వాయిదా ఉన్న కోర్టు కేసుల వివరములు కూడా అందుబాటులో ఉండి తక్షణ చర్యలు తీసుకోవడానికి అవకాశంఉంటుంది. అలాగే ఎలాంటి జాప్యానికి / నిర్లక్ష్యానికి తావు లేకుండా అర్బన్ ల్యాండ్ సీలింగ్ కేసుల విషయంలో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండడా నికి ఈ 'ఈ కోర్టు -యూఎల్సీ ఆర్ఆర్ ' సహాయపడుతుంది.

## శ్రవణ్‌కుమార్ బెయిల్‌పై తీర్పు రిజర్వ్

**హైదరాబాద్,ఫిబ్రవరి7( వెలుతురు):**
ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఓ న్యూస్ ఛానల్ ఎండీ శ్రవణ్‌కుమార్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. చాలా మంది ముఖ్యమైన వ్యక్తుల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్‌కుమార్ హస్తం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌లో అతని పాత్రపై ఎఫ్ఎస్ఎల్ నివేదికలో అనేక విషయాలు ఉన్నాయన్నారు. శ్రవణ్‌కుమార్‌ను ప్రకటించబడ్డ నేరస్తుడిగా పరిగణించాలని, ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని పీపీ కోరారు. ఫోన్ ట్యాపింగ్‌తో శ్రవణ్‌కుమార్‌కు సంబంధం లేదని అతని తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తికాగా, తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది.

# మాదిగ అమరులకు పాలాభివందనం

- **వారి తల్లిదండ్రులకు పాదాభివందనం...**
- **మోత్కుపల్లి నర్సింలు మాజీ మంత్రివర్యులు**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు వర్గీకరణ విజయాన్ని అంకితం ఇస్తూ వారి కుటుంబ సభ్యులను శుక్రవారం రోజున మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎమ్మెస్ఎఫ్) మాజీ జాతీయ అధ్యక్షులు టిఎస్ జేఏసీ ఓయూ జెఏసి చైర్మన్ రుద్దవరం లింగస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, రిజర్వేషన్ పోరాట



సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకట్ మాదిగ, పాల్గొని మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా అమర వీరులు కీర్తిశేషులు పొన్నాల సురేందర్ మాదిగ, మహేష్ మాదిగల తల్లిదండ్రుల పాదాలను పాదాభివందనం చేశారు ఆబిడ్స్ సెంటర్లోని అమరవీరుల విగ్రహానికి పాలాభి షేకం చేసి ఘన నివాళి అర్పించారు. వర్గీకరణ పోరాటంలో గాంధీభవన్ ఘటనలో 2009న సురేందర్ మాదిగ, మహేష్ మాదిగ, దామోదర్ మాదిగలు వర్గీకరణ జరగాలి ఆ ఫలాలు మాదిగ మాదిగ కులాలు అనుభవించా లని ఏకైక లక్ష్యంతో వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా యుద్ధంలో నేలకొరిగారు వారి త్యాగ ఫలితమే నేటి వర్గీకరణ అని మోత్కుపల్లి నరసింహులు గారు కీర్తించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ 1.మాది అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని 2. పక్కా ఇండ్లు కట్టివ్వాలని 3.మాదిగల అమర వీరుల స్మృతి వనాన్ని హైదరాబాద్ ప్రత్యేకమైన స్థలంలో నిర్మించాలని 4.ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అనేకమంది ఉద్యమకారుల పైన ఉన్నటువంటి కేసులను అన్నింటిని వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో మాది అమరవీరుల కుటుంబాలను ఆదుకునే విధంగా మాదిగ యువకులు, ఉద్యోగులు మాదిగ



రాజకీయ నాయకులు వారి కుటుంబానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ ఆచారి కి అమరత్వానికి ఎంత ప్రాధాన్యత ఉందో మాదిగ దండోరా ఉద్యమంలో సురేందర్ మాదిగ ప్రాణత్యాగానికి అంతే విలువ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వీరి కుటుంబాలను చూస్తుంటే బాదేస్తుందని చేతికి వచ్చిన కొడుకులు చనిపోతే ఆ కుటుంబం మొత్తం శోకసముద్రంలో మునిగిపోయి ఇప్పటికీ వారిని గుర్తు చేసుకుంటూ పేదరికంలో కొట్టుమిట్టాడు తున్నారని వీరిని ఆదుకోవడానికి మాదిగ సమాజం ప్రభుత్వం ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ సగరపు ప్రసాద్, ఎర్రోళ్ల భూపాల్,కొల్లూరి వెంకట్,నక్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడారంగంలో రాణించాలి

- దేవరకొండ అడిషనల్ ఐపీఎస్ మౌనిక





**చింతపల్లి వెలుతురు ఫిబ్రవరి 07:**
సమాజంలోనీ విద్యార్థులతో పాటు యువత క్రీడా రంగంలో రాణించినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందని దేవరకొండ ఎస్పి మౌనిక అన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన యువతేజం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉన్నత స్థాయి కోసం కృషియాల్సిన అవసరం ఉందన్నారు. కబడ్డీ పోటీలలో 22 టీం సభ్యులు పాల్గొన్నారు. చింతపల్లి, కుర్మేడ్ ప్రశాంత్ పూరి తండా సభ్యులకు ఎంపిక చేసుకున్నారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎర్ర వెంకటయ్య మొదటి బహుమతి రూ. 5000, రెండవ బహుమతి పిల్లి వెంకన్న రూ.3000 జట్టు సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సీఐ నవీన్, తాసిల్దార్ రమాకాంత్ శర్మ, మండల ఎంపీడీవో సుజాత మండల విద్యాధికారి అంజయ్య, చింతపల్లి ఎస్సై యాదయ్య ప్రణవ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బూరుగు రవికుమార్, వివిధ విలేజి ప్రజాప్రతినిధులు మరియు నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న పత్రికా విలేకరులు



**వెలుతురు జిల్లా రిపోర్టర్ తొట్ల దయాకర్ గౌడ్ సూర్యాపేట ఫిబ్రవరి 7**
సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్, సీనియర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ ఊర వెంకన్న ల తండ్రిగారైన కీ?శే? ఊర అంజయ్య యాదవ్ గారి దశదినకర్మ సూర్యాపేటలో జే ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరై స్వర్గీయ ఊర అంజయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన గోల్డ్ మెడలిస్ట్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, సీనియర్ జర్నలిస్టులు తోట నరసయ్య, జే న్యూస్ ఛానల్ ఎడిటర్ తల్లాడ చందన్, ప్రజా సంగ్రామం వీరన్న నాయక్, ధ్వని తండ్రి వెంకటేష్ గౌడ్, అక్షిత బిక్షం రూథర్, జూనియర్ వైఎస్ఆర్ తదితరులు.

# మిషన్ పరివర్తన యువతేజం కార్యక్రమంలో కబడ్డీ టోర్నమెంట్



**చింతపల్లి వెలుతురు ఫిబ్రవరి 7:**
చింతపల్లి పోలీస్ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన యువ తేజం కార్యక్రమంలో కబడ్డీ టోర్నమెంట్ లో రిపోర్టర్లకు బహుమతి అందజేసిన నాంపల్లి సిఐ నవీన్ రెడ్డి చింతపల్లి ఎస్సై భీనముని యాదయ్య బహుమతి అందుకున్న వారు చింతపల్లి మండల వెలుతురు రిపోర్టర్ చీమల వెంకటేష్ యాదవ్.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఉజ్వల్ రెడ్డి

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఎస్.వి.కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ మరియు వాసవి ఫంక్షన్ హాల్ లో పలు వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలో వారితో పాటు జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దామరవంచ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

- హాస్పిటల్ లో చేరిన పలువురు విద్యార్థులు
- మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ గురుకులంలో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటన

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7:**
తెలంగాణ రాష్ట్రంలో మరో గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన దామరవంచ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు, అయితే ఈ సంఘటన రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ గురుకుల పాఠశాలలో జరిగింది, గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల ముగ్గురు విద్యార్థులకు వాంతులు, విరోచనాలు కావడంతో వారిని వెంటనే చికిత్స నిమిత్తం గుడూరులోని ప్రభుత్వ ఆస్పత్రికి



తరలింపు చేశారు, అక్కడ చికిత్స విద్యార్థులు పొందుతున్నారు , అయితే వారికి ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు, కాగా గురుకుల పాఠశాలలో జరిగిన ఘటనపై విద్యాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు, గురుకుల పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన చెందుతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు,

# నూతనకల్ మండల సమగ్ర అభివృద్ధికై పోరాడుదాం

- ఐ ఎఫ్ టీ యూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య



**వెలుతురు జిల్లా రిపోర్టర్ తోట్ల దయాకర్ గౌడ్ నూతనకల్ ఫిబ్రవరి 7**
ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన నూతనకల్ మండల అభివృద్ధికి తోడ్పడతాయని మండల ప్రజలు ఎంత ఆశించినా గానీ ఫలితాలు మాత్రం నిరాశే మిగిల్చాయని ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. ఈ సందర్భంగా గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలు అభివృద్ధి గురించి గొప్పలు చెప్పినవారు ఆచరణలో ఒక్క అడుగు ముందుకు వేయడం లేదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ప్రభుత్వాలను దుయ్యబట్టారు. ఇతర మండలాలతో పోల్చుకుంటే నూతనకల్ మండలం అభివృద్ధిలో చాలా వెనుకబడిందని వారు అన్నారు. గత ప్రభుత్వంలో మండలం అభివృద్ధి జరగలేదని మండల ప్రజలు అధిక మొత్తంలో కాంగ్రెస్ కు ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా కానీ మండల ప్రజల సమస్యలు అదేవిధంగా ఉన్నాయన్నారు . మండలం లో జన్నారెడ్డి ప్రతాపరెడ్డి వారసుల భూములకు సుమారు 1680 ఎకరాలు భూములను పేద ప్రజలకు పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ కాలువలను మెరుగుపరిచి మండల చివరి ఆయకట్ట వరకు నీరందించాలన్నారు. మండల కేంద్రంలో ఇంటర్ కళాశాల, గురుకుల, మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో డ్రైనేజీ కాలువలు, స్ట్రీట్ లైట్లు వేయాలని, గ్రంథాలయం కు సొంత బిల్డింగ్ నిర్మించాలని అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపైన బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని అన్నారు. మండల రైతాంగ చిరకాల కోరిక మినీ మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలో భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని , అడ్డగోలుగా జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా, బొగ్గు బట్టిల వ్యాపారాన్ని అరికట్టాలని, యువత మొత్తం మద్యానికి బానిసై మత్తుపదార్థాలకు బానిసై చెడిపోతున్నారని వాటిని కూడా నివారించాలని వారు డిమాండ్ చేశారు.

# రమాబాయి అంబేద్కర్ గొప్ప త్యాగమూర్తి

- పెరుమాల్ల ప్రమోద్ కుమార్
- అంబేద్కర్ చౌరస్తాలో ఘన నివాళులు



**మునుగోడు వెలుతురు ఫిబ్రవరి 07:**
జాతికోసం నలుగురు బిడ్డలను పోగొట్టుకున్న ఒక మహాతల్లి రమాబాయి అంబేద్కర్ అని పెరుమాల్ల ప్రమోద్ కుమార్ అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సతీమణి మాతా రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి సందర్భంగా మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో మాతా రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు..ఆమె సేవలను కొనియాడారు..ఈ సందర్భంగా పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ రమా బాయ్ అంబేద్కర్ ఒక దళిత నిరుపేద కుటుంబంలో జన్మించి, చిన్నప్పుడే వివాహం చేసుకొని,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చదువుకోవడానికి ఎన్నో కష్టాలు పడి కుటుంబ బారాని మోసి,బహుజన బిడ్డల భవిష్యత్ కోసం తన బిడ్డలను త్యాగం చేసిన త్యాగమూర్తి మాతా రామాబాయి అంబేద్కర్ అని గుర్తుకు తెచ్చారు. సామాజిక సమరత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి రమాబాయి అంబేద్కర్ అన్నారు. యువతీ యువకులు రమాబాయి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో పెరుమాల్ల ప్రమోద్ కుమార్,రెడ్డిమళ్ల యాదగిరి, ముచ్చపోతుల శ్రీకాంత్,నిరుడు సైదులు,బొల్లు సైదులు,పెరుమాల్ల ప్రణయ్ కుమార్,బెల్లపు బాల శివరాజ్,రెడ్డిమల్ల వెంకట్, బసనగ్ర రాము,జంగిలి నాగరాజు,గాలి జీవన్,బెల్లపు ప్రసాద్,ముచ్చపోతుల పవన్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కులగణన రిపోర్ట్ ను వ్యతిరేకిస్తూ పునఃసమీక్షించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి వినతిపత్రం సమర్పించిన బీసీ నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ వెలుతురు ఫిబ్రవరి 07:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సమగ్ర కులగణన రిపోర్ట్ ను వ్యతిరేకిస్తూ దీనిని పున: సమీక్షించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కులగణన సర్వే పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని కులగణ సమగ్రంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా ఎక్కడా జరగలేదని అన్నారు. బీసీల లెక్కను తక్కువ చేసి,అగ్రకులాల జనాభాను ఎక్కువ చూపారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం 42% రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించి ఇప్పుడేమో కాకమ్మ కథలు చెబుతూ పార్టీ పరంగా 42% రిజర్వేషన్లు మేము ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కులగణనలో జరిగిన తప్పులను సరిచేయాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు దోనేటి శేఖర్ నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# రాజేందర్ నగర్ ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్ సి. నారాయణ రెడ్డి








**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 7:**
శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా సీనియర్ విలేకరి కొండ్లే కృష్ణయ్య జన్మదిన వేడుకలు..

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు, జర్నలిస్టులు..



సూర్యాపేట వెలుతురు, **ఫిబ్రవరి 7:**
సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ విలేకరి,ఆర్యవైశ్య సంఘం ప్రముఖ నాయకులు, నీలగిరి వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కొండ్లే కృష్ణయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు, స్నేహితులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టులు,కృష్ణయ్య స్నేహితులు భారీ కేక్ ను కట్ చేసి శాలువాలు పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ నమ్ముకున్న వృత్తికి న్యాయం చేస్తూ జీవితంలో ముందుకు సాగుతున్న కృష్ణయ్య ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో తుల తుగాలని ఆకాంక్షించారు. నిజాలను నిర్భయంగా వెల్లడిస్తూ వాస్తవాలను ప్రజలకు అందించడంలో కృష్ణయ్య ముందుండి అందరి మన్ననలు పొందుతున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, మదూరి బ్రహ్మచారి, కొండ శ్రీనివాస్ రావు, కందుల నాగరాజు,దేవరగట్ల సతీష్, తండు వెంకటేష్ గౌడ్, మామిడి శ్రవణ్ కుమార్, మామిడి శంకర్, పడిసిరి వెంకట్, నాని, దేసోజు రవీంద్ర చారి, నరేందర్ లతో కృష్ణయ్య స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు బానోత్ రవి తండ్రి దశదినకర్మకు హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్



**గూడూరు వెలుతురు ఫిబ్రవరి 07:**
గూడూరు మండలం రేగడి తండ, ముచ్చర్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు బానోత్ రవి తండ్రి దశదినకర్మకు హాజరై వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ప్రమార్శించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో వారి వెంట సమ్మిగౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారు సామల నరసయ్య ఎర్రంశెట్టి అశోక్, బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, బిఎస్పీ జిల్లా ఇన్చార్జి దార ప్రసాద్ రావు, బిఎస్పీ జిల్లా కార్యదర్శి గుగులోత్ నరేష్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ లక్ష్మణ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, అడ్వకేట్ మోహన్ నాయక్, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పిర్ గైబ్ సాహెబ్ దర్గాను దర్శించుకున్న మాజీ జడ్పిటిసి భాస్కర్ బృందం

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలంల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన హాజరత్ పీర్ గైబ్ సాహెబ్ జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం న్యాల్కల్ మండల తాజా మాజీ జడ్పిటిసి బొడ భాస్కర్ బృందం పీర్ల దర్గాను దర్శించుకుని మొక్కులు చెల్లించి జియారత్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు భాస్కర్ మాట్లాడుతూ ప్రతి యేటా ఫిబ్రవరి మాసంలో వారం రోజుల పాటు నిర్వహించే పీర్ గైబ్ సాహెబ్ జాతర ఉత్సవాలు సంగారెడ్డి జిల్లాలోనే అత్యంత పేరు గాంచినదిగా పేర్కొన్నారు. అదే విధంగా ఆదివారం ఎడ్ల అంగడి, మంగళవారం జరిగే మల్లాయోధుల కుస్తీ పోటీలు ఎంతో ప్రత్యేకమైనవిగా ఉంటాయని ఆయన తెలిపారు. కావున నేటి నుండి ప్రారంభమయ్యే జాతర ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్నీ సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు యూనస్ ఖాన్, నాయకులు సంజీవ్, ప్రవీణ్, శ్రీనివాస్, సురేష్, అంజి, ముస్తఫా, సురేష్, ఇస్మాయిల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేపట్టిన కుల గణనపై బీజేపీ నాయకుల ఆగ్రహం

- రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన తప్పుల తడకగా ఉంది...
- సుధీర్ బండారి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార సహా కార్యదర్శి



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 07:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన తప్పుల తడకగా ఉందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార సహా కార్యదర్శి సుధీర్ బండారి అన్నారు. శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ....బీసీలను తక్కువ చేసి చూపారని ఆరోపించారు. కులాలు కేవలం హిందూ మతంలోనే వుంటాయి కానీ రాష్ట్ర ప్రభుత్వం బీసీ ముస్లిం లని కొత్త పదానికి సృష్టించి వారు 10% ఉన్నట్లు చెప్పడం వారిని బీసీలలో చేర్చడంకై కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బీసీ లకు కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ఎన్నో ఆశలు చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు వాటిని అమలు చేయాల్సిన సమయం లో సాకులు వెతుకుతుందని అన్నారు. ముస్లింలను బీసీ లు గా చూపిస్తూ వారికి రిజర్వేషన్ లు కల్పించాలనుకోవడం రాజ్యంగ ఉల్లంగన అని అన్నారు. ముస్లిం లను బీసీ లతో కలిపి రిజర్వేషన్ కల్పించడాన్ని బీసీ లు సహించరని అన్నారు. కావున కొత్త నాటకాలు మాని కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. లేనిచో ముస్లింలను బీసీ లలో కలిపే రాజ్యాంగ వ్యతిరేక విధానాలను మొత్తం బీసీ సమాజం వ్యతిరే కిస్తుందని తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరిచారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ పూరీ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు విశ్వనాథ్ యాదవ్, ఉప్పాల శ్రీకాంత్, వేణు కడికే, రాజు యాదవ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వెలిమెల గ్రామంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర

- ఆ తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలి : కాట శ్రీనివాస్ గౌడ్



**తెల్లాపూర్ వెలుతురు ఫిబ్రవరి 07:**
తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వేడుకలు ఘనంగా సాగాయి. ఈ ఉత్సవంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు.

# టిటిడి బోర్డు రద్దు చేయాలన్న పిటిషన్ కొట్టివేత

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7( వెలుతురు):**
తితిదే బోర్డును రద్దు చేయాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టుకొట్టివేసింది. తితిదే బోర్డు, తిరుపతి తొక్కిసలాట ఘటనపై రామచంద్ర యాదవ్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానం పర్యవేక్షణలో విచారణ జరగాలని, తొక్కిసలాట ఘటనలో పరిహారం పెంచాలని అందులో పేర్కొన్నారు. ఈ క్రమంలో సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. పిటిషన్‌లో పేర్కొన్న అంశాలపై ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడంలేదని పేర్కొంది. పిటిషన్‌పై విచారణకు నిరాకరించింది.

# తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సరికొత్త రికార్డు సృష్టించిన మేనేజర్ జీ.రామేశ్వర్ రెడ్డి

- రుణం కోసం వచ్చిన రైతుల పాలిట ఉత్తమ సేవలందిస్తున్న మేనేజర్
- సిబిల్ స్కోర్ ఉండి జీ.ఎస్.టి ఉన్న వ్యాపారులకు తక్షణ రుణ సదుపాయం

**తూప్రాన్, వెలుతురు ఫిబ్రవరి 07:**
తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ గా జీ.రామేశ్వర్ రెడ్డి గత ఆరు నెలల క్రితం అంటే 2024 ఆగస్టు 2వ,తేది న బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బ్యాంక్ లో సరికొత్త రికార్డు సృష్టించి రైతుల దగ్గరికి మేనేజర్ వెళ్లి మెరుగైన వ్యవసాయం కోసం, అధిక దిగుబడి కోసం పెట్టుబడి కోసం రుణం తీసుకుని ఆర్థికంగా పురోగతి సాధించాలని రైతులను చైతన్య పరుస్తూ ఊరూరూ, ఇంటింటికీ తిరిగి బ్యాంక్ ఖాతాదారులు నా బంధువులే, బ్యాంక్ వినియోగదారులందరు మా కుటుంబ సభ్యులే అని వినూత్నంగా పరిచయాలు పెంచుకుంటున్నాడు. గతంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు వెళ్లాలంటే గంటల తరబడి క్యూలో నిలబడి స్పృహ తప్పి కింద పడిపోయిన సంఘటనలు కోకొల్లలు. నేడు రండి అన్నింటికీ నేనున్నా అంటూ కొత్త మేనేజర్ సరికొత్త అధ్యాయం కు తెర లేపాడు. బ్యాంక్ ఉందే మీకోసం అంటూ పాతవి క్లోజ్ చేసి కొత్త రుణాలు ఇవ్వడంతో తిరిగి ప్రతినిత్యం కలకల లాడుతుంది. కావాలంటే మీరు వచ్చి పరిక్షించుకోండి అంటూ సవాల్ విసురుతున్నారు. దీనితో పాత కస్టమర్లను సైతం ఆహ్వానించడం తో అందరూ ఇక్కడి మార్పు గురించి తెల్సుకుని రావడం మొదలు పెట్టారు. రుణ మాఫీ పోగా మిగితా డబ్బులు చెల్లించి అధిక రుణం తీసుకుని బాగుపడాలని రైతులకు హితబోధ చేస్తున్నాడు. రుణం కోసం వచ్చిన రైతుల పాలిట ఉత్తమ సేవలందిస్తు ప్రతి ఒక్కరినీ పేరుపెట్టి పిలిచి మరీ అక్కున చేర్చుకుని వారి బాగోగులు అడిగి తెలుసుకుంటున్నారు.సిబిల్ స్కోర్ ఉండి జీ.ఎస్.టి ఉన్న వ్యాపారులకు తక్షణ రుణ సదుపాయం అందజేయడానికి కావల్సిన డాక్యుమెంట్లు, లీగల్ ఒపినియన్, వాల్యుయేషన్ చేయించి 10 లక్షల నుండీ కోటి రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. గతంలో కాకుండా ఎవరికి అప్పు డబ్బులు కావాలన్న నేరుగా తనను కల్వవచ్చని





తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జీ. రామేశ్వర్ రెడ్డి రాకతో మార్పు మొదలైంది. వ్యవసాయ రైతు కమర్షియల్, వర్తక, వ్యాపార వాణిజ్య విభాగాలకు రుణ సదుపాయం ఉంది రండని ఆహ్వానిస్తున్న మేనేజర్

సూచించారు. బ్యాంక్ లో గత కొంత కాలంగా సిబ్బంది పనితీరు మెరుగుపడుతుందనీ పేర్కొన్నారు. బ్యాంక్ ఖాతాదారులు ఇక పై ఏ పని పై వచ్చిన ఆలస్యం జరుగకుండా త్వరితగతిన పనులు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇక వినియోగదారులకు అంకితం చేసి జవాబుదారీతనం పెంచామని రిసివింగ్ పద్ధతి లో చాలా మార్పులు చేసి ఉత్తమ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 4ఎకరాల పైన వ్యవసాయ భూమి ఉన్న రైతులకు ఎకరాకు 2లక్షల రుణ సదుపాయం ఇస్తున్నట్లు తెలిపారు. తమ బ్యాంక్ ద్వార 5లక్షల నుండీ 50కోట్ల వరకు మార్టిగేజ్ కింద ఆరు నెలలు కు ఒకసారి, యాడాధికి ఒకసారి మిత్తీ కట్టే వెసులుబాటు ఉంటుంది అని తెలిపారు. కిసాన్ సమృద్ధి యోజన కే.ఎస్.అర్ ద్వార వ్యవసాయ నగదు క్రెడిట్ కనీసం 5లక్షలు, గరిష్టం 50 కోట్లు ఉంటుందని ఆయన అన్నారు. ఏదైనా పంట కు ఎండ్ టూ ఎండ్ వ్యవసాయం యొక్క వాస్తవిక వ్యయంపై రుణ పరిమాణం ఆధారపడి ఉంటుంది అని అన్నారు. రుణం మంజూరు చేయబడిన పంటల కోత మరియు మార్కెటింగ్ వ్యవధి ప్రకారం తిరిగి చెల్లింపు వ్యవది నిర్ణయించబ్డుతుందని తెలిపారు. కొలెటరల్ స్థిరాస్తి వ్యవసాయ భూమి తనఖా రూపంలో సర్ఫేస్ నిబంధనలకు అనుగుణంగా ఉన్న సెక్యూరిటీ, ఇతర ఆమోదయోగ్యమైన లిక్విడ్ సెక్యూరిటీ రూపంలో కోలేటరాల్ సెక్యూరిటీ ఇవ్వాల్సి ఉంటుంది అని తెలిపారు. భారత ప్రభుత్వం యొక్క చొరవ, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన భారతదేశంలోని రైతుల జీవితాన్ని మెరుగుపరిచేందుకు పనిచేస్తుందన్నారు. ఈ పథకం కింద రైతులకు కనీస ఆదాయ మద్దతుగా సంవత్సరానికి రూ. 6,000 లభిస్తుంది. వ్యవసాయ భూమి ఉన్న అన్ని భూస్వామ్య రైతు కుటుంబాలకు పిఎం-కిసాన్ ద్వారా ఆదాయ మద్దతు ఇవ్వబడుతుందన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కోసం అర్హత ప్రమాణాలు ఈ కార్యక్రమం కింద అన్ని భూయజమాని రైతు కుటుంబాలు రివార్డులు పొందడానికి అర్హులు అని తెలిపారు. పథకం ప్రమాణాల ప్రకారం, భూమి యజమాని రైతు కుటుంబం అంటే సంబంధిత భూ రికార్డుల ప్రకారం సాగు భూమిని కలిగి ఉన్న భర్త, భార్య మరియు మైనర్ పిల్లలు ఉన్న కుటుంబం అని అన్నారు. ప్రస్తుత భూ యాజమాన్య నిర్మాణాన్ని ఉపయోగించి లబ్ధిదారులను నిర్ణయిస్తామన్నారు. ఏది ఏమైనప్పటికీ తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయ, కమర్షియల్ బ్యాంక్ లో తన రాకతో మార్పు మొదలైందని చెపుతూ రుణం అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ సందర్శించి బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోని సహకరించాలని కోరారు. వ్యవసాయ రుణం, కమర్షియల్ లోన్, కార్ లోన్, హౌజింగ్ లోన్ మీ మీ అవసరాలకు అనుగుణంగా త్వరితగతిన రుణ సదుపాయం అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము మరి మీరు రుణం పొందడానికి సిద్ధం కండి అని తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జీ.రామేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ నూతన కమిటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన "కాట దంపతులు"







**బీరంగూడ వెలుతురు ఫిబ్రవరి 07:**
అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ నూతనంగా ఏర్పాటైన సందర్భంగా దేవాలయ కమిటీ ఛైర్మన్ బి సుధాకర్ యాదవ్ గారికి, డైరెక్టర్స్ అరుణ దేవి, నిమ్మలదండు శ్రీలత, ఆశగారి లక్ష్మణ్, చెన్నపల్లి చంద్రశేఖర్, గోక మైపాల్ రెడ్డి, కుమ్మరి మహేష్ కుమార్, కుంచం ఎల్లయ్య, అల్వర్తి మల్లేష్, తొర్తి లక్ష్మీకాంత్ రావు, బోయిని పెద్దులు, జనుముల శ్రీనివాస్, దీపక్ గౌడ్, గొల్ల మల్లేష్ గార్లకు శుభాకాంక్షలు తెలిపి వారిని సన్మానించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్

# దేశానికి మార్గదర్శిగా రాష్ట్ర కుల గణన సర్వే : మంత్రి ప్రభాకర్

- హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం

( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7:**
తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఒక మార్గదర్శకంగా ఉండే విధంగా కుల సర్వే చేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, 1931 ఆంగ్లేయుల కాలంలో జరిగిన కులాల సర్వే తిరిగి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా నాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తర్వాత కుల సర్వే చేస్తామని చెప్పారని మంత్రి తెలిపారు, తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సహచర క్యాబినెట్ మంత్రులు ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ పక్షాన నిర్ణయం తీసుకొని ఫిబ్రవరి 4 ,2024 కేబినెట్ లో తీర్మాన చేసుకొని , ఫిబ్రవరి 16 ,2024 న హుస్నాబాద్ బిడ్డగా బలహీన వర్గాల శాఖ మంత్రిగా శాసన సభ లో తీర్మానం ప్రవేశ పెట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,నిర్ణయం నుండి నివేదిక వరకు మళ్ళీ ఫిబ్రవరి 4 ,2025 సంవత్సరం కాలం లోపు నివేదికను ప్లానింగ్ డిపార్ట్మెంట్ ద్వారా ఈ నివేదికను తీసుకుందని మంత్రి చెప్పారు,బలహీన వర్గాల శాఖ మంత్రిగా నేను ప్రత్యక్ష భాగస్వామిని.క్యాబినెట్ నిర్ణయాలు ,ప్రభుత్వం జీవో ఇచ్చి ప్లానింగ్ బోర్డుతో సర్వే చేపించాలని సిఎస్ ,ఇతర అధికారులు అనేక సమావేశాలు నిర్వహించామన్నారు, ప్లానింగ్ బోర్డు సర్వే చేయడానికి పర్యవేక్షణ ,సమాచార సేకరణ కు 150ఇళ్లకుఒకగ్రూపింగ్ ,పర్యవేక్షకులు, ఒక సుపర్వైజర్ ,రాష్ట్ర స్థాయిలో మానిటరింగ్ చేయడానికి సందీప్ సుల్తనీయ ,హైదారాబాద్ కలెక్టర్ పర్యవేక్షించామని తెలిపారు, లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులు సమాచార సేకరణ చేశారు. కోటి 12 లక్షల ఇళ్లు తిరిగి సర్వే



నిర్వహించారు.దీనిపై శాసన సభ లో చర్చకు పెడితే కుల సర్వే పై సమాచారం ఇచ్చినవారు మాట్లాడితే అర్థం ఉంటుందన్నారు, కేసీఆర్ ,కేటీఆర్ ,హరీష్ రావు మీరు సమాచారం ఇవ్వలేదని ఎందుకు ఇవ్వ లేదని ప్రశ్నించారు,మీరు సభ నుండి నిరసన అంటూవాకౌట్ చేశారు.మీరు బలహీన వర్గాల మీద ఏం హక్కు ఉంది.కనీసం న్యాయం చేయలేని వారు మీకు ఏం హక్కు ఉంది.నేను కూడా ఇస్పాదర్ అంటే ఈటెల రాజేందర్ ని మెడలు పట్టుకొని బయటకు పంపించారని మంత్రి పొన్నం గుర్తు చేశారు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ ,ప్రతిపక్ష నేత కేసీఆర్ ఉపపక్ష నాయకులు హరీష్ రావు ఒక పదవి అయినా మరి బీసీ లకు ఇచ్చారా ఎస్సి లకు ఇచ్చారా..? అంటూ మంత్రి పొన్నం ప్రశ్నించారు,బీజేపీ ముఖ్యమంత్రి బీసీ నీ చేస్తా అంది,ఆఖరుకు శాసన సభ పక్ష నాయకుడిని కూడా రెడ్డి ని చేశారు.నిన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విభజన మంచి సంప్రదాయం కాదంటారు,దేశంలో మతం పేరు మీద విధ్వంసాలు సృష్టించి ఓట్లు రాజకీయాలు వాడుకుంటుంది మీరు రామాలయం నిర్మిస్తే తప్పు లేదు,అందరూ చందాలు ఇచ్చారు.రామాలయాన్ని ఎన్నికల కొరకు వాడుకుంటారు.మీకు బలహీన వర్గాల గురించి మాట్లాడే అర్హత లేదని మంత్రి అన్నారు, బీసీ మేదావులు సంఘాలు , విద్యావంతులు తో ఇప్పటికే మాట్లాడ.హైదారాబాద్ వెళ్లిన తరువాత కలుస్తా.1931 లో ఈ కుల సర్వే జరిగిందన్నారు,2011 లో జనాభా లెక్కలు జరిగాయి.2021 లో కరోనా వల్ల జరగాల్సింది.ఇప్పుడు జనాభా లెక్కల్లో బీసీ ల లెక్కలు తీయాలని అంటున్న రాహుల్ గాంధీ చెప్తే మీ కులం ఏంది అని అడుగుతున్నారు,50 శాతం రిజర్వేషన్ లు అడ్డు ఉంది.దానిని కూడా ఎత్తివేస్తమని రాహుల్ గాంధీ అంటున్నారు.ఎవరెంతో వారికంత న్యాయం జరుగుతుంది,56 శాతం బీసీ ల లెక్క తేలింది.దానికి ఒక రోడ్ మ్యాప్ తీసుకొని ,సబ్ ప్లాన్ అడుగుతమా, నిధులు కేటాయించుకుని అడుగుతామా. ఉపాధి శిక్షణ అడుగుతామా ఇప్పటి వరకు కుల సర్వే నే జరగలేదు.తక్కువ చూపెడితే ఎవరికి లాభం ఉంటుందని మంత్రి అన్నారు,ఇప్పటిదాకా అంకెలు లేవు.ఇప్పుడు అంకెలు వచ్చాయి. మీరు సమగ్ర కుటుంబ సర్వే అసెంబ్లీ లో పెట్టరా.క్యాబినెట్ లో పెట్టరా.కేసీఆర్ ఇంటికే పరిమితమైన సర్వే.ఒక్కరోజులో సర్వే చేసి.దాని నివేదిక ఏమైందని ప్రశ్నించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మేము ప్రభుత్వ ఉద్యోగులతో సర్వే చేసి సమాచారం సెకరించాం ,ఎదుటి పార్టీ వాళ్ళ దగ్గరకు వెళ్లి ధర్నా చేయండి, మొన్నటి దాకా బీసీ సంఘాలు మేదావులు కుల సర్వే ఎప్పుడు చేస్తారు అని ధర్నాలు చేశారు. కుల సర్వే జరిగేటప్పుడు ఎక్కడున్నారు.మీకున్న అనుమానాలు ఏమున్నాయో చెప్పండి.నేను క్లారిటీ ఇస్తామని చెప్పారు,కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు బీసీ లకు పై హక్కు లేదు .ఇప్పుడు లేదు.కేసీఆర్ కుల సర్వే చేస్తామంటే వద్దన్నమా...? ఎంబీసీ లకు వెయ్యి కోట్లు ఇస్తామని 10 కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు,ఇది ప్రారంభం. విజయవంతంగా నడపడానికి నాయకత్వం వహించండి. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా చేయాలనే కార్యక్రమంలో తెలంగాణ రోల్ మోడల్ అని మంత్రి తెలిపారు, 56 శాతం బీసీ లకు రోడ్ మ్యాప్ చేయడానికి సిద్ధం,ఆ దిశగా కార్యాచరణ జరపాలి. వితండవాదం.మేం సర్వులకు వ్యతిరేకం కాదంటున్న బీజేపీ నేతలు బీజేపీ దేశ వ్యాప్తంగా సర్వే చేయాలని మీ నాయకులను డిమాండ్ చేయండి.శాస్త్రీయంగా ,చట్టబద్ధంగా లక్షమంది ప్రభుత్వ ఉద్యోగులు సమాచారాన్ని సేకరించారు. నిర్ణయం నుండి నివేదిక వరకు మా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు,

## కీలక వడ్డీరేట్లపై ఆర్‌బిఐ సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి..)

ముంబై,ఫిబ్రవరి7( వెలుతురు):

విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఎట్టకేలకు సవరించింది. రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. వడ్డీ రేట్లను సవరించడం రెండేళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచుతూ వస్తోంది. దాదాపు ఐదేళ్ల తర్వాత రెపో రేటును తగ్గించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. చివరగా కొవిడ్ పరిణామాలతో 2020 మే నెలలో రెపో రేటును 40 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బీఐ తగ్గించింది. ఆ తర్వాత రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో వడ్డీ రేట్లను పెంచే పక్రియను ప్రారంభించింది. అనంతరం 2023 మే నెల నుంచి కీలక రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చిన కేంద్ర బ్యాంకు.. తాజాగా 25 బేసిస్ పాయింట్లను తగ్గించింది. ఈ తగ్గింపుతో గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ఆర్‌బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహించిన తొలి పరపతి విధాన సమీక్ష ఇది. ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంలోని కీలక అంశాలు ఇలావున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసే 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.4శాతం ఉంటుందని కేంద్ర బ్యాంకు అంచనా వేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వృద్ధి రేటు 6.7శాతం, రెండో త్రైమాసికంలో 7శాతం, మూడో క్వార్టర్‌లో 6.5శాతం, నాలుగో త్రైమాసికంలో 6.5శాతం ఉండొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.8శాతంగా ఉండొచ్చు. ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చు. 2025-26లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.2శాతంగా నమోదవ్వొచ్చు. కమర్షియల్ బ్యాంకుల ఆర్థిక స్థితి మెరుగ్గా ఉంది. బ్యాంకుల వద్ద సరిపడా ద్రవ్యలభ్యత ఉంది.

## కెటిఆర్‌కు నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ ఆహ్వానం

- బిజినెస్ కాన్ఫరెన్స్ సదస్సులో ప్రసంగించే ఛాన్స్



హైదరాబాద్,ఫిబ్రవరి7( వెలుతురు):

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలోని ఇల్లినాయ్‌లోని ఇవాన్ స్టన్‌లోని ప్రతిష్ఠాత్మక నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీలో ఏప్రిల్ 19వ తేదీన కెల్లాగ్ ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్-2025 జరగనుంది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించాలని కేటీఆర్‌కు కేఐబీసీ వైస్ ప్రెసిడెంట్ చెనాక్షా గోరెంట్ల లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ పదేళ్లలో రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దిన తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు.. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ వంటి వినూత్న ఆలోచనలతో తెలంగాణలో సరికొత్త స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందిందన్నారు. ఇది దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని చెనాక్షా గోరంట్ల గుర్తు చేశారు. ప్రపంచ ఇన్నోవేషన్ హబ్‌గా హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు సాధించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని వివరించారు. అలాగే తెలంగాణ వేదికగా భారత్‌లో పెరిగిన ఈ స్టార్టప్ ఎకో సిస్టమ్ గురించే కాకుండా.. సాంకేతిక రంగంలో వస్తున్న ఈ విప్లవాత్మక మార్పుల గురించి మరింత తెలుసుకోవాలని అమెరికాలోని బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారని ఈ లేఖలో చెనాక్షా గోరంట్ల తెలిపారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టేలా వారిని కేటీఆర్ మెప్పించి ఒప్పించిన తీరు అందరికీ ఆదర్శమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ డిజిటల్ యుగంలో యువతకు హైదరాబాద్‌ను ఉపాధి అవకాశాల గనిగా తీర్చిదిద్దడం అద్భుతమని అభివర్ణించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా దశాబ్ద కాలంలో రూపొందించిన ప్రణాళికలు, సాధించిన విజయాల తాలూకా అనుభవాలను విద్యార్థులకు వివరించాలని ఆ లేఖలో కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. సుస్థిర అభివృద్ధికి ఎలా.. పునాదులు వేయాలో, పరిపాలనలో సాంకేతికతను జోడించి, మెరుపు వేగంతో ఎలా మెరుగైన ఫలితాలు సాధించాలో తమ యూనివర్సిటీ విద్యార్థులకు సూచనలు చేయాలని కోరారు.. కేవలం తమ విద్యార్థులకే కాకుండా, సదస్సుకు హాజరయ్యే యువ పారిశ్రామికవేత్తల్లో కూడా కేటీఆర్ ప్రసంగం స్ఫూర్తి నింపడం ఖాయమని చెనాక్షా గోరంట్ల ధీమా వ్యక్తం చేశారు.

## ఇన్ఫోసిస్ సంచలన నిర్ణయం

- 400 మంది ట్రైనీలకు లేఆఫ్ ప్రకటన

బెంగళూరు,ఫిబ్రవరి7( వెలుతురు):

ఫ్రెషర్ల నియామకాల విషయంలో ఆ మధ్య తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఇన్ఫోసిస్ ఎట్టకేలకు గతేడాది వారిని విధుల్లోకి తీసుకుంది. అయితే, ఇందులో కొంతమందికి సంస్థ తాజాగా ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది. కర్ణాటకలోని మైసూరు క్యాంపస్‌లో దాదాపు 400 మంది ట్రైనీలకు లేఆఫ్‌లు ప్రకటించినట్లు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. వరుస ఎవాల్యుయేషన్ పరీక్షల్లో విఫలమవడంతో వారిని తొలగించినట్లు తెలుస్తోంది. గతేడాది అక్టోబర్‌లో ట్రైనీలుగా చేరిన వారిలో సగం మందిపై వేటు పడినట్లు సమాచారం. వరుసగా మూడు ఎవాల్యుయేషన్ పరీక్షల్లో ఫెయిల్ అయిన వారిని తొలగిస్తున్నారట. ట్రైనీలను బ్యాచ్‌ల వారీగా పిలిచి వారితో 'మ్యూచువల్ సెపరేషన్' లెటర్లపై సంతకాలు చేయించుకుంటున్నట్లు సదరు కథనాలు తెలిపాయి. అయితే, దీనిపై ఇన్ఫోసిస్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 'ఇది చాలా అన్యాయం. మేం ఫెయిల్ అవ్వాలనే ఉద్దేశంతోనే ఆ పరీక్షలను చాలా కఠినంగా పెట్టారు. ఇప్పుడు మా భవిష్యత్తు కష్టంగా మారింది' అని ఉద్వాసనకు గురైన ఓ ట్రైనీ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల్లోపు ట్రైనీలంతా క్యాంపస్‌ను వీడాలని అల్టిమేటం జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలపై నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయిస్ సెనెట్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై కార్మిక శాఖకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపింది. 2022-23 నియామక ప్రక్రియలో భాగంగా 2000 మంది ఫ్రెషర్లను ఇన్ఫోసిస్ ఎంపిక చేసింది. సిస్టమ్ ఇంజినీర్, డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజినీర్ తదితర పోస్టులకు ఎంపిక చేస్తూ, వారికి అదే ఏడాది ఆఫర్ లెటర్లు ఇచ్చింది. వారంతా 2022 బ్యాచ్ ఉత్తీర్ణులు. అన్ని రకాల పరీక్షలను పూర్తి చేసినా వీరిని విధుల్లోకి తీసుకోవడంలో మాత్రం ఆలస్యం చేస్తూ వచ్చారు. దీంతో కంపెనీపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పాటు కార్మిక శాఖ వద్ద ఫిర్యాదు సైతం నమోదైంది. ఈ క్రమంలో రెండేళ్లు ఆలస్యంగా 2024 ఏప్రిల్‌లో వారిని ఉద్యోగాల్లోకి తీసుకుంది.

# నామినేషన్ దాఖలు చేసిన బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

- విద్యావంతుల, పట్టభద్రుల హక్కుల కోసం పోరాడుతా.. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా....
- పట్టభద్రులను బి ఆర్ ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మోసం చేశాయి..
- నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన పేరుతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు చేసిన నష్టాన్ని పట్టభద్రులు గుర్తుపెట్టుకోవాలి..
- బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి....



కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 07:

కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీబిజెపి అభ్యర్థి అంజిరెడ్డి శుక్రవారంరోజున కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా నిరుద్యోగులు, పట్టభద్రులు గత బి ఆర్ ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి మోసపూరిత వాగ్దానాలకు బలయ్యారన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన పేరుతో రెండు పార్టీలు నిరుద్యోగ పట్టభద్రులకు తీవ్ర నష్టం చేశాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా తాత్కాలిక హామీలతో ఆకర్షించి రెండు పార్టీలు పట్టభద్రులను తీవ్రంగా మోసగించాయన్నారు. ఈ ఎన్నికలు విద్యావంతులైన ఓటర్లకే కాకుండా రాష్ట్ర భవిష్యత్తు కూడా కీలకమన్నారు. ఎందుకంటే ఏడాది కింద ప్రతి నెల నిరుద్యోగ భృతి ప్రతి నెల రూ.4000 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ , నేటికీ ఏ ఒక్కరికి ఇవ్వలేదని , నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో ఓట్లు వేస్తే నిరుద్యోగ పట్టబద్రులు ఉజ్వల భవిష్యత్తును నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే నిరుద్యోగ పట్టభద్రులకు లోగడ జరిగిన అనుభవాలను, నష్టాలను దృష్టిలో ఉంచుకొని, కాంగ్రెస్ బిఆర్ఎస్ ల మోసాలను గ్రహించి , బిజెపికి ఈ ఎన్నికల్లో ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. విద్యావంతుల, పట్టభద్రుల గొంతుకనై వారి సమస్యల పరిష్కారం కృషి చేస్తానని , బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటుతో తనను గెలిపించి అంజిరెడ్డి ఈ సందర్భంగా కోరారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ నాంపల్లి శ్రీనివాస్, వైద రామానుజ%శీ%, గాజుల స్వప్న, మామిడి చైతన్య , నాగసముద్రం ప్రవీణ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, ఈసంపల్లి మహేష్ ,రాగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపుతో ఊరట

- గృహరుణ వినియోగదారులకు తగ్గనున్న ఇంఎంఐ

ముంబై,ఫిబ్రవరి7( వెలుతురు):

గృహ రుణ వినియోగదారులకు ఎట్టకేలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. రెపోరేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో దాని ప్రభావం గృహరుణదారులకు ఊరట కలిగించనుంది. ద్రవ్యోల్బణాన్ని దృష్టిలోపెట్టకుంటూనే వృద్ధికి ఊతం ఇవ్వాలన్న ఉద్దేశంతో 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. దీనికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో రెపోరేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గింది. ఐదేళ్ల నుంచి వడ్డీ రేట్లు పెరగడం తప్ప.. తగ్గడం చూడని హోమ్‌లోన్ కస్టమర్లకు ఇది ఊరట కల్పించే అంశమనే చెప్పాలి. ఆ మేరకు ఈఎంఐ తగ్గనుంది. ఆర్‌బీఐ తగ్గించిన రెపో రేటు పావు శాతమే అయినప్పటికీ గృహరుణ వినియోగదారులు నెలవారీ చెల్లించే ఈఎంఐలో చాలావరకు తేడా కనిపిస్తుంది. ఉదాహరణకు 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకుంటే... 9 శాతం వడ్డీ అనుకుంటే నెలకు రూ.44,986 చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఆ మొత్తం రూ.44,186కు తగ్గనుంది. అంటే దాదాపు నెలకు రూ.800 ఆదా అవుతుంది. గృహరుణం తీరడానికి ఇంకా పదేళ్ల సమయం




ఉందనుకుంటే 120 నెలలకు రూ.800 చొప్పున దాదాపు రూ.96వేల వరకు మిగులుతుంది. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణ గ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోమని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. పై ఉదాహరణనే మళ్లీ తీసుకుంటే.. రూ.50 లక్షల రుణంపై 9 శాతం వడ్డీ రేటు కింద 20 ఏళ్లకు 57.96 లక్షలు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో 8.75 శాతం వడ్డీ తగ్గినప్పుడు ఈఎంఐని స్థిరంగా కొనసాగిస్తే.. దాదాపు 10 నెలల గడువు తగ్గుతుంది. దీంతో వడ్డీ మొత్తం 53.6 లక్షలకు తగ్గుతుంది. తద్వారా రూ.4 లక్షలపైనే ఆదా అవుతుంది. కాబట్టి రుణ కాల్యవధి ఆప్షన్‌ను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. 2025 బడ్జెట్ తర్వాత రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో 6.50 ఉన్న రెపో రేటు 6.25శాతంకి తగ్గింది. ఇది గృహ రుణ గ్రహీతలకు ఉపశమనంగా ఉంటుంది. వడ్డీ రేట్లు, ఈఎంఐలు తగ్గేందుకు అవకాశం ఉంటుంది. ఫ్లోటింగ్ రేట్ లోన్ల కింద ఉన్న రుణగ్రహీతలు తక్కువ వడ్డీ రేట్ల నుండి ప్రయోజనం పొందుతారు. బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఈ రేటు తగ్గింపు ప్రయోజనాలను రుణగ్రహీతలకు పూర్తిగా ప్రసారం చేయడానికి కొంత సమయం పట్టవచ్చు, ఇది వారి పాలసీలపై ఆధారపడి ఉంటుంది. తక్కువ రుణ వ్యయాలు రియల్ ఎస్టేట్ మార్కెట్లో గృహ రుణాలకు డిమాండ్‌ను పెంచుతాయని, గృహనిర్మాణాన్ని మరింత సరసమైనదిగా మారుస్తుందని, రంగ వృద్ధిని ఉత్తేజపరుస్తుందని భావిస్తున్నారు. ఇది గృహ కొనుగోలుదారులు, డెవలపర్‌లకు సానుకూల పరిణామం, ఇది అమ్మకాలు పెరగడానికి, కొత్త ప్రాజెక్టు ప్రారంభాలకు దారితీస్తుంది.

# బడ్జెట్ ప్రతిపాదనలను తిరస్కరిద్దాం

- ప్రజలకు వామపక్ష పార్టీల ఉమ్మడి పిలుపు
- 14 నుంచి నిరసన కార్యక్రమాల ఆందోళనలు

అమరావతి,ఫిబ్రవరి7( వెలుతురు):


కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలను ప్రజలు తిరస్కరించాలని వామపక్ష పార్టీలు కోరాయి. ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు దేశవ్యాపితంగా విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చాయి. ఆలిండియా వామపక్ష పార్టీల పిలుపు మేరకు రాష్ట్రంలో కూడా ఈనెల 14 నుండి 20 వరకు నిరసనలు తెలియజేయాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. జిల్లా కేంద్రాలలో వీలునుబట్టి ధర్నాలు, నిరసనలు ప్రదర్శనలు, రౌండ్‌టేబుల్ సమావేశాలు జరిపి నిరసన తెలపాలని కోరుతున్నాయి.ప్రజల్లో కొనుగోలు శక్తి కుచించుకుపోయినందున ఆర్థిక వ్యవస్థలో తగ్గిన డిమాండ్ సమస్యను పరిష్కరించడానికి బదులు అందుకు విరుద్ధంగా మోడీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇవ్వడం, ఖర్చుల్లో కోత పెట్టడం గర్హనీయం. నిరుద్యోగ సమస్యను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించింది. ఆహార సబ్సిడీలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమంపై పెట్టిన ఖర్చు గత ఏడాదికంటే బాగా తగ్గిపోయింది. అవసరం ఉన్నప్పటికీ ఉపాధిహామీ పథకానికి నిధులు అదనంగా కేటాయించలేదు. ధరల పెరుగుదల, జిఎస్టీ పెంపుదలతో అనేక ఇబ్బందులు పడుతున్న కార్మికవర్గాన్ని ఈ బ్జడెట్ విస్మరించింది. ఈ ప్రజా వ్యతిరేక బ్జడెట్‌ను వ్యతిరేకిస్తూ ఈ క్రింది ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించాలి. వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన ముసాయిదాను ఉపసంహరించాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ ద్వారా చేపట్టే ప్రభుత్వరంగ ప్రైవేటీకరణ చర్యలను, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు రంగానికి బదలాయించడాన్ని ఆపాలి. బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డిఐలను ఉపసంహరించాలి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయింపులను 50 శాతం పెంచాలి. పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని కూడా ప్రవేశపెట్టాలి. వృద్ధాప్యపు పెన్షన్లు, ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాల కోసం కేంద్ర కేటాయింపులు పెంచాలి. ఆరోగ్య రంగ కేటాయింపులను జిడిపిలో 3శాతానికి పెంచాలి. విద్యా రంగానికి జిడిపిలో ఆరు శాతానికి కేటాయింపులు పెంచాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆహార సబ్సిడీని పెంచాలి. ఎస్సి, ఎస్టీ రంగాలకు, మహిళా, శిశు సంక్షేమానికి కేటాయింపులను గణనీయంగా పెంచాలి. వీటిల్లో ఐసిడిఎస్‌కు కూడా కేటాయింపులు పెరగాలి. అలాగే స్కీమ్ వర్కర్లకు ఇచ్చే గౌరవ వేతనాల్లో కేంద్రం వాటాను పెంచాలి. రాష్ట్రాలకు నిధుల బదిలీని పెంచాలి. అలాగే కేంద్ర ప్రాయోజిత పథకాలకు కూడా నిధులను గణనీయంగా పెంచాలి. రాష్ట్రాలతో పంచుకునే విభాగంలో చేర్చని పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులను, సర్‌చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు ఏపీ వామపక్షపార్టీల కార్యర్శులు సిపిఐ (యం) రాష్ట్ర వి. శ్రీనివాసరావు), సిపిఐ : కె. రామకృష్ణ, సిపిఐ (యంఎల్) న్యూ డెమోక్రసీ : పి. ప్రసాద్, సిపిఐ (యంఎల్ ) : జాస్తి కిశోర్ బాబు, యంసిపిఐ(యు) : కటం నాగభూషణం, సిపిఐ (యంఎల్ ) లిబరేషన్ : బి. బంగారరావు, ఎస్ యు సి ఐ (సి) : బి. ఎస్. అమర్నాథ్, ఫార్వర్డ్ బ్లాక్ :పి. వి. సుందరరామరాజు, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ : జానకి రాములు సంయుక్తంగా ప్రకటనను విడుదల చేశారు.

## మంగళగిరి ఎయిమ్స్‌కు పూర్తి సౌకర్యాలు

- మంత్రిని కలిసిన మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్

అమరావతి,ఫిబ్రవరి 7( వెలుతురు):

ప్రతిష్టాత్మక మంగళగిరి ఎయిమ్స్‌ను దేశంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలందిస్తుందని తనను కలిసిన నూతన ఎయిమ్స్ డైరెక్టర్ ఆచార్య అహంతేమ్ శాంతాసింగ్ కు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. శుక్రవారంనాడు వెలగపూడి ఏపి సచివాలయంలో మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భౌగోళికంగా మంగళగిరిలోని సుందరమైన, ఆహ్లాదభరిత మైన కొండల నడుమ ఎయిమ్స్‌ను కేందప్రభుత్వం నెలకొల్పిందన్నారు. 2018లో ప్రారంభమైన దీనికి గత ప్రభుత్వ హయాంలో మంచి నీటి సౌకర్యాన్ని కూడా కల్పించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరించిందని, అలాగే ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరాను కూడా కల్పించిందని అన్నారు. 183 ఎకరాల్లో ఏర్పాటైన ఎయిమ్స్ లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు



స్థలం లేనందున, కొలనుకొండలో 10 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే ఆదేశాలిచ్చారన్నారు. త్వరితగతిన ట్రామాకేర్ సెంటర్‌ను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే 965 పడకల ఆసుపత్రిగా మంజూరైన ఎయిమ్స్ లో ప్రస్తుతం 650 పడకలున్నాయని, విస్తరణకు తగు చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ శాంతాసింగ్‌కు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి భవిష్యత్తులో అన్ని విధాలా సహకరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

- ఆందోళన కలిగిస్తున్న వరుసగా ఫుడ్‌పాయిజన్ కేసులు
 - మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి7( వెలుతురు):**
గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా దామరవంచ గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి, విద్యార్థులు ఆస్పత్రి పాలు కావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒకటి కాదు రెండు కాదు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వందల్లో నమోదయ్యాయని అన్నారు.వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ ఆహారం విద్యార్థులకు పెడితే అరెస్టులు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు.అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గురుకులాల తీరు ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదు అనేందుకు గురుకులాల దీన స్థితే నిదర్శనమని అన్నారు. ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు పస్తులు

- నాణ్యమైన భోజనం పెట్టలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్
- ఒక్కపూట ఫొటోలకు ఫోజులివ్వడం కాదు...
- నిత్యం మధ్యాహ్న భోజనంపై దృష్టిపెట్టు..
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్, ఫిబ్రవరి7 ( వెలుతురు) :**
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడం లేదని, పిల్లలను పస్తులు ఉంచుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారంటే, ఇక మంత్రుల నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ చిన్నపిల్లలకు భోజనం అందించడంలో సీఎంకు లేదంటూ విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాగా, మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నాచారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందించడం లేదంటూ పలు వార్తపత్రికలు ప్రచురించాయి. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికలకు వివాదం తలెత్తడంతో పిల్లలకు అన్నం పెద్దలేదన్న వార్తలు వెలువడ్డాయి. కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కార్మికులు అరకొరగా భోజనం అందిస్తున్నారు. కొన్ని రోజులుగా ఆహారం నాణ్యతా లోపించడంతో వారి పస్తులు ఉంటూ తిరిగి ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్నారు. పాఠశాల ప్రిన్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్య వివాదం నెలకొంది. దీంతో విద్యార్థులకు నిన్న భోజనం అందించలేదు. దీనిపై చిన్నారులు తమ తల్లిదండ్రులకు విషయం చెప్పగా ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న డీఈవో నేరుగా పాఠశాల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ప్రిన్సిపల్, వంట ఏజెన్సీ కార్మికలపై సీరియస్ అయ్యారు. దీనికి సంబంధించిన వార్తా పత్రికల క్లిపింగులను కేటీఆర్ తన ట్వీట్‌కు జత చేశారు. "పేదల గూళ్లపై బుల్డోజర్లు పంపడంలో ఉన్న ప్రేమ.. బడిపిల్లలకు బుక్కెడు బువ్వపెట్టడంలో లేదా?. అమృత్ స్కీమ్‌ను అప్పనంగా బామ్మర్దికి కట్టబెట్టడంలో ఉన్న తెలివి, బుక్కెడు బువ్వకు అలమటిస్తున్న పసిపిల్లల కడుపు నింపడంలో లేదా?. పారిశ్రామికవేత్త అదానీకి తెలంగాణ వనరులు దోచిపెట్టడంలో ఉన్న శ్రద్ధ.. ప్రభుత్వ పాఠశాలల దీనస్థితిపై లేదా?. మూసీ ప్రక్షాళన పేరుతో మూటలు కట్టి ఢిల్లీకి కట్టలు పంపడంలో ఉన్న ప్రేమ.. భవిష్యత్ భారతావని వారసులైన పసిపిల్లల ఆకలి కేకలపై లేదా?. మంత్రుల సంగతి దేవుడెరుగు, ముఖ్యమంత్రి ఇలాకాలోనే పిల్లల పస్తులు ఉంటున్నారు. మీ ఢిల్లీ బాసులు.. మీ గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదు రేవంత్.. ముందు మధ్యాహ్న భోజన పథకంపై దృష్టి పెట్టు. ఒక్కపూట ఫొటోలకు ఫోజులిచ్చి గప్పాలు కొట్టడం కాదు. నిత్యం గుప్పెడు అన్నం అందుతుందో లేదో సమీక్ష చేసి చూడు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలను వేధించే పాలన" అంటూ ట్వీట్ చేశారు.

# అమెరికాలో తెలుగు విద్యార్థి ఆత్మహత్య


- పాస్‌పోర్ట్ సీజ్ చేయడంతో అవమానంతో బలవన్మరణం

**న్యూయార్క్,ఫిబ్రవరి7( వెలుతురు):**
న్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఓ తెలుగు విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తుమ్మేటి సాయికుమార్ రెడ్డి అనే యువకుడు పై చదువుల కోసం యుఎస్ కు వెళ్లాడు. తన స్నేహితులతో కలిసి ఉంటున్న సాయికుమార్.. ఓ వైపు చదువుతూనే.. మరోవైపు న్యూయార్క్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు.అయితే, ట్రంప్ రెండోసారి అధికారంలోకి రావడంతో.. చదువుల కోసం వచ్చి అమెరికాలో ఉద్యోగం చేస్తున్న విదేశి విద్యార్థులను వెనక్కి పంపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల ఫెడరల్ అధికారుల తనిఖీల్లో భాగంగా సాయి కుమార్ రెడ్డి పాస్‌పోర్ట్‌ను సీజ్ చేశారు. దీంతో ఆందోళనకు గురైన అతను పనిచేస్తున్న కార్యాలయంలోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే, సాయికుమార్ ఆత్మహత్య గురించి కుటుంబ సభ్యులకు సమాచారం అందలేదని అతని స్నేహితులు చెబుతున్నారు. సాయికుమార్ ఫోన్‌లాక్ చేసి ఉండటంతో..అతని తల్లిదండ్రులకు ఎలా సమాచారం ఇవ్వాలో తెలియక స్నేహితులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఆత్మహత్య విషయాన్ని అమెరికా నుంచి తెలుగు మీడియాకు స్నేహితులు సమాచారం అందించినట్లు తెలుస్తోంది.

# రాష్ట్ర మంత్రుల పనితీరుపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

- ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు

**అమరావతి,ఫిబ్రవరి7( వెలుతురు):**
రాష్ట్ర మంత్రులను పనితీరును ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దామంటూ మంత్రులకు సూచించారు ముఖ్యమంత్రి. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారని తెలిపారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నామన్నారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. "టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప... విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం.




దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. నిన్న ఏపీ కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు విడిగా సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. అలాగే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఏ మంత్రికి ఏ ర్యాంక్ వచ్చింది.. చివరగా ర్యాంక్ ఎవరికి వచ్చిందనే వివరాలను తెలిపారు సీఎం. మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉండగా.. చివరి స్థానంలో మంత్రి వాసంశెట్టి శుభాష్. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరవ స్థానంలో నిలిచారు. ఇక కందుల దుర్గేష్ 2వ స్థానం, కొండపల్లి శ్రీనివాస్ 3వ స్థానం, నాదెండ్ల మనోహర్ 4వ స్థానం, డోలా బాల వీరాంజనేయులు 5వ స్థానం, సీఎం చంద్రబాబు 6వ స్థానం, సత్యకుమార్ 7వ స్థానం, లోకేష్ 8వ స్థానం, బీసీ జనార్ధన్ రెడ్డి 9వ స్థానం, పవన్ కల్యాణ్ 10వ స్థానం, సవిత 11వ స్థానం, కొల్లు రవీంద్ర 12వ స్థానం, గొట్టిపాటి రవికుమార్ 13వ స్థానం, నారాయణ 14వ స్థానం, టీజీ భరత్ 15వ స్థానం, ఆనం రాంనారాయణరెడ్డి 16వ స్థానం, అచ్చెన్నాయుడు 17వ స్థానం, రాంప్రసాద్ రెడ్డి 18వ స్థానం, గుమ్మడి సంధ్యారాణి 19వ స్థానం, వంగలపూడి అనిత 20వ స్థానం, అనగాని సత్యప్రసాద్ 21వ స్థానం, నిమ్మల రామానాయుడు 22వ స్థానం, కొలుసు పార్థసారథి 23వ స్థానం, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో ఉండగా.. ఇక చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ నిలిచారు.

# ఇక అద్దంలా తెలంగాణ రోడ్లు

**వరంగల్, ఫిబ్రవరి 7, వెలుతురు:**
తెలంగాణలో రోడ్లు, భవనాల శాఖకు చెందిన రహదారుల అభివృద్ధికి.. జిల్లాల వారీగా ప్రణాళికలను అధికారులు సిద్ధం చేశారు. మొత్తం 27,700 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బీ రోడ్లు ఉన్నాయి. ఇందులో 25,643 కిలో మీటర్ల బీటీ, 882 కిలోమీటర్ల సీసీ రోడ్లు ఉన్నాయి. మిగతావి కంకర, మట్టి రోడ్లు ఉన్నాయి. వీటిల్లో గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేస్తామని.. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసల రహదారి ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. దీనికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.

1.గత కొన్నేళ్లుగా గ్రామాల్లో పలు చోట్ల రోడ్డు విస్తరణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. గత ఏడాది భారీ వర్షాలకు పలు జిల్లాల్లో రోడ్లు భారీగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో 12 వేల కిలోమీటర్ల మేర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని గతంలో రోడ్లపై నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

2.ప్రధానంగా గ్రామీణ రోడ్లకు మహర్దశ కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. అందులో భాగంగా జిల్లాల్లో అభివృద్ధి చేయాల్సిన రోడ్లు, చేపట్టాల్సిన విస్తరణ పనులు, కొత్త వంతెనలు, కల్వర్టుల నిర్మాణంపై అధికారులు



రెండు నెలలుగా కసరత్తు చేశారు.

3.ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభించడానికి అధికారులు సమాయత్తమవుతున్నారు. వివిధ రూపాల్లో ప్రభుత్వం నిధులు సేకరించింది. త్వరలోనే రోడ్ల అభివృద్ధికి కావాల్సిన నిధులను విడుదల చేయనుంది.

4.గతేడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కురిసిన భారీ వర్షాలకు పెద్దఎత్తున రోడ్లు ధ్వంసమయ్యాయి. వంతెనలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం తాత్కాలిక మరమ్మతుల కోసం రూ.15 కోట్లు మంజూరు చేశారు. వీటితో ప్యాచ్‌వర్క్‌లు చేశారు.

5.వర్షాలకు పాడైన 1,600 కిలో మీటర్ల రాష్ట్ర రోడ్లు, ప్రధాన జిల్లా రోడ్లు, 800 కిలోమీటర్ల మేర ఇతర రోడ్లను అభివృద్ధి చేయనున్నారు.

6.తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల పరిధిలోని రోడ్ల అభివృద్ధి, వంతెనల నిర్మా ణానికి ఒక్కొక్కరు రూ.50 కోట్లతో ప్రతిపాదనలను పంపించారు.

7.కేంద్రం అందించే సీఆర్ఐఎఫ్ ఫండ్‌ను రోడ్ల అభివృద్ధికి ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. కొన్ని నియోజకవర్గాల్లో ప్రణాళికలు కూడా సిద్ధమయ్యాయి.

8.ఆర్ అండ్ బీకి చెందిన ప్రధాన ఎన్‌హెచ్, రాష్ట్ర రోడ్లను.. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం డీపీఆర్ తయారీకి కన్సల్టెన్సీ సంస్థకు టెండర్లు పిలవడంపై అధికారులు దృష్టి సారించారు. 9.అతి త్వరలోనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి.. రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. దీంతో చాలా గ్రామాల రూపురేఖలు మారిపోనున్నాయి.

# సైబర్ నేరాలకు అడ్డాగా వనపర్తి జిల్లా

- జల్సాలకు అలవాటుపడి సైబర్ నేరాలు
- అధిక ఆశ చూపి అమాయకులకు వల
- 31మందిని అరెస్టు చేసిన పోలీసులు

**వనపర్తి,ఫిబ్రవరి7( వెలుతురు):**
వనపర్తి జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఓ చిన్న జిల్లా. గ్రామీణ ప్రాంతం ఎక్కువగా ఉన్న ప్రాంతం. అలాంటి ప్రాంతం సైబర్ మోసాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. వినడానికి ఆశ్చర్యకరంగానే ఉన్నప్పటికీ ఇది నిజం. కొంతమంది చదువును మధ్యలో ఆపేసిన యువకులు ఈజీ మనీ, జల్సాలకు అలవాటు పడి ఏకంగా దుస్సాహసమే చేశారు. అంతేకాదు ఆ విషపు అలవాటును ఇంకొంతమందికి అంటించి అమాయక ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారు. ఇటీవల వనపర్తి జిల్లాలో సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తుల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. లోతుగా దర్యాప్తు చేస్తే స్థానికంగా ఉంటున్న యువతే ఈ సైబర్ క్రైమ్‌లకు పాల్పడుతున్నట్లు తేలడం పోలీసులను ఆశ్చర్యానికి గురిచేసింది. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, తండాల యువత ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వీరిపై నిఘా పెట్టి ఇప్పటి వరకు 31మంది సైబర్ నేరస్తులను అరెస్టు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో జల్సాలకు అలవాటుపడిన నిరుద్యోగ యువతను ఎంపిక చేసుకొని ఈ తరహా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. విలాసవంతమైన జీవనాన్ని అలవాటు చేసి సైబర్ నేరాల రొంపిలోకి దింపుతున్నట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కోల్ కత్తా, ఢిల్లీ, పాట్నా, యూపీ, రాజస్థాన్ ప్రాంతాలకు వెళ్లి కొంతమంది యువకులు




సైబర్ మోసాలపై ట్రైనింగ్ తీసుకున్నారు. అంతేకాకుండా స్వస్థలాలకు వచ్చి మరికొంతమంది యువకులకు శిక్షణ ఇచ్చి వారి వద్ద నుంచి కొంత కమీషన్లు తీసుకుంటున్నారు. వీరంతా ధ్వని, ముద్ర పథకాలు, ఇతర బ్యాంకులు, యాప్‌లలో పెట్టుబడులు, ప్రాసెసింగ్ ఫీజులు అంటూ అమాయక ప్రజలకు వల వేస్తున్నారు. వారిని మాటల్లో పెట్టి ఖాతాల్లోని నగదును స్వాహా చేస్తున్నారు. కొన్ని నెలల క్రితం నమోదైన సైబర్ మోసం కేసులను రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో సహకారంతో వనపర్తి జిల్లా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అందులోనే ఈ లోకల్ సైబర్ ముఠా తెరపైకి వచ్చింది. ఒక్కరు కాదు ఇద్దరు కాదు తవ్వుతున్న కొద్ది పదుల సంఖ్యలో మోసగాళ్లు పోలీసులకు చిక్కారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లాకు చెందిన 31మంది సైబర్ నేరగాళ్లను పోలీసులు అరెస్టు చేశారు. ఇంకా చాలా మంది యువకులు ఈ సైబర్ ఊబిలో చిక్కుకొని నిందితులుగా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇక అరెస్టు అయిన వారు కేవలం ఈ సైబర్ నేరాలతో లక్షల రూపాయలు వెనకేసినట్లు భోగట్టా. పలువురు నిందితులు కార్లు, భూములు, జేసీబీ, భవనాల రూపంలో ఆస్తులు సైతం కూడగట్టుకున్నారు. మొత్తంగా కోట్ల రూపాయల అమాయక ప్రజల ధనాన్ని మింగేశారు నిందితులు. ఇక మొత్తం సైబర్ కేసులకు సంబంధించి పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోని గ్రామాలు, తండాల్లో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అటూ యువతకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్‌లు ఇస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లంటే ఎక్కడో నార్త్, ఈశాన్య రాష్ట్రాల్లోని వారు అనుకుంటాం. కానీ వనపర్తి జిల్లా వంటి గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది యువత ఈ తరహా మోసాలకు పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. వేర్లతో సహా ఈ సైబర్ ముఠాను తొలగించకపోతే అమాయక ప్రజల ధనన్ని కొల్లగొడుతూనే ఉంటారు.

## ప్రభాకర్‌ను ఏడురోజుల కస్టడీకి పిటిషన్

**హైదరాబాద్,ఫిబ్రవరి7( వెలుతురు):**
ప్రిజం పబ్ కాల్పుల కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తుండటంతో ప్రభాకర్‌ను ఏడు రోజుల పాటు కస్టడీకి కోరుతూ పిటిషన్ వేశారు పోలీసులు. అయితే ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరుగనుంది. అలాగే ప్రిజం పబ్ కేసులో సాఫ్ట్‌వేర్ రంజిత్ అరెస్ట్ అయ్యారు. ప్రభాకర్‌కు రంజిత్ బస్సులో పరిచయం అయ్యాడు. ప్రభాకర్‌కు రంజిత్ బ్యాంక్ అకౌంట్‌లు సమకూర్చి హెల్ప్ చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరు కలిసి బీహార్‌కు వెళ్లి గన్స్ కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. ప్రభాకర్ అరెస్ట్‌తో పారిపోయిన రంజిత్‌ను ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బత్తుల ప్రభాకర్ చంచల్ గూడ జైలులో ఉన్నాడు. ప్రభాకర్‌ను విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. అతడు చేసిన నేరాలు, నేరచరిత్రను తెలుసుకోవాలనుకున్నారు. 2013 నుంచి నేరాలు చేయడం షురూ చేశాడు బత్తుల ప్రభాకర్. అప్పటి నుంచి వందల చోట్ల దొంగతనాలకు పాల్పడ్డాడు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారుగా 80 నుంచి వంద వరకు బత్తుల ప్రభాకర్‌పై కేసులు ఉన్నాయి. ప్రధానంగా విద్యాలయాలనే టార్గెట్‌గా చేసుకుని దొంగతనాలకు పాల్పడ్డాడు. సుమారు 23 కేసుల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నాడు ప్రభాకర్. నేరాలు చేసిన సమయంలో పట్టుబడితే తప్పించుకునేందుకు వీలుగా తుపాకులు కొనుగోలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ గన్స్‌ను బీహార్ నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. అయితే అతడు గన్స్ ఎప్పుడు కొనుగోలు చేశాడు.. గన్స్ కొనుగోలులో సహకరించిన వారు ఎవరు అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేయనున్నారు. అందుకు అనుగుణంగా బత్తులను కస్టడీకి కోరుతున్నారు పోలీసులు. మరోవైపు కొల్లగొట్టిన సొమ్మునంతా ఎక్కడ దాచాడు.. ఎవరె-వరకి ఇచ్చాడనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేయనున్నారు. ఇక అతడికి ఎవరైనా సహకరించారా అనే అంశాలపై కూడా విచారణ జరిపిన పోలీసులకు రంజిత్ పేరు బయటకు వచ్చింది. బత్తుల ప్రభాకర్‌కు రంజిత్ సహకరించినట్లు గుర్తించిన పోలీసులు.. అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రంజిత్ సహకారంతో గన్స్ కొనుగోలు చేసిన నేపథ్యంలో వీరిద్దరికీ ఎవరు సహకరించారు అనే అంశాలపై విచారించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు.

## మహాశివరాత్రికి శ్రీశైలం ముస్తాబు

- ఏర్పాట్లు పూర్తి చేస్తున్న అధికారులు



**హైదరాబాద్,ఫిబ్రవరి7(వెలుతురు):**

మహాశివరాత్రికి శ్రీశైలం అవుతోంది. ప్రతీ ఏటా శివరాత్రి వేళ శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది సైతం ఈ మేరకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్య లో భక్తులు తరలి వస్తారనే అంచనాలతో ఏర్పాట్ల పైన అధికారులు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి మార్చి1 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, తెలంగాణ టూరిజం శ్రీశైలం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేస్తోంది. ఈ నెల 26న మహా శివరాత్రి. ప్రముఖ క్షేత్ర శ్రీశైలంలో ఈ నెల 19 నుంచి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచి శ్రీశైలానికి తరలి రానున్నారు. దీంతో, భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక.. తెలంగాణ టూరిజం శాఖ తాజాగా శ్రీశైలం వంటి ప్రాంతాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించింది. రెండు రోజుల పాటు సాగే యాత్ర కోసం పెద్దలకు రూ 2,999 తో, అదే విధంగా పెద్దలకు రూ 2,392 విలువ చేసే ప్యాకేజీలను వెల్లడించింది. శ్రీశైలం యాత్ర ప్రత్యేకంగా రెండు బస్సులను కేటాయించారు. వాటిలో ఒక ఏసీ బస్సు కూడా ఉంది. నాన్-ఏసీ బస్సు ప్యాకేజీ ధరలను ప్రకటించారు. నాన్ ఏసీలో పెద్దలకు రూ 2 వేలు, పిల్లలకు రూ 1,600 గా ఖరారు చేసారు. రెండు రోజులు వసతి సౌకర్యం కల్పించారు. ఉదయం 8:30 గంటలకు టూరిస్ట్ భవన్ నుండి ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది. టూర్ లో భాగంగా మధ్యలో సాక్షి గణపతి ఆలయాన్ని సందర్శించవచ్చు. వారిని నేరుగా హెూటల్‌కు తీసుకెళ్తారు. శ్రీశైల దర్శనం రెండవ రోజు సాయంత్రం లేదా తెల్లవారుజామున చేసుకునే విధంగా ప్లాన్ చేసారు. రోప్‌వే (పాతాళ-గంగా), ఫలధార, పంచధార, శిఖర, చివరకు ప్రతిష్టాత్మకమైన శ్రీశైలం ఆనకట్టను సందర్శనకు అవకాశం కల్పించనున్నారు. సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం ఉంటుంది.

## ఫిర్యాదు చేయటానికి వస్తే లొంగదీసుకున్నాడు

- మాయమాటలు చెప్పి మోసం



**హైదరాబాద్,ఫిబ్రవరి7(వెలుతురు):**

ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన యువతిని మాయమాటలతో నమ్మించి ఆమెను లొంగదీసుకున్నాడు. ఈ క్రమంలోనే ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ దారుణ మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అయితే ఈ దారుణానికి పాల్పడ్డ కానిస్టేబుల్ కి అంతకు ముందే వివాహం జరగడం ఒక ట్విస్ట్ అయితే.. చివరికి తన భార్యతో కలిసి బాధిత యువతిపై దాడి చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. 31 ఏళ్లు ఉన్న బాధిత యువతి ఓ కేసులో డబ్బులు వచ్చేలా చూడాలని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చింది. అక్కడ ఉన్న సుధాకర్‌రెడ్డి అనే కానిస్టేబుల్ ఆమెతో మాటలు కలిపాడు. ఆ మహిళతో పరిచయం పెంచుకుని న్యాయం చేస్తానని హామీ ఇచ్చాడు. అనంతరం ఆమెను తన ఇంటికి రప్పించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోబరుచుకుని అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే పెళ్లి విషయం మాట్లాడుదామని, తన అమ్మానాన్నలకు పరిచయం చేస్తానని భార్యలేని సమయంలో ఇంటికి రప్పించి అత్యాచారం చేశాడు. ప్రతిసారి ఏదో ఒకలా ఆమెకు మాయమాటలు చెప్పి తన లైంగిక వాంఛలను తీర్చుకుంటూ పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. చివరకు బాధితురాలు గర్భం దాల్చడంతో తన నిజస్వరూపం బయటపెట్టాడు. అప్పటికే తనకు పెళ్లి జరిగిందని అబార్షన్ చేయించుకోమని సలహా ఇచ్చాడు. అంతే కాకుండా అబార్షన్‌కు ఒత్తిడి చేసి ఆమెతో మాత్రలు బలవంతంగా టాబ్లెట్లు మింగించాడు. మరోసారి యువతి ఇంటికి వెళ్లి బలవంతంగా ఫినాయిల్ తాగించాడు. ఆ తర్వాత మరోసారి ఆమెను ఇంటికి పిలిపించుకుని దాడి చేశాడు. అంతటితో ఆగకుండా తన భార్య సింధూజ, స్నేహితుడి కళ్యాణ్ గౌడ్‌లతో కలిసి ఆమెపై దాడి చేయించాడు. చివరికి తనకు జరిగిన అన్యాయంపై బాధితురాలు ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో కానిస్టేబుల్ బాగోతం వెలుగులోకి వచ్చింది. ఇక ప్రస్తుతం సీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసుయలు వెల్లడించారు. అలానే సుధాకర్‌రెడ్డి భార్య సింధూజ, స్నేహితుడు కళ్యాణ్ గౌడ్‌లపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

## కుంభమేళాలో మరో అగ్ని ప్రమాదం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(వెలుతురు):**

మహా కుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక యంత్రాల సాయంతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. కుంభమేళాలో వరుస ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంలో ఇలాంటి ఘటనలు టెన్షన్ కలిగిస్తున్నాయి. మౌని అమావాస్య సందర్భంగా జనవరి 29వ తేదీన కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఆ ఘటనలో 30కి పైగా మంది ప్రాణాలు కోల్పోయారని, సుమారు 60 మంది గాయపడ్డారని సమాచారం. తాజాగా శంకరాచార్య మార్గంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కుంభమేళా మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం ఇది నాలుగోసారి. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాల కోసం కోట్లలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియాలో నెటిజన్స్ కోరుతున్నారు.

## ప్రధాని మోదీతో హీరో నాగార్జున కుటుంబం భేటీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(వెలుతురు):**

ప్రధాని నరేంద్ర మోదీతో టాలీవుడ్ హీరో అక్కినేని నాగర్జున ఫ్యామిలీ భేటీ అయింది. కుటుంబ సమేతంగా ప్రధాని మోడీని కలిసేందుకు అక్కినేని నాగార్జున, అమల, చైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంటుకు వెళ్లారు. కాగా, హీరో నాగార్జున గతంలో పలుమార్లు ప్రధాని మోదీని కలిశారు. ఇటీవల టాలీవుడ్ దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుపై నరేంద్ర మోదీ ప్రశంసలు కూడా కురిపించారు. భారతీయ సినిమాకు నాగేశ్వరరావు చేసిన కృషిని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర కొనియాడారు. మోదీ చేసిన వ్యాఖ్యలకు హీరో నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించి ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉంటే.. అక్కినేని నాగ చైతన్య హీరోగా నటించిన చిత్రం 'తండేల్' నేడు విడుదల అయింది. ఈ సినిమాకు ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వస్తోంది. హీరో నాగ చైతన్యను ఇప్పటి వరకు లవర్ బాయ్‌గానే చూసిన అక్కినేని అభిమానులకు తనలోని మరో యాంగిల్‌ను చూపించారు నాగ చైతన్య . పాకిస్థాన్‌లో దొరికిపోయిన జాలరిగా విభిన్న పాత్రల్లో నాగ చైతన్య నటించి అందరిని మెప్పించారు. చందు మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించింది.

## ఓటర్లలో జాబితాలో అవకతవకలు

- ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ : రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(వెలుతురు):**

ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓటు కోసం నమోదుచేసుకున్న వారిసంఖ్య కంటే ఎక్కువమందిని ఎన్నికల సంఘం చూపిస్తోందన్నారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయన్నారు. ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన(ఉద్ధవ్) పార్టీ నేతలతో కలిసి రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువుగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన తర్వాత భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరగ్గా.. ఈ ఐదు నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా.. కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా కూటమిని ఓడించడానికి బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు తెరలేపిందన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఇదే వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోందన్నారు. భారీ సంఖ్యలో ఓటర్ల నమోదు వెనుక కుట్రదాగి ఉందని రాహుల్ గాంధీ ఆరోపించారు. మహారాష్ట్రలో గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్న ఇండియా కూటమి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా మహారాష్ట్రలో ఎన్నికల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ఒకరోజు ముందు రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తి రేపుతోంది. ఇండియా కూటమి ఆరోపణలపై బీజేపీ ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాలి.

## నీతి ఆయోగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ



**అమరావతి,ఫిబ్రవరి7(వెలుతురు):**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరి నేతృత్వంలోని బృందం సమావేశమైంది. భేటీ కోసం శుక్రవారం ఉదయం సచివాలయానికి చేరుకుంది నీతి ఆయోగ్ బృందం. ఈ సందర్భంగా సుమన్ బేరీ నేతృత్వంలోని నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ భేటీ అవనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వికసిత్ ఏపీ - 2047 విజన్ డాక్యుమెంట్‌పై చర్చించనున్నారు. ఏపీలో అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై భేటీలో చంద్రబాబు, పయ్యావుల చర్చించనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే 16వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ పనగారియాను సీఎం చంద్రబాబు, పయ్యావుల కలిసిన విషయం తెలిసిందే. నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంలో కీలక బృందం ఈరోజు ఏపీకి వచ్చారు. ఏ.ముత్తు కుమార్ ఐఏఎస్, పార్థసారథి రెడ్డి ఐఏఎస్. కె. కిషోర్ భేటీలో పాల్గొన్నారు. అలాగే నీతిఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరీ ఈ భేటీకి ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వికసిత్ ఏపీ- 2047 విజన్ డాక్యుమెంట్‌పై ప్రధానంగా చర్చించనున్నారు. ఏపీకి ఉన్న అప్పులు వాటితో పాటు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చ జరుగనుంది. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిని వారికి వివరించనున్నారు. 16వ ఫైనాన్స్ కమిషన్‌ను కూడా కలిసిన నేపథ్యంలో రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించుకోవడంతో పాటు పన్నుల్లో వాటా, వివిధ కేంద్ర ప్రయోజిత పథకాల్లో రావాల్సిన వాటాలపైన రాష్ట్రం తీసుకుంటున్న చర్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై వీరి భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగే అవకాశం ఉంది.

## ఎర్రచందనం ఒక అరుదైన జాతి

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**అమరావతి,ఫిబ్రవరి7(వెలుతురు):**

ఎర్రచందనం ఒక అరుదైన జాతి, దాని పరిరక్షణ చాలా ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఎర్రచందనం సంరక్షణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. 195 ఎర్రచందనం దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంలో ఏపీ అటవీ శాఖ, రెడ్ శాండల్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని అన్నారు. అక్రమ స్మగ్లింగ్ చేస్తున్న 8 మంది నేరస్తులను పట్టుకున్న అధికారులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ఆపరేషన్‌తో ఎంతో విలువైన సహజ సంపదను అధికారులు రక్షించారని చెప్పారు. అధికారుల తిరుగులేని నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో మీ అంకితభావం, వేగవంతమైన చర్యలు తీసుకున్న అధికారులను అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్యప్రాణులు, అటవీ నేరాలను అరికట్టేందుకు చేస్తున్న అన్ని ప్రయత్నాలకు అండగా నిలుస్తోందని ప్రశంసించారు. ఈ విజయం భవిష్యత్ తరాల వారికి మన అడవులను సంరక్షించేలా చేస్తాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ఆప్ ఆరోపణలపై ఏసీబీ విచారణకు ఆదేశం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(వెలుతురు):**

ఆమ్ ఆద్మీ పార్టీని చీల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థికి రూ.15 కోట్ల చొప్పున ఆఫర్ చేశారంటూ ఆ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇప్పటిదాకా ఏడుగుర్ని సంప్రదించారని చెప్పారు. ఈ ఆరోపణలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ జెట్ స్పీడ్‌లో రియాక్ట్ అయ్యారు. ఆప్ ఆరోపణలపై ఏసీబీ విచారణకు ఆదేశించారు. అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్. దీంతో అరవింద్ కేజ్రీవాల్ సహా మరికొందరు ఆప్ నేతల ఇళ్లకు ఏసీబీ అధికారుల బృందాలు బయలుదేరాయి. బీజేపీ తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిందంటూ ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. దీనిపై సీరియస్ అయిన బీజేపీ.. నిజానిజాల నిగ్గు తేల్చాలంటూ లెఫ్టినెంట్ గవర్నర్‌కు లేఖ రాసింది. దీనిపై స్పందించిన ఎల్జీ వెంటనే విచారణకు ఆదేశించారు. ఇన్వెస్టిగేషన్ చేయాల్సిందిగా యాంటీ కరప్షన్ బ్యూరోను ఆదేశించారు. కాగా, ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇదే నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. బీజేపీ అధికారం కైవసం చేసుకుంటుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. మరి.. ఢిల్లీ పీఠం ఎవరికి దక్కుతుందో చూడాలి.

## పోలీసు విచారణకు హాజరైన వర్మ

**అమరావతి,ఫిబ్రవరి7(వెలుతురు):**

వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ పోలీసు విచారణకు హాజరయ్యారు. ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో వర్మపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి రాంగోపాల్ వర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీంతో టీడీపీ మండల కార్యదర్శి రామలింగం వర్మపై ఒంగోలు జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు గత ఏడాది నవంబర్ 10న వర్మపై కేసు నమోదైంది. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు హాజరుకావాలని ఆర్జీవీకి పలుమార్లు నోటీసులు పంపారు. అయితే, తనపై నమోదైన కేసు కొట్టేయాలని వర్మ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇటీవల ఫిబ్రవరి 4న విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే, ఈనెల 7న విచారణకు హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వాలని ఆర్జీవీ కోరారు. విచారణకు రావాలని అధికారులు పలుమార్లు నోటీసు ఇచ్చినా పోలీసుల విచారణకు డుమ్మా కొడుతూ వచ్చిన ఆర్జీవీ నేడు పోలీసుల విచారణకు హాజరయ్యారు. న్యాయవాది సమక్షంలో అధికారులు ఆయనను విచారిస్తున్నారు.

## సైకో మారడమే జగన్ 2.0

### - మంత్రి సంధ్యారాణి

- జగన్ గుర్తించి తెలుసు కనుకనే వైఎస్ షర్మిల్, విజయలక్ష్మి దూరంగా ఉన్నారు

**అమరావతి,ఫిబ్రవరి7(వెలుతురు):**

సైకో జగన్‌గా మారడమే జగన్ 2.0 అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి విమర్శించారు. శవం లేస్తే కానీ బయటకు రాని దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని ఆరోపించారు. వైఎస్ విజయలక్ష్మి, షర్మిల ఆయుష్షు గట్టిది కాబట్టే జగన్‌కు దూరంగా ఉంటున్నారని చెప్పారు. జగన్ తీరు మారకుంటే.. ప్రజలే జగన్‌ను ఏపీ నుంచి బయటకు గెంటుతారని అన్నారు. ప్రజలు తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టిడించే పరిస్థితిని.. జగన్‌రెడ్డి తెచ్చుకోవద్దని మంత్రి గుమ్మడి సంధ్యారాణి హెచ్చరించారు. ఆత్మలతో మాట్లాడే జగన్ మానసిక పరిస్థితి అందరికీ తెలిసిందేనని విమర్శించారు. లండన్‌లో తెచ్చుకున్న మందులు పని చేయట్లేదని జగన్ మానసిక పరిస్థితి చూస్తే అర్థమవుతోందని అన్నారు. జగన్ మానసిక పరిస్థితికి జాలిపడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి తాను సిఫార్సు చేస్తానని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ సాయంతోనైనా జగన్ ఓ మంచి డాక్టర్‌కు చూపించుకోవాలని హితవు పలికారు. అబద్ధాల్లో ఆస్కార్ పొందే సైకో జగన్మోహన్ రెడ్డి అని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి మాట్లాడమని జగన్‌ను ప్రజలు ఎన్నుకుంటే... అసెంబ్లీకి ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. జగన్‌కు పిచ్చి ఏ స్థాయిలో ముదిరిందో అర్థమవుతోందన్నారు. ఐదేళ్లు అసభ్యంగా మాట్లాడిన జగన్ నోట నీతులు విని ప్రజలు అసహ్యించుకుంటు న్నారని విమర్శించారు. జగన్‌కు విశ్వసనీయత అనే పదం తెలుగులో రాయటం రాదు, ఇంగ్లీషులో అర్థం తెలీదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దం కిలో 56 మందికి రూ.77 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. జగన్ ఐసీయూలో పెట్టిన ఆరోగ్యశ్రీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఊపిరి పోసిందని చెప్పారు. జగన్ 1.0కే ప్రజలు బెంబేలెత్తి 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. జగన్ 2.0 ఎంత దారుణంగా ఉంటుందో అని ప్రజలు ఆయనకు ఎదురు దండాలు పెడుతున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లతో అయినా జగన్ రెడ్డి యుద్ధం చేయాలని చెప్పారు. పిరికి వాడిలా అసెంబ్లీలో మైకు ఇవ్వడం లేదని జగన్ కుంటి సాకులు చెబుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.




# ఆయన లేకపోతే తండేల్‌లే లేదు



అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ. ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. సెంకడాఫ్‌లో సినిమా కాస్తా స్లో ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే చివర 20 నిమిషాల సినిమాను తన దర్వకత్వంతో కట్టిపడేశాడు చందు మొండేటి.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు. ఈ తండేల్ మూవీకి దేవిశ్రీ సాంగ్స్ బ్యాక్ బోన్‌గా నిలిచారు.ఈ మధ్య కాలంలో దేవిశ్రీ ఇచ్చిన బెస్ట్ సినిమా ఇదే. పుష్ప-2ను మించిన మ్యూజిక్ ఈ తండేల్‌కు దేవీ శ్రీ అందించాడు.ఈ సినిమా విడుదలకు ముందు వరకు దేవి శ్రీ ప్రసాద్‌పై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఈ సినిమాకు ఎందుకు దేవి శ్రీ ప్రసాద్‌ను తీసుకున్నారనే కామెంట్స్ తెర మీదకు వచ్చాయి. అయితే ప్రేమకథలకు దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చే మ్యూజిక్ మరో లేవల్లో ఉంటుందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. దీంతో దేవిశ్రీ అందించిన మ్యూజిక్ వేరే లెవల్‌లో ఉందని ఆయన లేకుంటే సినిమానే లేదని పలువురు పేర్కొంటున్నారు.

# సమంత చాలా దురదుష్టవంతురాలు - శోభిత

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం గీత ఆర్ట్స్ బ్యానరులో అల్లు అరవింద్ భారీ బడ్జెట్ తో నిర్మించిన తండేల్ సినిమా థియేటర్లలో విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఈ సినిమా గురించి అక్కినేని కొత్త కోడలు శోభిత ధూళిపాళ సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టింది. ఈ సినిమా కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని, థియేటర్లలో ఈ సినిమా కచ్చితంగా చూస్తానని చెప్పింది. నాగచైతన్య-సాయిపల్లవి ప్రేమకథను వెండితెరపై చూసి ఆస్వాదిస్తానని ఆ పోస్ట్ లో పేర్కొంది. ఈ సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు నాగచైతన్య తండేల్ పైనే దృష్టి పెట్టారని, ఇప్పటివరకు తాను నాగచైతన్యను గడ్డంతో చూసి విసుగెత్తిందని, ఇకనైనా గడ్డం తీయి సామీ.. నీ ముఖం దర్శనం చేసుకుంటాను అంటూ రాసుకొచ్చింది. తేండల్ చిత్రంలోని అసాధారణమైన ప్రేమ కథను అందరూ చూసేవారు తాను ఎదురుచూడని, విడుదల రోజే చూసేస్తానని చెప్పింది. అయితే ఒకనొక సందర్భంలో సమంత చాలా దురదృష్టవంతురాలు అని శోభిత చేసిన వ్యాఖ్యలు వైరలవుతున్నాయి. వివాహమై రెండు నెలలవుతోంది. కొత్త కోడలుగా అక్కినేని కుటంబంలో మంచిపేరు తెచ్చుకుంది. వివాహమైన తర్వాత ఇటీవలే తొలిసారిగా ఈ జంట బయట దర్శనమిచ్చింది. నాగచైతన్య-శోభిత చాలా సంతోషంగా ఉన్నారని దీన్నిబట్టి అర్థమవుతోందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అక్కినేని లాంటి పెద్ద కుటుబంలోకి కోడలిగా అవకాశం వస్తే సమంత చాలా దురదృష్టవంతురాలై దాన్ని పోగొట్టుకుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేశమైనప్పటికీ శోభిత ధూళిపాళ చాలా అదృష్టవంతురాలంటున్నారు. నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అల్లు అర్జున్ హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అభిమానులు భారీ స్థాయిలో వస్తే తొక్కిసలాట జరుగుతుందనే ఉద్దేశంతో ఆయన రాలేదంటున్నారు.



# లైగన్‌లో అనవసరంగా నటించా - అనన్య పాండే

రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్ 'లైగర్'. ఆ సినిమా ప్రస్తావన తీసుకురావడానికి కూడా అందులో నటించిన నటులు, టెక్నీషియన్స్ సాహసం చేయరు. భారతీయ సినిమా చరిత్రలో మోస్ట్ ట్రోలింగ్ కు గురైన సినిమా ఇది. కాగా ఈ సినిమాతో బాలీవుడ్ యాక్ట్రెస్ అనన్య పాండే తెలుగులో డెబ్యూ చేసింది. ఇది ఆమె ఫస్ట్ పాన్ ఇండియన్ ప్రాజెక్ట్. ఈ సినిమా ప్రమోషన్స్ లో విజయ్, అనన్యల మధ్య కెమిస్ట్రీ చూసి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అంతా షాక్ అయ్యింది. కానీ.. ఈ సినిమా గురించి ఆమె చేసిన కామెంట్స్ ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇంతకు ఏం జరిగిందంటే..అనన్య పాండే నెపో బేబీ అని ఇండస్ట్రీలోకి రాగానే చాలా విమర్శలను ఎదురుకుంది. కెరీర్ ఆరంభంలో ఆమె స్టోరీ సెలెక్షన్ బెడిసికొట్టడంతో సినీ అభిమానులు రెచ్చిపోయి మరి ట్రోలింగ్ చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. లైగర్ మరో ఎత్తు.. భారీ అంచనాల మధ్య పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ సినిమాకు కరణ్ జోహార్, ఛార్మి నిర్మాతలుగా వ్యవహరించారు. హాలీవుడ్ తోప్ మైక్ టైసన్ నటించాడు. కానీ.. కథ, కథనం, నటన అన్ని తేలిపోయాయి. దీంతో సినిమా అట్టర్ ఫ్లాప్ గా నిలిచింది. తాజాగా అనన్య పాండే తండ్రి, బాలీవుడ్ నటుడు చంకీ పాండే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "అనన్యకు ఈ సినిమా ఆఫర్ వచ్చినప్పుడు అసౌకర్యంగా ఫీలైంది. ఆ పాత్రకు తాను సెట్ కానని, చిన్న పిల్లలా కనిపిస్తానని భావించింది. కన్ఫ్యూజన్ లో ఉండిపోయింది. నా దగ్గరకు వచ్చి 'పాపా.. ఈ పాత్ర చేయడానికి నేను చాలా చిన్నదాన్ని' అని అంది. కానీ ఈ సినిమా చేయమని నేను చెప్పాను. ఇది పెద్ద కమర్షియల్ సినిమా అని, సక్సెస్ అయితే మంచి పేరొస్తుందని ఒప్పించాను" అని అన్నారు. అంతకు ముందు ఓ షోలో అనన్య కూడా మాట్లాడుతూ.. పేరెంట్స్ చెప్పడంతోనే ఈ సినిమా చేశాను అంది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమా ఫ్లాప్ కావడంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. హిట్ అయ్యుంటే వేరేలా చెప్పుకునేవారని అభిప్రాయాలని వ్యక్తపరుస్తున్నారు. కాగా అనన్య పాండే ఈ ఏడాది నెట్‌ఫ్లిక్స్‌లో కంట్రోల్ అనే అద్భుతమైన సినిమాతో ముందుకు వచ్చింది. దీనికి విమర్శకుల నుండి ప్రశంసల జల్లు కురిసింది.



# అందాలతో వేడెక్కిస్తున్న మాళవిక శర్మ

మాళవిక శర్మ అంటే తెలియని సినీ అభిమాని ఉండరు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ, తన గ్లామర్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఈ అమ్మడు. మాళవిక శర్మ 1999 జనవరి 26న ముంబైలో జన్మించింది. ఆమె న్యాయవాది కూడా. ఆమె రిజ్వీ లా కాలేజీ నుండి క్రిమినాలజీలో స్పెషలైజేషన్‌తో బ్యాచిలర్ ఆఫ్ లాస్ డిగ్రీని పొందింది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన మాళవిక శర్మ, ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. మాళవిక శర్మ ప్రధానంగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. ఆమె 2018 లో రవితేజతో కలిసి "నేల టిక్కెట్" చిత్రంలో నటించడం ద్వారా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆమె "రెడ్" ,"కాఫీ విత్ కాదల్" ,'హరోం హర , భీమా వంటి చిత్రాలలో నటించింది.అయితే ఈ సినిమాలు బాక్సాఫీస్ పెద్దగా విజయాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో మాళవిక శర్మ కెరీర్ అనుకున్నం తస్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. మాళవిక శర్మ చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయి నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చురుకుగా ఉంటుంది. మాళవిక శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తన అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత విషయాలతో పాటు, తన సినిమా విషయాలను సైతం అభిమానులతో సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంది. తన లేటెస్ట్ ఫొటోలను సైతం అభిమానులకు షేర్ చేస్తుంటుంది. తాజాగా మాళవిక శర్మ తన లేటెస్ట్ ఫొటోషూట్‌ను సోషల్ నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. పరఫెక్ట్ ఫిగర్ అని కొందరు కామెంట్స్



మీడియాలో షేర్ చేసింది.మరోసారి తనదైన హాట్‌నెస్ అభిమానులకు కిక్ ఇచ్చింది. బ్లూ కలర్ ఔట్ ఫిట్‌లో కనిపించి అదరగొట్టింది. లోపల్ బ్రా లేకుండా షట్ ఓపెన్ చేసి మరి తన అందాలను చూపించింది. ఈ ఫొటోలపై చేస్తుంటే, అన్ని మాకే చూపిస్తే రేపు పెళ్లి అయిన తర్వాత నీ భర్తకు ఏం చూపిస్తావు అంటూ మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మాళవిక శర్మ బ్రాలెస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# సాయి పల్లవిని డామినేట్స్ చేసిన చైతు

కథ నచ్చి అందులో తన పాత్రకు ప్రాధాన్యత ఉంటే తప్పిస్తే ఆ సినిమాకు సాయి పల్లవి గ్రీన్ సిగ్నల్ ఇవ్వదనే టాక్ ఇండస్ట్రీలో ఉంది. చాలాకాలం తర్వాత తెలుగులో నటించింది సాయి పల్లవి. నాగ చైతన్య హీరోగా నటించి తండేల్ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించింది. సాధారణంగా సాయి పల్లవి తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో అభిమానులను కట్టిపడేస్తోంది. స్టార్ హీరోలు సైతం ఆమె సినిమాల్లో సైడ్ క్యారెక్టర్ ఆర్టిస్టుల మాదిరిగా కనిపిస్తారు. ఆ రకంగా సాయి పల్లవి తన డామినేషన్ చూపిస్తుంటుంది. అలాంటి సాయి పల్లవిపై తొలిసారి ఓ హీరో తన అధిపత్యాన్ని ప్రదర్శించారు. ఆ హీరో మరెవ్వరో కాదు.నాగ చైతన్య. గత మూడేళ్లుగా సరైన హిట్ లేక సతమతం అవుతున్న నాగ చైతన్య, తండేల్ మూవీతో ప్రేక్షకు ముందుకొచ్చాడు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా సూపర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. "అలాంటి వారికి నా జీవితంలో చోటు లేదు.. నాగ



చైతన్యపై సమంత షాకింగ్ కామెంట్స్" అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. ముఖ్యంగా సెకండాఫ్‌లో నాగ చైతన్య తన నటనతో కంటతడి పెట్టించాడు.నాగ చైతన్య యాక్టింగ్ చేస్తున్నాడని ఎక్కడా కనిపించలేదు. ఇంకా చెప్పాలంటే సాయి పల్లవి స్క్రీన్ ప్రెజెన్స్‌కు నాగ చైతన్య అడ్డుకట్ట వేశాడు. చేపల వేటకు వెళ్లే యువకుడిగా, ప్రేమికుడిగా, జాలరి గ్యాంగ్‌కు లీడర్‌గా, పాకిస్థాన్‌లో దొరికిపోయిన జాలరిగా ఇలా విభిన్న పాత్రల్లో నాగ చైతన్య మెప్పించారు. మొత్తానికి సాయి పల్లవిని డామినేట్ చేసిన హీరోగా నాగ చైతన్య నిలిచాడు.

# పెళ్లి చేసుకోకండి : థమన్

ఇప్పుడే సినిమాకు విన్నా.. సంగీత దర్శకుడు తమన్ పేరే వినబడుతోంది. మ్యాగ్జిమమ్ స్టార్ హీరోలందరి చిత్రాలకు తమన్ వాయిస్తున్నాడు. అంత బిజీగా ఉన్నా కూడా ఎప్పుడూ వర్క్ టెన్షన్‌ని తన ఫేస్‌లో కనబడనివ్వకుండా.. నవ్వుతూ ఉండే తమన్ తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో లైఫ్ స్టైల్, స్ట్రెస్ గురించి మాట్లాడాడు. అలాగే నేటి తరం గురించి మాట్లాడుతూ.. సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. తమన్ మాట్లాడుతూ.. 'ఇప్పుడు అమ్మాయిలు ఇండిపెండెట్ అయ్యారు.. ఒకరి మీద వాళ్లు బతకాలని అనుకోవడం లేదు.. సోషల్ మీడియా ప్రభావం ఎక్కువైంది.. ఇన్‌స్టాగ్రాం వాడకం ఎక్కువైంది.. జనాల మైండ్ సెట్ మారింది.. కలిసి ఉండే ఆలోచనాధోరణి మారిపోయింది.. పెళ్లి చేసుకున్నా కూడా వెంటనే విడిపోతోన్నారు.. అందుకే నేను ఈ పెళ్లిళ్లు ఇప్పుడు వేస్ట్ అంటున్నాను.. నన్ను ఎవరైనా సలహా అడిగితే మాత్రం పెళ్లి వద్దు అనే అంటాను' అని చెప్పుకొచ్చాడు.మరోవైపు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి క్యాంపులకు తల సేమియా వ్యాధి గ్రస్తుల చికిత్స కోసం తమన్ ఫండ్ రైజింగ్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 15న విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో తమన్ మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహించనున్నాడు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "లైఫ్ లో దేన్నైనా నిలబెట్టవచ్చు. ట్రస్ట్ ను నిలబెట్టడం చాలా కష్టం. ఎన్టీఆర్ గారు చంద్రబాబు గారు ఎంతోమందికి స్ఫూర్తివంతులు. వారు స్థాపించిన ట్రస్ట్ కార్యక్రమంలో నేను పార్టిసిపేట్ చేయడం గర్వంగా ఉంది. చంద్రబాబు నాయుడు గారి చేసిన అభివృద్ధి ఏంటో మనం చూశాం. ఫిబ్రవరి 15న విజయవాడ లో జరిగే ఈవెంట్ లో ఎన్టీఆర్ గారి ఉత్తమ పాటలు ఉంటాయి. మా టీమ్ మెంబర్స్ ప్రిపేర్ అవుతున్నాం" అని తమన్ అన్నారు.

# నేను లావణ్య ఇంట్లో డ్రగ్స్ ఎక్కడా అనలేదు

- డ్రగ్స్ వాడితే పట్టించాలని మాత్రమే తెలిపాను : శేఖర్‌బాషా






**హైదరాబాద్,ఫిబ్రవరి6(వెలుతురు):**
లావణ్యను డ్రగ్స్ కేసులో ఇరికించాలని ప్రయత్నం చేశారని, అందులో భాగంగానే శేఖర్ బాషా కూడా మస్తాన్ సాయితో ఫోన్‌లో మాట్లాడారంటూ ఆర్జేకు సంబంధించిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో శేఖర్ బాషా మాట్లాడుతూ.. డ్రగ్స్ తీసుకెళ్లి లావణ్య ఇంట్లో పెట్టమని ఎక్కడా చెప్పలేదని.. మస్తాన్ సాయి కాల్ చేసిన సమయంలో డ్రగ్స్ వాడుతున్నట్లైతే కచ్చితంగా పట్టించాలని ఉద్దేశంతోనే కాల్ మాట్లాడినట్లు.. తనకు ఈ అంశంతో ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. లావణ్య ఎన్నోసార్లు అనేక చోట్ల పట్టుబడ్డారని తెలిపారు. తనను ఇరికించారని చెబుతున్న లావణ్య డ్రగ్స్ టెస్టు ఎందుకు చేసుకోవడం లేదని ప్రశ్నించారు. డ్రగ్స్ కేసులో 40రోజుల పాటు జైల్లో ఉన్న లావణ్య అమాయకురాలా అని ప్రశ్నించారు. లావణ్య డ్రగ్ తీసుకుంటుంది అనే విషయాన్ని మస్తాన్ సాయి చెప్పాడని తెలిపారు. లావణ్య గురించి సమాచారం ఇస్తామని మస్తాన్ సాయి చెబితేనే అతడితో ఫోన్‌లో మాట్లాడినట్లు చెప్పారు. అలాగే లక్ష్మీ పడాల గురించి మాట్లాడుతూ.. తనను చంపడానికి ఆమె కుట్ర చేసిందన్నారు. లావణ్యతో ఉంటూ ఆమె తమ్ముడితో స్నేహం చేస్తూ తనను చంపాలని ఎన్నో ప్లాన్‌లు వేశారని చెప్పుకొచ్చారు. లక్ష్మీ పడాల దాదాపు ఏడుగురిపై రేప్ కేసులు పెట్టారని.. అందులో ఎస్పీ కూడా ఉన్నారన్నారు. కోర్టు నుంచి తప్పించుకుని తిరుగుతున్న క్రిమినల్ లక్ష్మీ పడాల అంటూ వ్యాఖ్యలు చేశారు. డ్రగ్ పెడ్లర్‌తో చేరి తనను చంపడానికి స్కెచ్ వేసిందని వ్యాఖ్యలు చేశారు. ప్రతీ నిర్దోషికి తాను ఆయుధమవుతానని అన్నారు. జానీ మాస్టర్ తనపై అత్యాచారం చేశారనే దానిపై విచారణకు జరుగుతున్న సమయంలో ప్రైవేటు ఆడియోలను శేఖర్ బాషా సోషల్ మీడియాలో వైరల్ చేశారని.. తన ప్రతిష్టకు భంగం వాటిల్లిందంటూ షష్టి వర్మ ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన.. బహిరంగంగానే చర్చ జరుగుతోందని.. తన వద్ద సమాచారాన్ని మాత్రమే షేర్ చేశానని.. ఇందులో ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని శేఖర్ బాషా చెప్పుకొచ్చారు.

# షాపు కూల్చివేతపై మహిళ ఆందోళన

- పెట్రోల్ బాటిల్‌తో రోడ్డుపై బైఠాయింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి6(వెలుతురు):**




కల్యాణపురి వద్ద గత 20 ఏళ్లుగా ఆ మహిళ పాల కేంద్రాన్ని నడుపుతోంది. అయితే తమ షాపును జీహెచ్ఎంసీ అధికారులు అక్రమంగా కూల్చివేశారని ఆందోళన వ్యక్తం చేస్తోంది. పెట్రోల్ బాటిల్ పట్టుకుని జీహెచ్ఎంసీ వాహనాల ముందు బైఠాయించి నిరసన తెలిపింది. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన పాల కేంద్రాన్ని కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తోంది. మరో వైపు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు.

# వరుసగా రెండురోజులు స్కూళ్లకు సెలవులు

**హైదరాబాద్,ఫిబ్రవరి6(వెలుతురు):**
వరుసగా రెండు రోజుల పాటు స్కూళ్లకు సెలవులు రానున్నాయి. ఇప్పటికే విద్యార్థులకు జనవరిలో భారీగా సెలవులు వచ్చాయి. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలకు సెలవులు దొరకడంతో విద్యార్థులు సందడిగా గడిపారు. అయితే వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండటంతో ప్రిపరేషన్‌తో బిజీ అయిపోయారు స్టూడెంట్స్. అయితే ఫిబ్రవరిలో మరో రెండు రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఇప్పటికే నాలుగు ఆదివారాలు రాగా మరో రెండు రోజులు కూడా సెలవు దొరకనున్నాయి. 4 ఆదివారాలతో పాటు శివరాత్రి పండుగ కూడా ఈ నెలలోనే వచ్చింది. వీటికి తోడు అదనంగా మరో రోజు కూడా సెలవు దొరకనుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఆయా స్థానాలకు నోటిఫికేషన్ వెలువడిన విషయం తెలిసిందే. ఇందుకుగానూ నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఫిబ్రవరి 27న గ్రాడ్యుయేట్‌తో పాటు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ దృష్ట్యా పాఠశాలలకు సెలవు ఇవ్వనున్నారని తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్, స్కూల్ టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా, గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు రెండు ప్రభుత్వాలు సెలవు ప్రకటించిన విషయం విదితమే. దీంతో ఈ నెల 27న కూడా సెలవు మంజూరు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి 26న శివరాత్రి పండుగ రావడంతో ఆ రోజు పబ్లిక్ హాలీడే ఇస్తారు. దీంతో ఈ నెలలో ఆదివారాలతో పాటు మరో రెండు రోజుల సెలవులు కలిపి మొత్తం ఆరో రోజుల పాటు విద్యార్థులకు సెలవులు వచ్చినట్లు అవుతుంది. తెలంగాణతో పాటు ఏపీలో శివరాత్రి పర్వదినం తర్వాత రెండు రాష్ట్రాల్లో ఒకేరోజు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. మెదక్-నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ స్థానాలకు ఎన్నిక జరగనుంది. అలాగే విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం స్థానాల్లోనూ ఎలక్షన్స్ నిర్వహిస్తారు.

# మస్తాన్ సాయి డ్రగ్స్ కేసులో రంగంలోకి నార్కోటిక్స్ పోలీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి6(వెలుతురు):**
విచ్చలవిడిగా డ్రగ్స్ వీడియోలు వైరల్‌గా మారడంతో నార్కోటిక్స్ పోలీసులు రంగంలోకి దిగారు. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్‌లో డ్రగ్స్ వాడకం వీడియోలు భారీగా లభించింది. దీంతో డ్రగ్స్ తీసుకున్న వారి వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరిస్తున్నారు. గతంలోనూ మస్తాన్ సాయి, లావణ్యపై డ్రగ్స్ కేసులు ఉన్నాయి. తాజాగా వీరితో పాటు పార్టీల్లో పాల్గొన్న వారి వివరాలను సేకరిస్తున్నా నార్కోటిక్స్ పోలీసులు. ఎక్కడి నుంచి డ్రగ్స్ తీసుకొస్తున్నారు, ఎక్కడ పార్టీలు నిర్వహిస్తున్నారు, ఎంత మంది పాల్గొన్నారు అనే అంశాలపై ఫొకస్ పెట్టారు. ఇప్పటికే గుంటూరులో రాహుల్ అనే వ్యక్తిని నార్కోటిక్ పోలీసులు అరెస్ట్ చేశారు. మస్తాన్ సాయి డ్రగ్ పార్టీ వీడియోలో ఉన్న వారందరూ పరారయ్యారు. మస్తాన్ సాయి కేసులో నార్కోటిక్ పోలీసులు నిఘా పెంచారు. నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో మస్తాన్ సాయిని అరెస్ట్ చేసి జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించారు. యువతులను ట్రాప్ చేసి వారి నగ్న వీడియోలు చిత్రీకరించిన తర్వాత వాళ్లను బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడంటూ లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో మస్తాన్ సాయిని అరెస్ట్ చేశారు పోలీసులు. అయితే ఈ కేసులో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. మస్తాన్ సాయి ఇంట్లో జరిగిన పార్టీలకు సంబంధించిన వీడియోలో బయటకు వచ్చాయి. అందులో చాలా మంది యువతీ యువకులు పార్టీలో డ్రగ్స్ తీసుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో నార్కోటిక్ పోలీసులు డ్రగ్స్ వ్యవహారంపై రంగంలోకి దిగారు. ఇప్పటికే గుంటూరు, నెల్లూరు జిల్లాలో నార్కోటిక్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మస్తాన్ సాయి స్నేహితుడు రాహుల్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ పార్టీలో ఉన్న ఎనిమిది మంది అమ్మాయిలు, పది






మంది అబ్బాయిల వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరించే పనిలో పడ్డారు. వారాంతంలో మస్తాన్ సాయి ఇంట్లోనే డ్రగ్స్ పార్టీలు నిర్వహించేవాడు. అయితే వీడియోలు బహిర్గతం అవడంతో అందులో ఉన్న వారు పరారీలో ఉన్నారు. వారి మొబైల్స్‌ను స్విచ్‌ఆఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఏడు నుంచి ఎనిమిది సార్ల వరకు జరిగిన డ్రగ్స్ పార్టీల వీడియోలు బయటకు వచ్చాయి. డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు మస్తాన్ సాయిని కస్టడీకి కోరుతూ నార్సింగి పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు మధ్యాహ్నం తీర్పు వెల్లడించే అవకాశం ఉంది. మస్తాన్ సాయిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు.

# మళ్లీ దూకుడు పెంచిన హైడ్రా

**హైదరాబాద్,ఫిబ్రవరి6(వెలుతురు):**
శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు,







ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అలాగే కూకట్ పల్లి నిజాంపేట మెయిన్ రోడ్డులో.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టిన నిర్మాణాలను జేసీబీలతో హైడ్రా అధికారులు కూల్చివేశారు. నిజాంపేట హోలిస్టిక్ ఆస్పత్రి వెనక భాగంలో ఆర్మీ ఉద్యోగికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలం చుట్టుపక్కల వాళ్లు పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టారు. ప్రహరీగోడలు కట్టేశారు. కొన్నేళ్లుగా ఈ విషయంపై ఆర్మీ ఉద్యోగి పోరాటం చేస్తున్నా ఎలాంటి ఫలితం లేదు. ఈ క్రమంలో ఆర్మీ ఉద్యోగి ఆధారాలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని నిర్ధారించి.. గురువారం జేసీబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఆర్మీ ఉద్యోగికి స్థలాన్ని అప్పగించారు.

# ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ

- నామినేటెడ్ పోస్టుల భర్తీపైన కసరత్తు

**హైదరాబాద్,ఫిబ్రవరి7(వెలుతురు):**
ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ.. పీసీసీ కొత్త కార్యవర్గం.. నామినేటెడ్ పోస్టుల భర్తీ పైన హైకమాండ్ కసరత్తు చేస్తోంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు.. కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో హైకమాండ్ అలర్ట్ అయింది. దీంతో, పదవుల విషయంలో కీలక నిర్ణయానికి సిద్దమైంది. మంత్రి పదవుల ఖరారు పైన కొత్త ఫార్ములా అమలు చేస్తోంది. అందులో భాగంగా పార్టీ నేతలకు కీలక సూచనలు చేసింది. హైకమాండ్ తో చర్చలు ముఖ్యమంత్రి రేవంత్ పార్టీ ముఖ్యులతో కలిసి ఢిల్లీ వెళ్లారు. పార్టీ నేత కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించారు. కుల గణన పైన నివేదికను సమర్పించారు. కాగా, మంత్రివర్గ విస్తరణ.. పీసీసీ కార్యవర్గంతో పాటుగా నామినేటెడ్ పదవుల పైన చర్చ చేసారు. దీంతో, హైకమాండ్ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాల పైన ఆరా తీసినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు.. హామీల అమలు గురించి చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో మంత్రివర్గం విస్తరణ కోసం ఆశావాహులు చాలా కాలంగా నిరీక్షిస్తున్న విషయం పైన చర్చ జరిగింది. మోక్షజ్ఞ సరసన మెగా




హీరోయిన్ ఖరారు? ప్రతిపాదనలు సిద్దం పార్టీ ముఖ్య నేతలు చర్చించి.. తమకు ప్రతిపాదనలు ఇవ్వాలని కోరినట్లు పార్టీ నేతలు చెబు తున్నారు. సీఎం రేవంత్, భట్టి, ఉత్తమ్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తో పాటుగా పార్టీ ఇంఛార్జ్ సైతం ఢిల్లీలోనే ఉన్నారు. సామాజిక - ప్రాంతీయ సమీకరణాలతో కూర్పు దిశగా కసరత్తు జరుగుతోంది. రేవంత్ రెడ్డి క్యాబినేట్ లో ముస్లిమ్ మైనారిటీ వర్గం నుంచి ఎవరు ఆమాత్యులుగా లేరు. ఈ సారి మంత్రివర్గంలో మైనారిటీ వర్గం నుంచి ఒకరికి మంత్రి పదవి దక్ ఛాన్స్ కనిపిస్తోంది. అదే విధంగా ఎస్సీ ల నుంచి మాల, మరో రెడ్డితో పాటు ఒక బీసీలకు దక్కే అవకాశాలు ఉన్నాయి. బీసీ వర్గానికి డిప్యూటీ సీఎం అంశం ప్రస్తుతం తెర మీదకు వచ్చింది. Powered By కీలక మంత్రాంగం ఇక, పీసీసీ కార్యవర్గం కూర్పులోనూ హైకమాండ్ అభిప్రాయ సేకరణ చేస్తోంది. వర్కింగ్ ప్రెసిడెంట్స్ నియామకంలో మైనార్టీ- ఎస్సీ- ఎస్టీ సమీకరణం పరిగణలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. నామినేటెడ్ పెండింగ్ పదవులను ఖరారు చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన తరువాత జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో రేవంత్ సమావేశం అయ్యే అవకాశం ఉంది. ఈ నెల 15 తరువాత స్థానిక సంస్థల ఎన్నికల పైన నిర్ణయం ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. దీంతో, ఈ రోజు ఢిల్లీలో పార్టీ అధినాయకత్వంతో జరుగుతున్న మంత్రాంగం పార్టీ - కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉందని సమాచారం.

# సమస్యలపై నేరుగా తన వద్దకే రావాలి

- ఎమ్మెల్యే సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

**హైదరాబాద్,ఫిబ్రవరి7(వెలుతురు):**
తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఎమ్మెల్యేల ప్రత్యేక భేటీలు సంచలనంగా మారాయి. దీంతో, తాజా పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసారు. గీత దాటవద్దని.. ఏ సమస్య ఉన్నా తమ వద్దకు రావాలని సూచించారు. ఢిల్లీ వెళ్లిన రేవంత్ కేబినెట్ విస్తరణ.. నామినేటెడ్ పదవులు.. పీసీసీ కార్యవర్గం పై చర్చించనున్నారు. ఇదే సమయంలో రేవంత్ కేబినెట్ లో మరో డిప్యూటీ సీఎం పదవి బీసీ వర్గాలకు ఇవ్వాలనే ప్రతిపాదన పైన ఆసక్తి కర చర్చ మొదలైంది. తెలంగాణ కాంగ్రెస్‌లో కొందరు ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దీంతో, ఎమ్మెల్యేలతో నేరుగా సమావేశం కావాలని రేవంత్ నిర్ణయించారు. అందులో ముందుగా సీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసారు. తాను చెప్పదలచుకున్నది స్పష్టం చేసారు. కొందరు ఎమ్మెల్యేలు తమ వాదన వినిపించారు. ఢిల్లీ వెళ్లిన రేవంత్ పార్టీ నేత కేసీ వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలు.. కుల గణన నివేదిక.. తాజాగా అసెంబ్లీ తీర్మానాల గురించి పార్టీ అధి నాయకత్వానికి వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తు గురించి వివరించనున్నారు. ఇదే సమయంలో బీసీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చేలా కొత్త నిర్ణయాల దిశగా కాంగ్రెస్ నాయకత్వం ప్రణాళికలు సిద్దం చేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే పీసీసీ చీఫ్ పదవి బీసీ వర్గానికి ఇవ్వగా, తాజాగా డిప్యూటీ సీఎం పదవి సైతం బీసీ వర్గాలకు ఇవ్వాలనే ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో భట్టి మాత్రమే డిప్యూటీ సీఎంగా ఉండేలా హైకమాండ్ నిర్ణయించింది. కాగా, బీసీల కేంద్రంగా రాష్ట్రంలో రాజకీయం మారుతోంది. బీజేపీ సైతం బీసీ సీఎం నినాదంతో ముందుకు వచ్చింది. బీజేపీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు సైతం బీసీకే ఇస్తారని సమాచారం. దీంతో, బీసీ వర్గానికి చెందిన వారికి డిప్యూటీ సీఎంగా డిప్యూటీతో పాటుగా అవకాశం ఇవ్వాలనే ప్రతిపాదన ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కోసం రేవంత్ హైకమాండ్ తో చర్చలు చేస్తున్నారు. ఈ క్రమంలో బీసీలకు డిప్యూటీ సీఎం పదవి పైన తుది నిర్ణయం ఏంటనేది ఆసక్తి కరంగా మారుతోంది. బీసీకి డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని నిర్ణయిస్తే ముదిరాజ్ వర్గానికి కేటాయిస్తారని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో మంత్రివర్గంలో కొత్తగా అవకాశం ఇచ్చే వారి విషయం లోనూ ఇప్పటికే ఒక స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. పీసీసీ కొత్త కార్యవర్గం సైతం దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. ఇక, స్థానిక సంస్థల ఎన్నికల పైన ఈ వారంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ సమయంలో హైకమాండ్ తో రేవంత్ చర్చలు కీలకంగా మారుతున్నాయి. ఒకటి రెండు రోజుల్లో తెలంగాణలో రాజకీయంగా ఆసక్తి కర నిర్ణయాలకు అవకాశం ఉందని పార్టీలో ప్రచారం జరుగుతోంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com